RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 140 బుధవారం, నవంబర్ 11, 2026, పేజీలు - 12 వెల : 2/-

కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను

రీషెడ్యూలింగ్ చేయాలి

- రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలి..
- సకాలంలో రుణాలు ఇవ్వాలి..



హైదరాబాద్, నవంబరు 10 :

రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను రీషెడ్యూలింగ్ చేయాలని ఆజ్ఞాపించారు. (మంగళవారం) హైదరాబాద్‌లో ప్రత్యేక రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. ప్రజాభవన్‌లో జరిగిన ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఖరీఫ్--2026 కరవు పరిస్థితులపై ప్రత్యేకంగా చర్చించారు. కరవు ప్రభావిత రైతులకు ఉపశమన చర్యలపై బ్యాంకర్లతో సమీక్షించారు. రైతులకు రుణాలు, ఆర్థిక సహకారంపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ 2026 త్రైమాసికానికి 51వ స్థాదీజ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం రుణాల రీస్ట్రక్చరింగ్ చేపట్టాలని సూచించారు.

మిగతా 2లో...

ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మర్చిపోవద్దు

- శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల ముఖాముఖి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.
- ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దని సూచించారు.



హైదరాబాద్, నవంబరు 10 :

గతంలో గ్రూప్-1 నియామకాల ప్రక్రియ చాలా ఆలస్యంగా జరిగేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యం చాలా మందికి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతలు చేపట్టాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, నియామక ప్రక్రియ చేపట్టినట్లు గుర్తు చేశారు. గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండేదని విమర్శించారు. అవగాహన లేనివారిని బోర్డులో నియమించి గత ప్రభుత్వం తప్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మరిచిపోవద్దని నూతన డీఎస్పీలను ఉద్దేశించి సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలతో

మిగతా 2లో...

ఓబీసీలకు రాజకీయ ప్రాతినిధ్యంపై

రాహుల్‌తో చర్చించా



ఢిల్లీ, నవంబర్ 10:

దేశవ్యాప్తంగా, తెలంగాణలో ఓబీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో చర్చించినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈరోజు రాహుల్‌తో సమావేశమైన పీసీసీ చీఫ్.. భారత్ సమ్మిట్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వెనుకబడిన తరగతులకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరాన్ని రాహుల్‌కు వివరించినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంస్థాగత కార్యక్రమాలను వివరించానన్నారు. బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చర్చ జరిగిందని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. నవంబర్ 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే భారత్ సమ్మిట్‌కు రాహుల్ వస్తున్నట్లు మహేశ్ కుమార్ తెలిపారు. భారత్ సమ్మిట్‌తో పాటు గిగ్ వర్కర్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాహుల్ గాంధీ సూచించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిన

మిగతా 2లో...

కరీంనగర్‌కు నితిన్ నబీన్ లక్ష మందితో బీజేపీ

మహా పాదయాత్ర

- ఈ నెల 18న కరీంనగర్‌కు నితిన్ నబీన్ రాక
- లక్ష మందితో మహా పాదయాత్రకు బీజేపీ ఏర్పాట్లు
- బండి సంజయ్ నేతృత్వంలో కార్యక్రమ నిర్వహణ
- గాంధీ సర్కిల్ నుంచి కమాన్ వరకు యాత్ర



హైదరాబాద్, నవంబరు 10 :

తెలంగాణలో పార్టీని మరింత బలోపేతం చేసి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కించుకోవడమే లక్ష్యంగా బీజేపీ దూకుడు పెంచుతోంది. ఇందులో భాగంగా జాతీయ నాయకుల రాష్ట్ర పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కరీంనగర్ పర్యటన ఖరారైంది. ఈ నెల 18న ఆయన నగరానికి రానున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో లక్ష మందితో భారీ పాదయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 'సర్' అంశంపై కాంగ్రెస్, ఇండీ కూటమి పార్టీలు రాజ్యాంగ సంస్థలపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ ప్రచారాన్ని తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు వివరించడమే లక్ష్యంగా

మిగతా 2లో...

19న మరో పథకం ప్రారంభం

మంత్రి వివేక్ కీలక ప్రకటన

- మా ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..
- అన్ని పథకాలను అమలు చేస్తున్నాం: మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా, నవంబరు 10 :

సీఎం రేవంత్‌రెడ్డి రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని సిద్దిపేట వేదికగా 19వ తేదీన ప్రారంభిస్తారని తెలంగాణ మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేర్కొన్నారు. ఈ పథకాన్ని అర్హులకు ఇస్తామని స్పష్టం చేశారు. రూ.20 లక్షల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌నూ అమలు చేస్తామని తెలిపారు. ఈ నెల 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో పట్టణంలో సభ స్థలి కోసం పలు ప్రాంతాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ హైమావతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడారు.మా ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..తమ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి

మిగతా 2లో...

మోదీ బస్తర్ ప్రసంగంపై రాహుల్ వ్యాఖ్యలకు

బీజేపీ కౌంటర్..

- రాంచందర్ రావు తీవ్ర విమర్శలు
- సాయుధ దళాలను గౌరవించడంలో కాంగ్రెస్, రాహుల్ వరుసగా విఫలమవుతున్నారన్న రాంచందర్ రావు
- నక్సల్స్ హింసను గానీ, పుల్వామా దాడిని గానీ ఖండించే ధైర్యం రాహుల్‌కు లేదని విమర్శ
- విదేశాలకు పారిపోకుండా పార్లమెంట్‌కు వచ్చి చర్చలో పాల్గొనాలని సూచన



హైదరాబాద్, నవంబరు 10 :

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, సైన్యాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వరుసగా

మిగతా 2లో...

స్థానిక ఎన్నికల విజయంతో విర్రవీగొద్దు.

2029 ఎన్నికలే లక్ష్యం



అమరావతి, నవంబర్10:

స్థానిక సంస్థల ఎన్నికల విజయాన్ని చూసుకొని గర్వంతో విర్రవీగొద్దని మంత్రులకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఒద్దికగా ఉండాలని.. భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని వారికి సూచించారు. ఇంకా చాలా జాగ్రత్తగా ఉండాలని వారిని అప్రమత్తం చేశారు. మనం ప్రజలకు మేలు చేయాలని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో చేస్తున్నామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారితో చర్చించారు. పలు కీలక విషయాలపై మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 2029

మిగతా 2లో...

ఉస్మానియాకు సీఎం ప్రకటించిన

రూ.వెయ్యి కోట్లు ఏమయ్యాయి?



హైదరాబాద్, నవంబర్ 10:

ఉస్మానియా యూనివర్సిటీలో నాన్‌టీచింగ్ ఉద్యోగుల ధర్నా కొనసాగుతోంది. ఈ ధర్నాలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత పాల్గొని. మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ అని ప్రశ్నించారు. ఉద్యోగులను ఉస్మానియా వీసీ పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వానికి గులాం గిరి చేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు.ఏడాదిన్నరగా ఉస్మానియా నాన్ టీచింగ్ ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం

మిగతా 2లో...

కరవుతో ఇబ్బందుల్లో రైతులు

పంట రుణాల రీషెడ్యూల్‌కు భట్టి ఆదేశాలు



- ఆ పంటలకు రుణాలు అందించాలి
- అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు

హైదరాబాద్, నవంబర్ 10: రైతులకు బ్యాంకులు అండగా నిలవాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. (మంగళవారం) ప్రజాభవన్‌లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి డిప్యూటీ సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో

మిగతా 2లో...

416 గ్రామాల్లో భూ రీసర్వే పూర్తి.



హైదరాబాద్, నవంబర్10:

భూ రీసర్వే వల్ల చిన్న పొరపాటు కూడా భవిష్యత్తులో భూ వివాదానికి కారణం కాకూడదని అధికారులకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ సచివాల యంలో భూ రీసర్వే పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కులు, కచ్చితమైన హద్దులే లక్ష్యమని పేర్కొన్నారు. రీస ర్వే పూర్తయిన గ్రామాల్లో భూదార్ నంబర్ల కేటాయింపు వేగవంతం చేయాలని ఆదేశించా రు. తరతరాలుగా పరిష్కారం కాని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అధికారులంతా పారదర్శకత, కచ్చితత్వంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్లను మంత్రి పొంగులేటి కోరారు. తెలంగాణలో ప్రస్తుతం సమగ్ర భూ రీసర్వే వెయ్యి గ్రామాలు దాటిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 416 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. భూ యజమానుల ప్రయోజనాలకే

మిగతా 2లో...

సంపాదకీయం



ట్రంప్‌పై మహిళాగ్రహం.. అమెరికా రాజకీయాల్లో పెను మార్పు!

- మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లకు మహిళల భారీ మద్దతు..
ఆర్థిక భారాలు, హక్కులపై ఆంక్షలే అసంతృప్తికి కారణం

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ సాధించిన విజయాల్లో మహిళా ఓటర్ల పాత్ర అత్యంత కీలకంగా నిలిచింది. ఎన్నికల అనంతరం వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ ప్రకారం 61 శాతం మంది మహిళలు డెమోక్రటిక్ పార్టీకి మద్దతుగా ఓటు వేయగా, 38 శాతం మంది మాత్రమే రిపబ్లికన్ పార్టీకి మద్దతు పలికారు. 2024 అధ్యక్ష ఎన్నికలతో పోలిస్తే మహిళల్లో డెమోక్రటిక్ పార్టీకి మద్దతు 13 శాతం పాయింట్లు పెరగడం గమనార్హం. మొత్తం ఓటర్లలో మహిళల వాటా 53 శాతంగా ఉండటంతో ఈ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడంలో వారు కీలక పాత్ర పోషించారు.**జీవన వ్యయాల పెరుగుదలతో ఆగ్రహం**ట్రంప్ ప్రభుత్వంపై మహిళల్లో అసంతృప్తి పెరగడానికి ప్రధాన కారణం పెరుగుతున్న జీవన వ్యయం. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంధన ఖర్చులు, రవాణా వ్యయాలు పెరగడంతో సామాన్య కుటుంబాలపై ఆర్థిక భారం అధికమైంది. ముఖ్యంగా కుటుంబ అవసరాలను తీర్చే బాధ్యతను ఎక్కువగా మోస్తున్న మహిళలు ఈ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం వార్షిక ద్రవ్యోల్బణం ఆగస్టులో 3.4 శాతంగా ఉండగా, సెప్టెంబరులో 3.7 శాతానికి పెరిగింది. ఈ ధరల పెరుగుదల మహిళల ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.పురుషులతో పోలిస్తే మహిళల సగటు ఆదాయం, పొదుపులు తక్కువగా ఉండటంతో నిత్యావసరాల కోసం తమ సంపాదనలో అధిక భాగాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దేందుకు మహిళలు తమ వ్యక్తిగత అవసరాలను సైతం పక్కనపెడుతున్నారు. గతంలో చోటుచేసుకున్న ఆర్థిక సంక్షోభాలను పరిశీలించినా పెరుగుతున్న ఖర్చుల ప్రభావం మొదటగా మహిళలపైనే పడినట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ధరల నియంత్రణలో ట్రంప్ ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం మహిళల్లో బలపడింది.**మహిళల హక్కులపై ఆంక్షలు**ఆర్థిక సమస్యలతో పాటు మహిళల వ్యక్తిగత స్వేచ్ఛ, ఆరోగ్య హక్కులకు సంబంధించిన అంశాలు కూడా ట్రంప్ ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచాయి. కృత్రిమ గర్భధారణ ద్వారా సంతానం పొందేందుకు అందించే వైద్య చికిత్సలపై పరిమితులు, అబార్షన్ సేవలపై ఆంక్షలు మహిళల్లో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలకు నిధులు నిలిపివేయడం, కుటుంబ నియంత్రణ సేవలను పరిమితం చేయడం వంటి చర్యలు కూడా విమర్శలకు దారితీశాయి.అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థను రద్దు చేయడంతో పాటు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకు నిధులు నిలిపివేయడం వల్ల అనేక ఆరోగ్య సేవలు ప్రభావితమయ్యాయి. ఈ చర్యల కారణంగా తమ పరిధిలోని సుమారు 1,400 ఆరోగ్య కేంద్రాలు మూతపడాల్సి వచ్చిందని ఇంటర్నేషనల్ ప్లాన్డ్ పేరెంట్‌హుడ్ సమాఖ్య డైరెక్టర్ జనరల్ అల్మాడ్డే కాస్ట్రో వెల్లడించారు. మహిళలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం వారి ఆగ్రహాన్ని మరింత పెంచింది. మహిళల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ గట్టిగా నిలబడాలని, మిగిలిన నిధులను కాపాడాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.**వివిధ సామాజిక వర్గాల మహిళల మద్దతు**ఈ ఎన్నికల్లో వివిధ సామాజిక వర్గాలకు చెందిన మహిళలు డెమోక్రటిక్ పార్టీకి పెద్దఎత్తున మద్దతు ఇచ్చారు. ఎన్నికలకు ముందు నిర్వహించిన అభిప్రాయ సేకరణలో 56 శాతం మంది మహిళలు డెమోక్రటిక్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించగా, 37 శాతం మంది రిపబ్లికన్ అభ్యర్థులకు అనుకూలంగా ఉన్నారు. ముఖ్యంగా నల్లజాతి మహిళల్లో డెమోక్రటిక్ పార్టీకి అత్యధిక మద్దతు లభించింది. వీరిలో 93 శాతం మంది డెమోక్రటిక్ అభ్యర్థులకు ఓటు వేయగా, కేవలం 6 శాతం మంది మాత్రమే రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతు పలికారు.లాటినో, హిస్పానిక్ మహిళలు కూడా డెమోక్రటిక్ పార్టీ వైపు మొగ్గు చూపారు. లాటినో మహిళల్లో 68 శాతం మంది, హిస్పానిక్ మహిళల్లో 74 శాతం మంది డెమోక్రటిక్ అభ్యర్థులకు ఓటు వేసినట్లు అంచనాలు వెల్లడించాయి. గత ఎన్నికలతో పోలిస్తే ఈ వర్గాల్లో డెమోక్రటిక్ పార్టీకి మద్దతు పెరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.**ఉన్నత పదవుల్లో మహిళల చారిత్రక విజయాలు**ఈ ఎన్నికల్లో మహిళలు ఓటర్లుగా మాత్రమే కాకుండా అభ్యర్థులుగా కూడా తమ సత్తా చాటారు. న్యూమెక్సికోలో డెట్ హాలాండ్ రాష్ట్ర గవర్నర్‌గా ఎన్నికైన తొలి స్థానిక అమెరికన్ మహిళగా చరిత్ర సృష్టించారు. జార్జియాలో విజయం సాధించిన కీషా లాన్స్ బాటమ్స్ గవర్నర్‌గా ఎన్నికైన తొలి నల్లజాతి మహిళగా రికార్డు నెలకొల్పారు. ఇల్లినాయిస్ రాష్ట్రం ఒకేసారి ఇద్దరు నల్లజాతి మహిళా ప్రతినిధులను అమెరికా సెనేట్‌కు పంపిన రాష్ట్రంగా నిలిచింది.దశాబ్దాలుగా సంప్రదాయవాద రాజకీయ ఆధిపత్యం కొనసాగిన కొన్ని రాష్ట్రాలు కూడా తొలిసారిగా మహిళా గవర్నర్లను ఎన్నుకోవడం విశేషం. జార్జియా, మిన్నెసోటా, టెన్నెస్సీ, ఒహియో రాష్ట్రాల్లో మహిళలు గవర్నర్లుగా ఎన్నికయ్యారు. అమెరికా ప్రతినిధుల సభలో ఒకేసారి కనీసం 100 మంది మహిళలు సభ్యులుగా ఉండే పరిస్థితి ఏర్పడనుందని అంచనాలు వెల్లడించాయి.**ట్రంప్‌కు మహిళల హెచ్చరిక!**మొత్తంగా అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు మహిళా ఓటర్ల రాజకీయ ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పాయి. ధరల పెరుగుదల, కుటుంబ ఆర్థిక భారం, ఆరోగ్య సేవల కొరత, మహిళల హక్కులపై ఆంక్షలు వంటి అంశాలు ఎన్నికల్లో కీలక ప్రభావం చూపాయి. మహిళల సమస్యలను విస్మరించే ప్రభుత్వాలకు ప్రజాస్వామ్యంలో తగిన సమాధానం ఎదురవుతుందని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. మహిళల అసంతృప్తిని కేవలం ఎన్నికల నినాదంగా చూడకుండా వారి సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉంది. మహిళల మద్దతు లేకుండా రాజకీయ విజయాలు సాధించడం ఎంత కష్టమో ట్రంప్‌కు ఈ ఎన్నికలు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాయి. రానున్న రోజుల్లో అమెరికా రాజకీయాలు మహిళల హక్కులు, ఆర్థిక భద్రత, సమాన అవకాశాల చుట్టూ మరింతగా తిరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

(మొదటి పేజీ తరువాయి)

ఏ హోదాకు వెళ్లినా కరవుతో...

ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రత సలహాదారు శివధర్ రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మనం వచ్చిన నేపథ్యం మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమని సీఎం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లు ఎలా నడిపించాలో నూతన డీఎస్పీల చేతుల్లోనే ఉందన్నారు. అధికారుల నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారతాయని వ్యాఖ్యానించారు. పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే ఆరోపణలు వస్తాయన్నారు. శాంతిభద్రతలు క్షీణించి అవినీతి పెరిగిందనే ఆరోపణలు కూడా రావొచ్చన్నారు. పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు.

అధికారుల నుంచి ప్రభుత్వం కోట్లు ఆశించట్లేదని, ఎన్నికల్లో రిగ్గింగ్ చేయాలని ఆదేశాలు కూడా ఇవ్వడం లేదన్నారు. బాధ్యత గుర్తించి నిజాయితీగా విధులు నిర్వర్తించాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటుందని తెలిపారు. సర్వం ఒడ్డి శాంతిభద్రతలు కాపాడి, పోలీసుల గౌరవాన్ని సీనియర్లు పెంచారన్న సీఎం, పోలీసు శాఖ విశ్వాసమైన విభాగంగా కొనసాగించాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.

అవగాహన రాహిత్యంతో గతంలో తప్పులు

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో గతంలో ఉద్దేశపూర్వకంగా, అవగాహన రాహిత్యంతో తప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకొని అనుభవం, చిత్తశుద్ధి గల వ్యక్తులను బోర్డులో నియమించినట్లు తెలిపారు. 563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 562 మంది చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్దస్థాయిలో గ్రూప్-1 పోస్టులు ఎప్పుడు ఇవ్వలేదని, తమ ప్రభుత్వ పారదర్శక నిర్ణయాల వల్లే మీకు అవకాశాలు వచ్చాయని చెప్పారు. 2011 నుంచి 2025 వరకు గ్రూప్ -1 నియామకాల ప్రక్రియ జరిగిందని గతంలో నోటిఫికేషన్, ప్రవేశ పరీక్షల విషయంలో గందరగోళం జరిగినట్లు గుర్తుచేశారు.

సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు కొంతమంది పనిగట్టుకొని తెలంగాణలో గ్రూప్-1 నియామకాల పట్ల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. నియామకాల విషయంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఆరోపణలు రాజకీయంగా తమకేం కొత్త కాదని, తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రూప్?-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

కరవు ప్రభావిత ప్రాంతాల్లో పంట రుణాలను

రబీ సీజన్‌కు తక్షణమే పంట రుణాలను మంజూరు చేయాలని ఆదేశించారు. రబీ పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.38,268 కోట్లుగా అంచనా వేశామని అన్నారు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరగకుండా బ్యాంకర్లే ముందుకు రావాలని సూచించారు. రాష్ట్రంలో 10 నుంచి 15 లక్షల బోర్లలో నీరు అడుగంటిందని చెప్పుకొచ్చారు. గత ఏడాదితో పోలిస్తే రెట్టింపైన భూగర్భ జలాలు పతనమయ్యాయని వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్ సాగుకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.పప్పు, నూనెగింజలు, ఉద్యాన పంటలకు ఆర్థిక చేయూత ఇస్తున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు బ్యాంకులు రుణాలు అందించాలని సూచించారు. పాడి, పౌల్ట్రీ, పశుపోషణ రంగాలకు రుణాలు పెంచాలని అన్నారు. ఎఫ్‌పీఓలు, మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. అన్నదాతల సంక్షే మం ప్రభుత్వంతో పాటు బ్యాంకుల ఉమ్మడి బాధ్యత అని చెప్పుకొచ్చారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో చేసుకుంటూ రైతులకు అండగా నిలవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

ఓబీసీలకు రాజకీయ ప్రాతినిధ్యంపై

నేపథ్యంలో వారితో సమావేశం నిర్వహించాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. గిగ్ వర్కర్లను ఉద్దేశించి ఏఐసీసీ అగ్రనేత ప్రసంగించే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా నిర్వహించనున్న సభపై రాహుల్ గాంధీతో చర్చించినట్లు పీసీసీ చీఫ్ చెప్పారు. తెలంగాణలో మెగా బీసీ ర్యాలీ నిర్వహణకు ఆహ్వానించానని తెలిపారు. మంత్రులు, ఎంపీల మధ్య విభేదాలు, ఢిల్లీలో జరిగిన పరిణామాలపై ఏఐసీసీ అగ్రనేతతో సమావేశంలో చర్చ జరగలేదన్నారు. ఈ అంశాలను పార్టీ ఇన్‌ఛార్జ్, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ చూసుకుంటారని వెల్లడించారు. నవంబర్ చివరినాటికి తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తవుతుందని స్పష్టం చేశారు.సోనియా గాంధీ జీవిత విశేషాలతో వెలువడిన పుస్తకాన్ని మహేశ్ కుమార్ గౌడ్ స్వాగతించారు. సోనియా గాంధీ, రాజీవ్ గాంధీ అనుబంధం, భారతీయ సంప్రదాయాలను స్వీకరించిన అంశాలను పుస్తకంలో ప్రస్తావించారన్నారు. సోనియాగాంధీ ఆత్మ కథ పుస్తకంపై తెలంగాణలో కూడా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

మోదీ బస్తర్ ప్రసంగంపై రాహుల్

విఫలమవుతూనే ఉన్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బస్తర్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలు జరుపుకుని వారిలో నైతిక స్థైర్యాన్ని నింపారని రాంచందర్ రావు పేర్కొన్నారు. అయితే గతంలో బస్తర్ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులైనప్పుడు ఆ ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఖండించలేదని దుయ్యబట్టారు. బస్తర్‌లో నక్సలైట్ల హింసను గానీ, పుల్వామాలో జవాన్ల వీరమరణాన్ని గానీ, ఉగ్రవాద దాడులను గానీ ఖండించే ధైర్యం రాహుల్ గాంధీకి ఎన్నడూ లేదని, కనీసం బాధితులకు సానుభూతి కూడా తెలపలేదని ఆరోపించారు.ఇటీవల బస్తర్ పర్యటనలో మోదీ మాట్లాడుతూ... ఆయుధాలు పట్టిన నక్సలిజం అంతమవుతున్నప్పటికీ, వివిధ సంస్థల్లో చొరబడిన "మేధో నక్సల్స్" రూపంలో ఇంకా ముప్పు పొంచి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ... విపక్షాలను ప్రధాని నక్సల్స్‌గా ముద్రవేస్తున్నారని ఆరోపిస్తూ, దేశద్రోహి ఎవరో చర్చించేందుకు రావాలని బహిరంగ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై రామచందర్ రావు స్పందిస్తూ... రాహుల్ గాంధీ వియత్నాం, రష్యా, అమెరికా వంటి దేశాలకు పారిపోకుండా, నేరుగా పార్లమెంట్‌కు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలో పాల్గొనాలని హితవు పలికారు.

కరవుతో...

కరవు పరిస్థితులు నెలకొన్నాయని.. రైతులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు బ్యాంకులు ప్రత్యేక చొరవ చూపాలని... అర్హులైన రైతుల పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలని ఆదేశించారు.

రబీ సీజన్‌కు కొత్త పంట రుణాలను సకాలంలో అందించాలని భట్టి సూచించారు. బ్యాంకుల చుట్టూ రైతులు తిరిగే పరిస్థితి ఉండకూడదని తెలిపారు. విద్య, గృహ రుణాల మంజూరులో బ్యాంకులు సానుకూలంగా ఉండాలని నిర్దేశించారు. ఎంఎస్ఎంఈ, మౌలిక సదుపాయాల రంగాలకు రుణాలు పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలోని 365 మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించామని.. 111 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు ఉన్నట్లు తెలిపారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలకు రుణాలు అందించాలని.. పంటల మార్పిడి, సూక్ష్మ సేద్యానికి ఆర్థిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు కల్పించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. 10 నుంచి 15 శాతం రైతు కుటుంబాలకు అదనపు ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు అదనంగా రూ.2 లక్షల వరకు రుణాలపై పరిశీలన చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు. ఈ నెల 19 నాటికి రాజీవ్ యువ వికాసం అమలుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. రైతులు తదుపరి వ్యవసాయ సీజన్‌ను ఆత్మవిశ్వాసంతో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

416 గ్రామాల్లో భూ

సర్వేలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగానే భూ సర్వే ప్రారంభించాలని పేర్కొన్నారు. సర్వే పూర్తయ్యాక భూ యజమానులకు తప్పనిసరిగా నోటీసులు ఇవ్వాలని తెలిపారు.అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు భూ యజమానులకు అవకాశం కల్పించాలని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అలాగే రైతులకు సర్వే విధానం, అభ్యంతరాల పరిష్కారంపై అవగాహన కల్పించాలని కోరారు. తొలి దశలో 2,720 గ్రామాల్లో ప్రభుత్వం భూ రీసర్వే చేపట్టిన సంగతి తెలిసిందే. 125 ఏళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర భూ సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం విదితమే.

ఉస్మానియాకు సీఎం ప్రకటించిన

పట్టించుకోవటం లేదని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నాన్‌టీచింగ్ ఉద్యోగుల కోసం పర్మినెంట్ ఉద్యోగులు పోరాటం చేయడం అభినందనీయమన్నారు. వర్సిటీల్లో ప్రొఫెసర్లు, ఉద్యోగులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.

స్థానిక ఎన్నికల విజయంతో విర్రవీగొద్దు.

ఎన్నికలపై దృష్టి పెట్టాలని.. ఆ దిశగా అందరం పని చేయాలని అన్నారు. ఇక కూరగాయల ధరలు తగ్గాయని.. బియ్యం ధరలు కూడా తగ్గించేందుకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలకు ధరల భారం ఉండకూడదని అన్నారు. మనం చేసే ప్రతి ప్రయత్నం ప్రజలకు ఉపయోగపడాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాత సొసైటీ ఎన్నికలు ఉంటాయని.. అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ ఎన్నికలు పూర్తయిన తర్వాత మనమంతా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు తెలిపారు.బియ్యం ధరలు పెరిగిన నేపథ్యంలో రైతు బజార్లలో ధర తగ్గించి బియ్యం విక్రయిస్తున్నామని ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆర్నబ్, మురసు తుఫాన్ నేపథ్యంలో కర్ణాటక, తెలంగాణ నుంచి వచ్చిన సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణకు బాగా పని చేశారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. సీఎం చంద్రబాబు ఫోన్ చేయడంతో.. ఆయా రాష్ట్రాల నుంచి విద్యుత్ సిబ్బంది ఏపీకి వచ్చారని వివరించారు.

కరీంనగర్‌కు నితిన్ నబీన్ లక్ష మందితో బీజేపీ

పాదయాత్ర చేపడుతు న్నట్లు పార్టీ నేతలు చెబుతున్నా రు. నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్‌కు వస్తుండటంతో కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలని బండి సంజయ్ నిర్ణయించారు.గాంధీ సర్కిల్, వైశ్య భవన్ నుంచి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ వరకు పాదయాత్ర సాగనుంది. ఇందులో నితిన్ నబీన్‌తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, బండి సంజయ్ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి లక్ష మంది హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బండి సంజయ్ వెల్లడించారు. దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా మహా పాదయాత్ర నిర్వహిస్తామని చెప్పారు.పాదయాత్ర ఏర్పాట్లపై చర్చించేందుకు బండి సంజయ్ కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీ నేతలతో సమావేశమయ్యారు. బూత్ స్థాయి నుంచి మండలాల వారీగా సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను సమీకరించాలని సూచించారు. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

19న మరో పథకం ప్రారంభం

పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మంత్రి వివేక్ వెంకట్ స్వామి వ్యాఖ్యానించారు. ఈ నెల 19వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి సభను పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సభ కోసం మూడు, నాలుగు స్థలాలు చూశామని.. ఒకటి ఫైనల్ చేశామని వెల్లడించారు. తెలంగాణలో మాదిరిగా పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్లను ఎక్కడా కట్టలేదని మంత్రి వివేక్ వెంకట్ స్వామి పేర్కొన్నారు.చిలక పచ్చరంగు ఇందిరమ్మ చీరలను సీఎం రేవంత్‌రెడ్డి 19వ తేదీన ఆవిష్కరిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మూడేళ్లలో ఎన్నికల ముందు చెప్పిన అన్ని పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. సిద్దిపేట సభ ద్వారా తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తులో అమలు చేసే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రకటిస్తారని అన్నారు. సీఎం సభకు సిద్దిపేట చుట్టూ పక్కల ఉన్న నియోజకవర్గాల ప్రజలు పెద్దసంఖ్యలో హాజరవుతారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

తెలంగాణ ఆత్మగీతం.. అందెశ్రీ అక్షరాల అమరత్వం!

తెలంగాణ అంటే ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదు.. అది ఒక చరిత్ర, సంస్కృతి, భాష, పోరాటం. ఆ పోరాటానికి తన కలంతో ఊపిరిపోసిన ప్రజాకవి అందెశ్రీ. ఆయన రచించిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గీతం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.సాధారణ కుటుంబంలో జన్మించిన అందెశ్రీ ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ జీవిత అనుభవాలనే తన సాహిత్యానికి పునాదిగా చేసుకున్నారు. పెద్దగా చదువుకోకపోయినా ప్రజల జీవితాలను చదివారు. పేదల కష్టాలు, సామాజిక అసమానతలు, మానవ సంబంధాలు ఆయన రచనల్లో ప్రతిబింబించాయి.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఆయన పాటలు ప్రజలకు గొప్ప స్ఫూర్తినిచ్చాయి. విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులు ఆయన గీతాలను ఉద్యమ గొంతుకగా మార్చుకున్నారు. ముఖ్యంగా 'జయ జయహే తెలంగాణ' గీతం రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఈ గీతానికి అధికారిక రాష్ట్ర గీతంగా గుర్తింపు లభించడం విశేషం.అందెశ్రీ రచనలు కేవలం తెలంగాణ ఉద్యమానికే పరిమితం కాలేదు. మానవత్వం, సామాజిక న్యాయం, పేదరికం, కుల వివక్ష వంటి అంశాలను తన పాటల ద్వారా ప్రశ్నించారు. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు' వంటి గీతంతో మానవ విలువల ప్రాధాన్యతను చాటిచెప్పారు.తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో అందెశ్రీ సాహిత్యం కీలక పాత్ర పోషిస్తుంది. ఆయన రచనలను పాఠ్యాంశాల్లో చేర్చడం, సాహిత్యాన్ని భద్రపరచడం, యువతకు పరిచయం చేయడం అవసరం.కవికి మరణం ఉండవచ్చు.. కానీ ఆయన సృష్టించిన అక్షరాలకు మరణం ఉండదు. తెలంగాణ నేల ఉన్నంతకాలం అందెశ్రీ పాటలు ప్రజల గుండెల్లో మార్మోగుతూనే ఉంటాయి. ఆయన సాహిత్యాన్ని

ప్రజాబలం

బుధవారం, నవంబర్ 11, 2026

గృహిణి వైద్యానికి వెస్టో 56000 సాయం



నిజామాబాద్ నవంబర్ 10:నిజామాబాద్ జిల్లా, కమ్మర్‌పల్లి మండలం, నర్సాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి వెముల సరిత (33) తీవ్రమైన న్యుమోనియా కారణంగా ప్రాణాపాయ స్థితిలో నిజామాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి ఐసీయూ లో చేరి వెంటిలేటర్‌పై చికిత్స పొం దారు. ఈ చికిత్స కోసం వారి కుటుంబానికి సు మారు 5.50 లక్షలు ఖర్చయ్యాయి. గ్రామ స్థులు, స్నేహితులు, బంధువుల సహకారం తో కొంత మొత్తాన్ని సమకూర్చుకోగా, మరో రూ.2.50 లక్షలు అప్పు చేసి వైద్య ఖర్చులను భరించారు. సరిత భర్త రాకేష్ రోజువారీ కూలీగా వడ్రంగి పని చేస్తూ రోజుకు కేవలం రూ.500 మాత్రమే సంపాదిస్తున్నారు. ఇద్దరు పిల్లలతో కలిసి ఒకే గదిలో నివసిస్తున్న ఈ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదు ర్కొంటోంది. ప్రస్తుతం సరిత ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ, వైద్యుల సూచన మేరకు ఇంకా తదుపరి చికిత్స అవసరమవుతోంది. ఇప్పటికే అప్పుల భారంతో సతమతమవుతున్న ఈ కుటుంబానికి మరింత వైద్య ఖర్చులను భరించే స్థోమత లేని పరిస్థితుల్లో, స్థానిక నాయకుల ద్వారా వెస్టో ట్రస్ట్ సేవల గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు, సరిత తదుపరి వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించ వలసినదిగా ట్రస్టును ఆశ్రయించారు. వెస్టో ట్రస్టీలు స్పందించి గౌరవ దాతల సహకారంతో సరిత కు 56,000 రూపాయలు అందజేశారు.

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు అండగా ఉంటాడు

- టీపీసీసి ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం



హైద్రాబాద్ నవంబర్ 10 : తెలంగాణ ఉద్యమ కారుడు లక్ష్మణ్ గౌడ్ కు సీఎం రేవంత్ రెడ్డి 5లక్షలు,డబుల్ బెడ్ రూమ్ ఇస్తానని హామీ ఇచ్చారు.తెలంగాణ కోసం అప్పుల పాలై లక్ష్మణ్ గౌడ్ చనిపోతే కేసీఆర్,హరీష్ రావు, కేటీఆర్ పరమర్శించ లేదు.లక్ష్మణ్ గౌడ్ ,కేసీఆర్ పార్టీలో ఉండి తెలంగాణ ఉద్యమం లో కేసీఆర్ తో కలిసి పని చేశారుతెలంగాణ ఉద్యమ కారులో ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకు అండగా ఉంటాడుప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ గా అన్ని సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళతా తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ,మీకు కాంగ్రెస్ అండగా ఉంటుందనిఉద్యమ కారుల అన్ని సమస్యలు పరిస్కారం అవుతాయి,ఆందోళన చెందాల్సిన అవసరం లేదుజనవరి 5వ తేదీ ఇందిరా పార్కు దగ్గర తెలంగాణ ఉద్యమ కారులతో సభ ఏర్పాటు చేస్తాంజనవరి 5తరవాత ఉద్యమ కారులను జేఏసీ చైర్మెన్ గా సీఎం రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకెళతా ఉద్యమ కారుల అన్ని సస్యలు పరిస్కారం అయ్యేందుకు నేను కృషి చేస్తా నన్నారు.2001 లో కేసీఆర్ పార్టీ పెట్టుకుందు 2001 నుండి 2009 వరకు దొర కేసీఆర్ ను ఎవరు నమ్మలేదు ల్ మళ్ళీ దొరల రాజ్యం వస్తే మాకు కష్టం అవుతుంది అని కేసీఆర్ ను ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీలు నమ్మలేదు విద్యార్థి, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల జేఏసీ ని నమ్మి ప్రజలు బయటకు వచ్చారుతెలంగాణ రావడం లో నాలుగు కోట్ల మంది త్యాగాలు ఉన్నాయిఉస్మానియా విద్యార్థులు తెలంగాణ ఉద్యమానికి పునాదులు వేశారుసోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ కేసీఆర్ దొర చేతుల్లోకి పోయిందిఇప్పటి వరకు బలిదానం అయిన వారి ఆత్మకు శాంతి చేకూరలేదుగల్లీ నుండి ఢిల్లీ వరకు మేము ఉద్యమం చేశాంతెలంగాణ కోసం నా లాంటి వారు ఎంతో మంది కోట్ల ఆస్తులు పోగొట్టుకున్నారుతెలంగాణ ఉద్యమం తో సంబందం వారు లక్షల కోట్లుసం పాదించుకున్నారన్నారు.

అక్రమ బోరుబావులతో భూగర్భ జలాల దోపిడీ

(హెచ్. ప్రతాప్)

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో అక్రమ బోరుబావుల ద్వారా భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేస్తూ ట్యాంకర్ల ద్వారా విక్రయిస్తున్న వ్యవహారం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వ్యక్తిగత అవసరాల పేరుతో బోరు బావులు ఏర్పాటు చేసుకుని, వాటి నుంచి భారీగా నీటిని వెలి కితీసి వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అక్రమ కార్యకలాపాల కారణంగా పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు పడిపోయి, సాధారణ ప్రజలకు తాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హైదరాబాద్‌లోని బుద్ధభవన్‌లో హైడ్రా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అక్రమ బోరు బావులు, చెరువుల ఆక్రమణలు, ఇతర పౌర సమస్యలకు సంబం ధించి మొత్తం 36 ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా చెరువుల సమీపంలో ఏర్పాటు చేసిన బోరుబావుల ద్వారా పెద్దఎత్తున నీటిని తోడేస్తున్నారని పలువురు ఫిర్యాదు చేశారు. వ్యక్తిగత వినియోగం కోసమే నీటిని తీసుకుంటున్నామని చెబుతున్న కొందరు నిర్వాహకులు రాత్రివేళల్లో ట్యాంకర్లను ఉపయోగించి రహస్యంగా నీటిని విక్రయిస్తున్నారని ఆరోపించారు. కీసర మండలంలోని తుమ్మలకుంట చెరువు పరిసరాల్లో బోరుబావుల ద్వారా భారీ పరిమాణంలో నీటిని వెలికితీసి వ్యాపారం చేస్తున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం పరిధి (ఎఫ్‌టీఎల్)లో ఆక్రమణలు కూడా జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. చెరువుల పరిరక్షణతోపాటు అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు.భూగర్భ జలాలు ప్రజలందరికీ చెందిన సహజ వనరులు. వాటిని నియంత్రణ లేకుండా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే పరిసర ప్రాంతాల్లోని బోరుబావులు ఎండిపోయే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వేసవిలో నీటి అవసరాలు పెరిగే సమయంలో ఇలాంటి కార్యకలాపాలు సామాన్య కుటుంబాలపై అదనపు భారాన్ని మోపే అవకాశం ఉంది. నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.అక్రమ బోరుబావుల గుర్తింపునకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, భూగర్భ జలాల వినియోగానికి సంబంధించిన అనుమతులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ట్యాంకర్ల ద్వారా తరలిస్తున్న నీటి మూలాలను గుర్తించ డం తోపాటు రాత్రివేళల్లో జరుగుతున్న అనధికారిక నీటి విక్రయాలపై నిఘా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అభ్యర్థిస్తున్నారు.ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను హైడ్రా సంబంధిత అధికారులకు అప్పగించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు అధికారిక ప్రకటన వెల్లడించింది. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ఆరోపణలు నిర్ధారణైతే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భ జలాల సంరక్షణను కేవలం పర్యావరణ అంశంగా కాకుండా ప్రజల నీటి భద్రతకు సంబంధించిన అత్యవసర బాధ్యతగా పరిగణించాలి. అక్రమ నీటి వ్యాపారాన్ని నియంత్రించడంతోపాటు చెరువులను పరిరక్షించినప్పుడే నగరానికి స్థిరమైన జలభద్రత సాధ్యమవుతుంది.

ఎల్ నినో ప్రభావం వల్ల నీరు కరెంటును వృధా చేయవద్దు సంస్కృతిక కళాకారులచే అవగాహన కార్యక్రమాలు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10 :మంగళవారం ఏటూరు నాగారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబ ంధాల శాఖ వారి ఆదేశానుసారం సాంస్కృతిక సారథి కళాకారులచే ఎల్ నినో ప్రభావం వల్ల సంభవించిన కరువు పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ముఖ్యంగా నీటిని కరెంటును పొదుపుగా వాడుకోవాలి ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో తప్పకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటిని భూగర్భంలోకి ఇంకింపజేసి భూగర్భ జలాలను పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంతేకాకుండా తమ ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని కళాకారులు ఆటపాట ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గద్దల నవీన్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు సాంస్కృతిక సారథి కళాకారులు రాగుల శంకర్ మార్తా రవి ఎండి రహీముద్దీన్ బోడ కిషన్ రేలా విజయ్ తిరుపతి నరేష్ రాము పాల్గొన్నారు

మంచినీటి వృథాపై అధికారుల నిర్లక్ష్యం!

- ఓవైపు పైపుల లీకేజీలు.. మరోవైపు నల్లాలకు కుళాయిలు లేక వృథాగా పారుతున్న నీరు
- పట్టణంలోని పలు కాలనీల్లో ఇదే దుస్థితి





జహీరాబాద్, నవంబర్ 10 ప్రజా బలం ప్రతినిధి: నీటి కొరత పొంచి ఉందని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియో గించుకోవాలని ప్రభుత్వం ఒకవైపు హెచ్చరిస్తుంటే.. జహీరాబాద్ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో విలువైన మంచినీరు వృథాగా పోతోంది. మున్సిపల్ పరిధిలోని 37వ వార్డుతో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఓవైపు పైపుల లీకేజీలు, మరోవైపు నల్లాలకు కుళాయిలు ఏర్పాటు చేయకపోవడంతో తాగునీరు నిరంతరం బయటకు ప్రవహిస్తూ మురుగు కాలువల్లో కలుస్తోంది.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. నల్లాలకు కుళాయిలు ఏర్పాటు చేయకపోవడం, పైపుల లీకేజీలకు మరమ్మతులు చేపట్టకపో వడంతో విలువైన నీరు వృథా అవుతున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నీటి పొదుపుపై ప్రజలకు సూచనలు చేస్తుంటే, వాటిని అమలు చేయాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. నీటి కొరత ఏర్పడకముందే మేల్కొనాల్సిన అధికారులు, నీరు వృథా అవుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలోని అన్ని కాలనీల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, లీకేజీలను అరికట్టడంతో పాటు నల్లాలకు కుళాయిలు ఏర్పాటు చేసి మంచినీటి వృథాను తక్షణమే నిలిపివేయాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి



- అధికారులకు ఎమ్మెల్యే మాణిక్ రావు సూచన

జహీరాబాద్, నవంబర్ 10 ప్రజాబలం ప్రతినిధి: నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యలు, వ్యవసాయ విద్యుత్ సరఎ రా తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాలు, గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు ఆలస్యం చేయకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూ చించారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించే విషయంలో అధికారులు బాధ్య తాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

శుభకార్యాలకునేటి నుంచి పవిత్ర కార్తీక మాసం ప్రారంభం,పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్

వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాబలం)

వికారాబాద్ జిల్లా : మర్పల్లి మండలంశివకేశవుల ఆరాధనకు అత్యంత పవిత్రమైనమాసం2026హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, మాసం భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచే కార్తీక మాసం నేటి నుంచి ప్రారంభమైంది దీపావళితో ఆశ్వయుజ మాసం ముగియగా, నవంబర్ 10, మంగళవారం నుంచికార్తీక మాసం ఆరంభమైంది. డిసెంబర్ 8, మంగళవారం వరకు ఈ పవిత్ర మాసం కొనసాగనుంది.కార్తీక మాసం అంటే కేవలం పూజలు, వ్రతాలకే పరిమితమైన మాసం కాదు. ఆధ్యాత్మిక చింతన, భక్తి, నియమ నిష్ఠలు, దైవారాధన, మనశ్శాంతికి ప్రతీకగా భావించే విశిష్టమైన మాసం. ఈ మాసంలో పరమ శివుడు, శ్రీమహావిష్ణు వులను భక్తులు విశేషంగా ఆరాధి స్తారు.తెల్లవారు జామున పవిత్ర స్నానాలు ఆచరించడం, శివాలయాలను దర్శించడం,దీపారాధన చేయడం, తులసి పూజ నిర్వహించడం, కార్తీక సోమవారాల్లో ప్రత్యేక పూజలు చేయడం వంటి ఆచారాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.



ముఖ్యంగా కార్తీక దీపాలు వెలిగించడం ద్వారా జీవితాల్లో చీకట్లు తొలగి,సుఖశా ంతులు,
సౌభాగ్యాలు, కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు, ఈమాసంలో వచ్చే కార్తీక సోమవారాలు,
నాగుల చవితి, క్షీరాబ్ధి ద్వాదశి,
కార్తీక పౌర్ణమి వంటి పర్వదినాలు
భక్తులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తాయి
అని పట్లూర్ మాజీ సర్పంచ్
ఇందిరా అశోక్
తెలిపారు

తగ్గేదిలే గల్లీ మే సవాల్ కుక్కల కాటన్ సెర్ట్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10 :ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఊరు కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి చిన్న పెద్ద తేడా లేకుండా ఇష్టానుసారంగా గుంపులు గుంపులుగా కుక్కలు విధులలో రోడ్లపై కి ఇండ్లలోకి దూరి వెళ్లి ఇండ్లలో ఉన్న చిన్న పిల్లల సైతం కరుస్తున్నాయి దీనితో ప్రజలు భయంతో రోడ్లపైకి రాలేని పరిస్థితి కనబడుతుంది రాత్రి పగలు తేడా లేకుండా గుంపులు గుంపులుగా రోడ్లపైకి చేరి ప్రజలను జంతువులను కరుస్తు న్నాయి పలుమార్లు గ్రామస్తులు గ్రామపం చాయతీకి దరఖాస్తులు పెట్టుకున్న పట్టించుకోని గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు కుక్కల వలన గాయాలపాలై ఆసుపత్రి పాలవుతున్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం కుక్కలపై ఏమైనా చర్యలు తీసుకుని రోడ్లపై తిరుగుతున్న పిచ్చి కుక్కలను ప్రజలకు దూరంగా చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

వివాహేతర సంబంధం చూశాడని బాలుడి హత్య

- కూల్‌డ్రింక్‌లో కలుపు మందు కలిపి తాగించినట్లు ఆరోపణలు.. మహిళ, యువకుడి అరెస్ట్



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10: వివాహేతర సంబంధం విషయం కుటుంబ సభ్యులకు చెబుతాడనే కారణంతో 15 ఏళ్ల బాలుడిని హత్య చేసిన ఘటన ఖమ్మం జిల్లాలో కలకలం రేపింది. కల్లూరు మండలం చిన్నకొరుకొండ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి రవిని హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ అపర్ణ, యువకుడు అజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. భర్తతో విడిపోయిన అపర్ణ తన అమ్మమ్మ ఇంట్లో ఉంటోంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన అజయ్‌తో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసినట్లు సమాచారం. వీరిద్దరూ ఏకాంతంగా ఉండటాన్ని గమనించిన రవి ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెబుతానని హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో బాలుడిని అంతమొందించాలని నిందితులు కుట్ర పన్నినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం .గత నెల 24న రవిని గ్రామ శివారుకు తీసుకెళ్లి కూల్‌డ్రి ంక్‌లో కలుపు మందు కలిపి తాగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తీవ్ర అస్వస్థతకు గురైన బాలుడిని కుటుంబ సభ్యులు 25న ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో రవి మృతి చెందాడు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించారు. చిన్న వయసులోనే బాలుడు ప్రాణాలు కోల్పోవడంతో చిన్నకొరుకొండ గ్రామంలో విషాదఛ ాయలు అలుముకున్నాయి.

నాయిని జలాల్పూర్ ఉపసర్పంచ్ మరియు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కళ్యాణ్ లక్ష్మి చెక్కు పంపిణీ





జిల్లా కొల్చారం మండలం (ప్రజాబలం): ప్రతినిధి : మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాయిని జలాల్పూర్ గ్రామానికి చెందిన గొల్ల మంజుల యాదగిరికి కళ్యాణ లక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కిషన్, జిపిఓ పద్మ మండల నాయకులు నాయిని చిన్న రాయన్న, నాయిని సిద్ధి రాములు, దాసు రాములు, నాయిని సత్యనారాయణ ,బైండ్ల గంగ స్వామి, తదితరులు పాల్గొన్నారు

రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




మంధని పట్టణంలో రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్ 10, ప్రజాబలం ప్రతినిధి: గోదావరి పుష్కరాల దృష్ట్యా మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మున్సిపల్ పరిధిలోని మంథని--గోదావరిఖని రహదారి నిర్మాణ పనులను, పుష్కర ఘాట్ సమీపంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరు గుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మంథని--గోదావరిఖని రహదారి, పుష్కర ఘాట్ సమీపంలోని రోడ్డు నిర్మాణ పనులు, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో

అందోల్ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా

నవంబర్ 15, ఆదివారం అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాబలం) : సంగారెడ్డి జిల్లా:నిరుద్యో గయు వతకు ఉపాధి అవకాశాలుకల్పించి, వారి భవి ష్యత్తుకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజన ర్సింహ ఆధ్వర్యంలో ఆందోల్ నియోజక వర్గంలో మెగాజాబ్ మేళా నిర్వహిం చను న్నారు.ఈనెల15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు (జే ఎన్ టియు) కళాశాల, సుల్తాన్‌పూర్, చౌటకూరు, మండలం వేదికగా జాబ్ మేళా జరగనుంది.ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలుక ల్పించనున్నారు. 10వ తరగతి నుంచి పై చదువులు చదివిన అభ్యర్థులు అర్హులు.18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఈఅవకాశాన్ని వినియోగి ంచుకో వచ్చు.నెల జీతం: 19,288,పని ప్రదేశం: కొంగర కలాన్, కేకే పార్క్, హైదరా బాద్‌వి ధులు: రొటేషనల్ షిఫ్ట్ విధానంవారానికి ఒకరోజు సెలవు ఉచిత భోజనం, ఉచిత రవాణా సదుపాయంఅభ్యర్థులు తీసుకురావా లిసినపత్రాలు1. ఆధార్ కార్డు2. పాన్ కార్డు 3 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు 4. బ్యాంక్ పాస్‌బుక్ 5. విద్యార్హత సర్టిఫికెట్లు,అర్హత కలిగిన నిరు ద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకో వాలని నిర్వాహకులు కోరారు.



మరిన్ని వివరాలకు:
రాధిక -- 9059618521
నవీన్ -- 9398946830
మూర్తి -- 7842461759
గమనిక: నవంబర్ 15, 2026 ఆదివారం.

రామప్ప ఐలాండ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి టూరిజం నోడల్ అధికారి డా . ఏ ధర్మ నాయక్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 19పాలంపేట :ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని పాలంపేట గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర ఆలయం అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఆ దేవాల యాలలో ఒక్కడిగా ఉన్న కాకతీయులు 430 సంవత్సరాల కాలంలో నిర్మించిన రామప్ప సరస్సు ఐలాండ్ లో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని టూరిజం నోడల్ అధికారి ధర్మ నాయక్ సూచించారు.
మంగళవారం రామప్ప సరస్సు ఐలాండ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీ లించారు. నిర్మాణాల పురోగతిని సమీక్షించి, పనుల నాణ్యతను తనిఖీ చేశారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఏఈ విజయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు దీపావళి శుభాకాంక్షలు



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 10: జిల్లా గెజిటెడ్ అధి కారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మను చౌదరిని అధికారులు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్ కుమార్, కార్యదర్శి కురుమూర్తి, ఉపాధ్యక్షులు సాంబశివరావు (డీఆర్‌డీఓ), రవీందర్, కిషన్ నాయక్, క్రీడా కార్యదర్శి హరికృష్ణ, డీఎం (సివిల్ సప్లయ్స్) సుగుణ భాయి, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక, సీఈఓ కాంతమ్మ, డీటీఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్వో స్వర్ణలత, ఏఎస్‌డబ్ల్యూఓ గోపిచంద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

కుంజ సుమంత్ కుటుంబానికి అండగా మంత్రి సీతక్క..



దశదిన కర్మలకు ఆర్థిక సహాయం

ఆపద సమయంలో ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెళ్లి వెంకటేశ్వర్లు

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10. మంగపేట: తెలంగాణ రాష్ట్ర మం త్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం,జిల్లా పార్టీ సూచన మేరకుమంగళవారం మంగపేట మం డలంలోని నిమ్మగూడెం గ్రామ పం చాయతీ పరిధిలోని చింతకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంజ రాంబాబు కుమారుడు క్రీస్తు శేషులు కుంజ సుమంత్ ఇటీవల కాలంలో మరణించిన విషయం తెలు సుకున్న తెలంగాణ రాష్ట్ర పంచా యతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ,మ ంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి హాజరై కుంజ సుమంత్ గారి చిత్రప టానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.మంత్రి శ్రీమతి డాక్టర్ ధనసరి అన సూయ సీతక్క గారి ప్రత్యేక చొరవతో దశదిన కర్మల నిర్వహణ నిమిత్తం బాధిత కుటుం బానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య,మండల మాజీ అధ్యక్షులు మైల జయరాం రెడి ,ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమురం బాలన్న,సీనియర్ నాయకులు కొమురం సారయ్య,శానం సత్యనారాయణ,గంగినేనీ శేషగిరి,మద్దెల ప్రవీణ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

మనవడి పుట్టినరోజు సందర్భంగా వేడుకలో ఘనంగా జరుపుకున్న కొల్చారం గ్రామ సర్పంచ్ దేవన్న గారి శేఖర్ పటేల్





కొల్చారం మండలం (ప్రజాబలం): ప్రతినిధి: పుట్టినరోజు వేడుకల్లో కొల్చారం మండలం కేంద్రం సర్పంచ్ దేవన గారి శేఖర్ పటేల్ తనయుడైన ప్రశాంత్ రితిక కుమారుడైన రుగ్వేద్ పుట్టినరోజు వేడుకలు స్థానిక బాబా ఫంక్షన్ హాల్ లో కుటుంబీకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి స్థానిక అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్ చారి డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్ ఎంపీడీవో రఫీ కున్నీసా బేగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఉపాధ్యక్షులు గోవర్ధన్ మండల నాయకులు నాయిని జలాల్పూర్ ఉప సర్పంచ్ వెంకట నరసింహులు సీనియర్ నాయకులు నాయిని చిన్న రాయన్న నాయిని సిద్ధిరాములు బైండ్ల గంగ స్వామి తదితరులు పాల్గొన్నారు

కొల్చారం మండలంలో నేటి నుంచి గ్రామ సభలు

ఎంపీడీవో రఫీ ఉన్నిసా

కొల్చారం, నవంబర్ 10(ప్రజాబలం): ప్రతినిధి :కొల్చారం మండలంలో నేటి నుంచి గ్రామ స భలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎల్ ని నో ప్రభావం, వర్షా బావ పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన కల్పిస్తామని అన్నారు. నీటి వృధా అరికట్టడం, ఇంకుడు గుంతల నిర్మాణం, వి వి జి రామ్ జి పథకంపై ప్రజలకు వివరిస్తామని తె లిపారు. మొదటిరోజు వెంకటా పూర్, వసు రం తండాలో గ్రామసభ నిర్వహి స్తామని తెలిపారు.

శుభకార్యాలకునేటి నుంచి పవిత్ర కార్తీక మాసం ప్రారంభం, జై భవాని క్లాత్ ప్రొప్రైటర్ వెంకటరామ్, బ్రదర్ నీలి శ్రీకాంత్ తెలిపారు



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా : మర్పల్లి మండలంశివకేశవుల ఆరాధనకు అత్యంత వ విత్ర వ్హై న వమా న ం 2026 వి ిం ద మా సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, మాసం భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచే కార్తీక మాసం నేటి నుంచి ప్రారంభమైంది దీపావళితో ఆశ్వయుజ మాసం ముగియగా, నవంబర్ 10, మంగళవారం నుంచికార్తీక మాసం ఆరంభమైంది. డిసెంబర్ 8, మంగళవారం వరకు ఈ పవిత్ర మాసం కొనసాగనుంది.కార్తీక మాసం అంటే కేవలం పూజలు, వ్రతాలకే పరిమితమైన మాసం కాదు. ఆధ్యాత్మిక చింతన, భక్తి, నియమ నిష్ఠలు, దైవారాధన, మనశ్శాంతికి ప్రతీకగా భావించే విశిష్టమైన మాసం. ఈ మాసంలో పరమశివుడు, శ్రీమహావిష్ణు వులను భక్తులు విశేషంగా ఆరాధి స్తారు.తెల్లవారు జామున పవిత్ర స్నానాలు ఆచరించడం,శివాలయాలను దర్శించడం, దీపారాధన చేయడం, తులసి పూజ నిర్వహించడం, కార్తీక సోమవారాల్లో ప్రత్యేక పూజలు చేయడం వంటి ఆచారాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా కార్తీక దీపాలు వెలిగించడం ద్వారా జీవితాల్లో చీకట్లు తొలగి, సుఖశాంతులు,సౌభాగ్యాలు, కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు ,ఈమాసంలో వచ్చే కార్తీక సోమవారాలు, నాగుల చవితి, క్షీరాబ్ధి ద్వాదశి, కార్తీక పౌర్ణమి వంటి పర్వదినాలు భక్తులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అంది స్తాయి అని జై భవాని క్లాత్ ప్రొప్రైటర్ నీలివెం కట్రాం ,బ్రదర్ నీలి శ్రీకాంత్ తెలిపారు

నేటి నుంచి పవిత్ర కార్తీక మాసం ప్రారంభం

అందోల్- జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు

అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 10 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : శివకేశవుల ఆరాధనకు అత్యంత పవిత్రమైనమా సం2026 హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, మాసం భక్తిశ్రద్ధలకు ప్రతీకగా నిలిచే కార్తీక మాసం నేటి నుంచి ప్రారంభమైంది దీపావళితో ఆశ్వయుజ మాసం ముగియగా, నవంబర్ 10, మంగళవారం నుంచికార్తీక మాసం ఆరం భమైంది. డిసెంబర్ 8, మంగళవారం వరకు ఈ పవిత్ర మాసం కొనసాగనుంది.
కార్తీక మాసం అంటే కేవలం పూజలు, వ్రతాలకే పరిమితమైన మాసం కాదు. ఆధ్యా త్మిక చింతన, భక్తి, నియమ నిష్ఠలు, దైవా రాధన, మనశ్శాంతికి ప్రతీకగా భావించే విశిష్ట మైన మాసం. ఈ మాసంలో పరమశివుడు, శ్రీమహావిష్ణు వులను భక్తులు విశేషంగా ఆరాధిస్తారు.తెల్లవారు జామున పవిత్ర స్నానాలు ఆచరించడం,శివాలయాలను దర్శిం చడం,దీపారాధన చేయడం, తులసి పూజ నిర్వహి ంచడం, కార్తీక సోమవారాల్లో ప్రత్యేక పూజలు చేయడం వంటి ఆచారాలకు ఎంతో



ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా కార్తీక దీపాలు వెలిగించడం ద్వారా జీవితాల్లో చీకట్లు తొలగి, సుఖశాంతులు,సౌభాగ్యాలు, కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు,ఈమాసంలో వచ్చే కార్తీక సోమవారాలు, నాగుల చవితి, క్షీరాబ్ధి ద్వాదశి, కార్తీక పౌర్ణమి వంటి పర్వదినాలు భక్తులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక అనుభూతిని అంది స్తాయి అని జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ,
(చిట్టిబాబు)తెలియజేశారు...

రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి: మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఉన్న ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐఏఎస్ సందర్శించి తనిఖీ నిర్వహించారు.
సాధారణ నెలవారీ పరిశీలన కార్యక్రమంలో భాగంగా గోడౌన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, గోడౌన్‌కు ఏర్పాటు చేసిన సీల్స్‌ను తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత, నిల్వ మరి యు పరిరక్షణకు సంబంధించి చేపడుతున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన విధానాన్ని పరిశీలిం చారు. అలాగే గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ టీవీ నిఘా వ్యవస్థ పనితీరును తనిఖీ చేసి, నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సంబ ంధిత అనంతరం ఈవీఎం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏ ర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భ ద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్దేశించిన నిబంధనలను తప్పని సరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పటి

ప్రజాబలం

అభిమానులకు నిరాశ.. టాస్ తర్వాత రద్దయిన మూడో వన్డే!




భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న వన్డే సిరీస్‌లో మూడో మ్యాచ్ అభిమానులకు నిరాశ మిగిల్చింది. మ్యాచ్ నిర్వహించేందుకు అంపైర్లు చాలాసేపు మైదాన పరిస్థితులను పరిశీలించారు. వర్షం తగ్గుతుందేమోనని ఎదురుచూసినా, ఆట ప్రారంభించేందుకు అనుకూల పరిస్థితులు కనిపించలేదు. దీంతో ఇరు జట్ల కెప్టెన్ల వద్దకు వెళ్లిన అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా తెలియజేశారు.

మ్యాచ్ రద్దు నిర్ణయం వెలువడిన తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు కరచాలనం చేసుకుంటూ మైదానం వీడారు. మరోవైపు గ్రౌండ్స్‌మెన్ వర్షం నీటిని తొలగించేందుకు ఉపయోగించిన మాప్ బ్లిక్స్‌తో సరదాగా గడుపుతూ కనిపించారు.చివరి వరకు ఎదురుచూసినా ఫలితం లేదుగా..!మ్యాచ్ సమయంలో వర్షం కొద్దిసేపు తగ్గడంతో ఆట ప్రారంభమవుతుందనే ఆశలు కలిగాయి. అయితే ఆ ఆశలు ఎక్కువసేపు నిలవలేదు. వర్షం మళ్లీ అడ్డుపడటంతో మైదానం ఆటకు సిద్ధం కాలేదు. చివరకు అంపైర్లు పరిస్థితిని అంచనా వేసి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌దే సిరీస్.. న్యూజిలాండ్‌కు మరో అవకాశం..!

మూడో వన్డే రద్దు కావడంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంతో కొనసాగుతోంది. ఈ ఫలితంతో న్యూజిలాండ్ ఇక సిరీస్‌ను కోల్పోయే అవకాశం లేదు. అయితే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తే సిరీస్‌ను 2-2తో సమం చేసే అవకాశం ఉంటుంది. మరోవైపు భారత్ మిగిలిన మ్యాచ్‌ల్లో ఒకటి గెలిచినా సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది.ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో విజయాలు సాధించిన టీమిండియా సిరీస్‌పై పట్టు సాధించింది. మూడో మ్యాచ్ రద్దు కావడంతో రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భారత్‌దే అభిమానులు మరో పోరును చూడలేకపోయారు. ఇప్పుడు అందరి దృష్టి తదుపరి వన్డేపై పడింది. న్యూజిలాండ్ సిరీస్‌ను సమం చేస్తుందా? లేక భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంటుందా? అనేది ఆసక్తికరంగా మారింది.

ఉద్యోగం పోయిందా? నో టెన్షన్.. ఎప్పటికీ డిమాండ్ ఉండే 8 వ్యాపారాలు



ఒకప్పుడు ఉద్యోగం అంటే జీవితం స్థిరపడిపోయినట్లే. కానీ నేటి ఆర్థిక పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఉద్యోగ భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) ప్రభావం ఉద్యోగాలపై పడుతోంది, ద్రవ్యోల్బణం పెరుగుతున్నా జీతాలు మాత్రం పెరగడం లేదు. ఇలాంటి తరుణంలో కేవలం ఒకే ఒక ఆదాయ వనరుపై ఆధారపడటం అత్యంత ప్రమాదకరమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. రేపు ఏం జరుగుతుందో మనం నియంత్రించలేకపోవచ్చు. కానీ ఎలాంటి పరిస్థితులు వచ్చినా డిమాండ్ ఉండే పనులను ఎంచుకోవడం తెలివైన నిర్ణయం.ప్రపంచం మారుతున్నా, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నా కొన్ని మౌలిక అవసరాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఆహారం, దుస్తులు, ఆరోగ్యం, విద్య వంటివి ఏ ూ× వచ్చినా, ఆర్థిక సంక్షోభం వచ్చినా, లాక్‌డౌన్‌లు వచ్చినా ప్రజలకు తప్పనిసరి. సరిగ్గా ఇలాంటి అవసరాల చుట్టూనే సక్సెస్ అయ్యే వ్యాపారాలను నిర్మించుకోవాలి. అయితే చాలా మంది వ్యాపారాన్ని కూడా ఒక ఉద్యోగం లాగే భావిస్తుంటారు. దీన్ని నివారించడానికి ట్రిప్ టెస్ట్ అనే ఒక పరీక్షను పరిగణనలోకి తీసుకోవాలి.ట్రిప్ టెస్ట్ అంటే ఏమిటి?మీకు ఒక వ్యాపారం ఉందనుకుందాం. మీరు రెండు వారాల పాటు పని చేయకుండా వెకేషన్‌కు వెళ్లారు. మీ ఫోన్, ల్యాప్‌టాప్ స్విచ్ఛాఫ్ చేసి, ఎవరికీ తెలియకుండా విశ్రాంతి తీసుకున్నారు. రెండు వారాల తర్వాత తిరిగి వచ్చి మీ బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసినప్పుడు, మీకు డబ్బు వచ్చి ఉంటే అది నిజమైన వ్యాపారం. ఒకవేళ రాకపోతే, అది కేవలం మీరు స్వయంగా సృష్టించుకున్న ఒక ఉద్యోగం మాత్రమే. ఒక మొబైల్ రిపేర్ మెకానిక్ లేదా ట్యూషన్ టీచర్ రెండు వారాలు పని చేయకపోతే వారి ఆదాయం ఆగిపోతుంది. అంటే వారు ఒక సిస్టమ్‌ను నిర్మించకుండా, తమకు తామే ఒక ఉద్యోగాన్ని సృష్టించుకున్నారు. నిజమైన వ్యాపారం అంటే మీరు ఉన్నా లేకపోయినా ఒక పక్కా సిస్టమ్ పనిచేస్తూ, మీకు నిరంతరం ఆదాయాన్ని అందిస్తూ ఉండాలి. ఈ టెస్ట్‌ను పాస్ చేసే 8 వ్యాపార ఆలోచనలను ఇప్పుడు చూద్దాం.సాధారణ టిఫిన్ సర్వీస్ లా కాకుండా, క్లౌడ్ కిచెన్‌లు సిస్టమ్ ఆధారితమైనవి. మీరు వంట చేయరు, మీ చెఫ్ చేస్తారు. డెలివరీ భాగస్వాములు ఆహారాన్ని వినియోగదారులకు చేరవేస్తారు. ఒకే కిచెన్ సెటప్‌తో స్విగ్గీ, జొమాటో వంటి ప్లాట్‌ఫామ్‌లలో బహుళ బ్రాండ్‌లను నడపవచ్చు (ఉదాహరణకు, బిర్యానీ, మోమోస్, సలాడ్‌లు). మూడు నుండి ఐదు లక్షల పెట్టుబడితో చిన్న కిచెన్, ఇద్దరు చెఫ్‌లు, ప్యాకేజింగ్ సామగ్రితో దీన్ని ప్రారంభించవచ్చు. రెబెల్ ఫుడ్స్ (ఫాసోస్, బెహ్రూజ్ బిర్యానీ) వంటి కంపెనీలు ఈ మోడల్‌తో వేల కోట్ల విలువైన సంస్థలుగా ఎదిగాయి.ప్రతి ఇల్లు, ఆఫీస్, షాప్, హాస్పిటల్స్‌లో ఏసీలు సర్వసాధారణం. ఏసీల అమ్మకాలు పెరుగుతున్న కొద్దీ వాటి నిర్వహణ, సర్వీసింగ్ అవసరం కూడా పెరుగుతుంది. ఒక ఏసీకి సంవత్సరానికి కనీసం రెండుసార్లు సర్వీసింగ్ అవసరం. కేవలం రిపేర్లు కాకుండా, యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టులు (ూవీజ) తీసుకోవడం ద్వారా నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. ఒక 200 మంది ూవీజ కస్టమర్ల నుండి సంవత్సరానికి సుమారు రూ.8 లక్షలు సంపాదించవచ్చు. చిన్న షాప్, ఇద్దరు ముగ్గురు టెక్నీషియన్లు, బేసిక్ టూల్ కిట్‌తో దీన్ని ప్రారంభించవచ్చు.

కోహ్లీతో మాట్లాడిన తర్వాతే రిటైర్మెంట్ నిర్ణయం.. కేన్ మామా ఇంట్రెస్టింగ్ కామెంట్స్



అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేసిన ఇద్దరు దిగ్గజాలు విరాట్ కోహ్లీ కేన్ విలియమ్సన్ . మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినప్పటికీ వ్యక్తిగతంగా వీరిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది. తాజాగా తన అంతర్జాతీయ క్రికెట్ రిటైర్మెంట్ నిర్ణయం వెనుక కోహ్లీతో జరిగిన సంభాషణ కీలకంగా మారిందని న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకునే ముందు కోహ్లీతో మాట్లాడినట్లు తెలిపాడు.

రిటైర్మెంట్‌కు ముందు కోహ్లీతో ప్రత్యేక సంభాషణ..!

'బిట్వీన్ ది టూ బీర్స్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన విలియమ్సన్.. తనకు నమ్మకమైన వ్యక్తులతో రిటైర్మెంట్ గురించి చర్చించినట్లు చెప్పాడు. ఈ క్రమంలో ప్రకటన చేయడానికి ఒక రోజు ముందు విరాట్ కోహ్లీతో ఫోన్‌లో మాట్లాడినట్లు వెల్లడించాడు.కోహ్లీతో జరిగిన సంభాషణ తనకు అద్దంలో చూసుకున్న అనుభూతిని కలిగించిందని పేర్కొన్నాడు. ఇన్నేళ్ల క్రికెట్ ప్రయాణంలో ఎదుర్కొన్న అనుభవాలు, వ్యక్తిగత భావాలు, కెప్టెన్సీ బాధ్యతల గురించి ఇద్దరూ చర్చించుకున్నట్లు వివరించాడు. ఆ సంభాషణ తర్వాత తన భార్య హోటల్ గదిలోకి వచ్చినప్పుడు.. ఇక రిటైర్మెంట్ ప్రకటించాల్సిన సమయం వచ్చిందని చెప్పినట్లు విలియమ్సన్ గుర్తుచేసుకున్నాడు.

మా ఇద్దరి జీవిత పయాణం ఒకేలా సాగింది..!

విరాట్ కోహ్లీతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేన్ తెలిపాడు. ఇద్దరూ దాదాపు ఒకే కాలంలో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదిగారని, కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టారని చెప్పాడు. అంతేకాకుండా ఇద్దరికీ ఒకే సమయంలో పిల్లలు కలగడం వంటి వ్యక్తిగత అనుభవాలు కూడా ఉన్నాయని వెల్లడించాడు.తన జట్టులోని ఆటగాళ్లతోనూ కొన్ని విషయాలు పంచుకోవచ్చని, కానీ తనలాంటి పరిస్థితులను ఇన్నేళ్లపాటు అనుభవించిన వ్యక్తితో మాట్లాడటం ప్రత్యేకమని పేర్కొన్నాడు. కోహ్లీతో ఎలాంటి సంకోచం లేకుండా తన మనసులోని భావాలను పంచుకోగలిగానని వివరించాడు.10 వేల టెస్ట్ పరుగుల లక్ష్యం కోసం ఆడలేదు..!తన టెస్ట్ కెరీర్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకోవాలనే వ్యక్తిగత లక్ష్యం ఎప్పుడూ లేదని విలియమ్సన్ స్పష్టం చేశాడు. ఆ సంఖ్య కోసం క్రికెట్ ఆడలేదని తెలిపాడు. తన దృష్టిలో విజయవంతమైన కెరీర్ అంటే కేవలం పరుగులు, సెంచరీలు, బ్యాటింగ్ సగటులు మాత్రమే కాదని అభిప్రాయపడ్డాడు.ఒక దశలో ఆటపై ఉన్న సహజమైన ఆసక్తి తగ్గి, ఇతరుల కోసం లేదా రికార్డుల కోసం ఆడుతున్నామనే భావన కలిగితే ఆ విషయాన్ని గుర్తించాలని కోహ్లీతో జరిగిన చర్చ తనకు స్పష్టం చేసిందని తెలిపాడు.కోహ్లీ కంటే ఎక్కువ టెస్ట్ పరుగులు చేసిన విలియమ్సన్..!కేన్ విలియమ్సన్ తన టెస్ట్ కెరీర్‌లో 9,515 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లీ 9,230 పరుగులు చేశాడు. ఇక వన్డేల్లో విలియమ్సన్ ఖాతాలో 7,256 పరుగులు ఉన్నాయి. టీ20ల్లో 2,775 పరుగులు సాధించాడు.ప్రస్తుతం కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. గత ఏడాది ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాల మధ్య ఉన్న స్నేహం, ఒకరి అనుభవాలు మరొకరికి ఎలా ఉపయోగపడ్డాయో విలియమ్సన్ వ్యాఖ్యలు తెలియజేస్తున్నాయి.

పీఎం కిసాన్ లబ్ధిదారులకు అలర్ట్.. రూ.2 వేలు అకౌంట్లో పడకపోతే ఇలా చేయండి.. మీ ప్రాబ్లం క్లియర్..



కేంద్ర ప్రభుత్వం గత నెలలో పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లలో జమ చేసిన విషయం తెలిసిందే. 24వ విడత నగదును అక్టోబర్ 30వ తేదీన రిలీజ్ చేసింది. గుజరాత్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుల అకౌంట్లలోకి రూ.2 వేల చొప్పున ప్రధాని మోదీ రిలీజ్ చేశారు. దీపావళికి ముందే తమ అకౌంట్లలో నగదు జమ కావడంతో రైతుల ఆనందం వ్యక్తం చేశారు. అయితే కొంతమంది ఈ డబ్బులు ఇంకా అకౌంట్లలో జమ కాలేదు. దీంతో అలాంటివారు ఆందోళన పడుతున్నారు. విడుదల చేసి 10 రోజులు దాటినా డబ్బులు అందకపోవడంతో నిరాశకు గురవుతున్నారు. కొన్ని కారణాల వల్ల నగదు నిలిచిపోవచ్చు. దీంతో కారణమేంటనేది తెలుసుకుని పరిష్కరించుకుంటే మీ సమస్య తొలగిపోతుంది. వెంటనే మీ ఖాతాలో డబ్బులు జమ అయ్యే అవకాశముంటుంది.కారణాలు ఇవే..-కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ లబ్ధిదారులకు ఈకేవైసీని తప్పనిసరి చేసింది. నిజమైన లబ్ధిదారులకే నగదు అందించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ పెండింగ్‌లో ఉంటే నగదు నిలిచిపోతాయి. దీని వల్ల మీ అకౌంట్లో జమ కావు. ఇలాంటివారు కామన్ సర్వీసెస్ సెంటర్ లేదా మీ సేవా కేంద్రాలకు వెళ్లి కేవైసీ పూర్తి చేసుకోవాలి. పీఎం కిసాన్ పోర్టల్ లేదా యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈ ప్రాసెస్ పూర్తి చేయవచ్చు. మీ ఆధార్, మొబైల్, పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ ఉంటే సరిపోతుంది.-పీఎం కిసాన్ పోర్టల్‌లో ల్యాండ్ సీడింగ్ జరిగి ఉండాలి. మీ భూమి ధృవీకరణ పూర్తి కాకపోతే మీ మండలంలోని వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించండి. మీ పత్రాలను తనిఖీ చేసి పోర్టల్‌లో భూమి ధృవీకరణను అప్డేట్ చేసుకోండి-బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి. ఒకవేళ అనుసంధానం చేయకపోతే ఎన్‌పీసీఐ మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంటుంది. ఈ బ్యాంక్ శాఖను సంప్రదించి ఇది పూర్తి చేసుకోండి ఎన్‌పీసీఐ ఆప్షన్ యాక్టివ్ చేసుకోండిడబ్బులు అందకపోతే ఏం చేయాలి..?మీరు పై పనులన్నీ పూర్తి చేసిన తర్వాత కూడా డబ్బులు అందకపోతే పీఎం కిసాన్ హెల్ప్ లైన్ నెంబర్‌ను సంప్రదించండి. 011-24300606 నెంబర్ కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. లేదా పీఎం కిసాన్ గ్రీవెన్స్ ఎంక్వైరీ ఫామ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు. పీఎం రిజిస్ట్రేషన్ నెంబర్, మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేయడం ద్వారా పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం గ్రీవెన్స్ పోర్టల్ ఓపెన్ చేయండి. అనంతర మీ రిజిస్ట్రేషన్ నెంబర్, క్యాప్చా ఎంటర్ చేసి గెట్ ఓటీపీపై క్లిక్ చేయండి. మీ నెంబర్‌కు వచ్చే ఓటీపీ నమోదు చేసి ఫిర్యాదు చేయండి..

ఐపీఎల్‌లో నా రియాక్షన్స్ సహజమే.. ట్రోల్స్‌పై కావ్య మారన్ క్లారిటీ



సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్, మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ పెళ్లి ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. నవంబర్ 10, 11 తేదీల్లో గ్రీస్‌లో ఈ వేడుకలు జరగనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వివాహానికి హాజరయ్యేందుకు సూపర్ స్టార్ రజినీకాంత్, తమిళనాడు రాజకీయ నేతలు సహా పలువురు ప్రముఖులు చెన్నై నుంచి బయలుదేరినట్లు తెలుస్తోంది. మరోవైపు నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. కావ్య మారన్, అనిరుధ్ వివాహ వేడుక కోసం చెన్నై ఎయిర్ పోర్టు ప్రముఖుల రాకతో సందడిగా మారింది. రజినీకాంత్ తన కుమార్తె ఐశ్వర్యతో కలిసి గ్రీస్‌కు బయలుదేరారు. మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ కూడా గ్రీస్ ప్రయాణమైనట్లు వీడియోలు బయటకు వచ్చాయి. వీరు దుబాయ్ మీదుగా గ్రీస్ చేరుకోనున్నట్లు సమాచారం. నవంబర్ 10, 11 తేదీల్లో జరిగే వేడుకల అనంతరం నవంబర్ 13న చెన్నైకి తిరిగి వస్తారని కథనాలు పేర్కొంటున్నాయి.

నవంబర్ 10, 11 తేదీల్లో వివాహ వేడుకలు

గ్రీస్‌లో జరిగే వివాహ వేడుకలను అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించనున్నట్లు సమాచారం. అతిథుల విమాన ప్రయాణాలు, వసతి, ఇతర ఏర్పాట్లను మారన్ కుటుంబమే పర్యవేక్షిస్తున్నారు. ఈ వేడుకలు గ్రీస్‌లోని ఏ ప్రాంతంలో జరుగుతాయనే విషయంలోనూ రకరకాల ప్రచారాలు వచ్చాయి.ఐపీఎల్‌లో కావ్య ఎమోషన్స్‌పై మీమ్స్ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడుతున్నప్పుడు కావ్య మారన్ స్పందించే తీరు అభిమానులకు బాగా పరిచయం. జట్టు గెలిస్తే ఆనందం, ఓడితే నిరాశ.. ఆమె ముఖంలో కనిపించే భావాలు సోషల్ మీడియాలో మీమ్స్‌గా మారుతుంటాయి. అయితే వాటిని తాను సరదాగా తీసుకుంటానని గతంలో ఓ ఇంటర్వ్యూలో కావ్య చెప్పింది. మ్యాచ్ సమయంలో తన స్పందనలు సహజమైనవేనని వివరించింది. ఆఫీసుల్లో షేర్ల ధరలు పెరిగినా, తగ్గినా ఉద్యోగులు ఎలా స్పందిస్తారో.. స్టేడియంలో అభిమానులు కూడా అలాగే భావోద్వేగాలకు లోనవుతారని తెలిపింది. సన్‌రైజర్స్ జట్టు విషయంలో తన మనసంతా అక్కడే ఉంటుందని, విజయాలు, ఓటములు తనపై ప్రభావం చూపుతాయని చెప్పింది.

నవంబర్ 21న చెన్నైలో గ్రాండ్ రిసెప్షన్

గ్రీస్‌లో వివాహ వేడుకల తర్వాత నవంబర్ 21న చెన్నైలో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. కావ్య తల్లిదండ్రులు, సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్, కావేరి మారన్ ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని స్వయంగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం అక్టోబర్‌లో అధికారికంగా వెల్లడించింది. బంధుత్వం ఉండటంతో ఈ వేడుకకు సినీ రంగంలోనూ ప్రాధాన్యం ఏర్పడింది.

ధంతేరస్‌కు ముందు పడిపోయిన బంగారం, వెండి ధరలు..



ధంతేరస్‌కు, దీపావళి పండుగలకు ముందు పసిడి ప్రియులకు ఊరట లభించింది. రికార్డ్ స్థాయిల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. పండుగ వేళ ఆభరణాలు లేదా పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఇది మంచి అవకాశమా లేక ధరలు మరింత తగ్గే వరకు వేచి చూడాలా అనే దానిపై మార్కెట్ నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు.ధరల్లో భారీ పతనం:మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో బంగారం ధరలు ఒక్కసారిగా క్షీణించి, రూ.1.40 లక్షల దిగువకు పడిపోయాయి. అలాగే వెండి ధరలు కూడా భారీగా పడిపోయి కిలోకి సుమారు రూ.1.80 లక్షల దిగువకు చేరాయి. జనవరి నెలలో నమోదైన గరిష్ట రికార్డులతో పోలిస్తే వెండి మరియు బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు ఈ ధరల తగ్గుదలకు ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు.

ఇప్పుడు కొనాలా? వేచి చూడాలా?కొనుగోలుదారులకు అనుకూలం: ధంతేరస్ సందర్భంగా బంగారం లేదా వెండి కొనుగోలు చేయాలని భావించే వారికి ప్రస్తుత ధరల తగ్గుదల మంచి ఊరటని ఇస్తుంది. రికార్డ్ గరిష్ట ధరలతో పోలిస్తే ఇప్పుడు రేట్లు తక్కువగా ఉండటంతో వినియోగదారులు ముందుకు వస్తున్నారు.మార్కెట్ నిపుణుల సలహా: నిపుణుల అభిప్రాయం ప్రకారం, పండుగ రోజు ఒక్కరోజే మొత్తం కొనుగోలు చేయకుండా, అవసరాన్ని బట్టి విడతలవారీగా కొనుగోలు చేయడం శ్రేయస్కరం. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కల్పిస్తుంది. దీపావళి, ధంతేరస్ వేళ బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఈ ధరల సవరణ ఒక మంచి కొనుగోలు అవకాశాన్ని అందిస్తోందని అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఆభరణాల కోసం సాధారణంగా 22-క్యారెట్ల బంగారాన్ని ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీ×ూ హాల్‌మార్క్ స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీ×ూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.చెప్పవచ్చు.అక్టోబర్‌లో వెండి ఫ్యూచర్లు సుమారు 20 శాతం, బంగారం ఫ్యూచర్లు దాదాపు 7 శాతం పడిపోయిన తీవ్రమైన దిద్దుబాటు తర్వాత ఈ పతనం చోటుచేసుకుంది. వినియోగదారులు లోహం స్వచ్ఛతను కూడా తనిఖీ చేయాలి. ఉపయోగిస్తున్నప్పటికీ, డిజైన్ల కోసం 18-క్యారెట్ల బంగారం ప్రజాదరణ పొందుతోంది. కొనుగోలు చేసే ముందు, దీ×ూ హాల్‌మార్క్, స్వచ్ఛత మార్కింగ్, ఆరు అంకెల హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ (ఎఖ×ణ) కోడ్‌ను తనిఖీ చేయండి. దీ×ూ కేర్ యాప్ ద్వారా ఎఖ×ణని ధృవీకరించుకోవచ్చు.

బిగ్ బాస్ వల్ల నాకు ఏం ఉపయోగం లేదు



సినిమా అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.. వ్యక్తిగత జీవితంలో ఒడిదొడుకులు.. ప్రేమలో ఎదురైన చేదు అనుభవాలు.. బిగ్ బాస్ తర్వాత కెరీర్‌లో వచ్చిన మార్పులు.. ఇలా నటి ఇనయా సుల్తానా ఓ ఇంటర్వ్యూలో తన జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సినీ పరిశ్రమలో అవకాశాల కోసం తాను పడిన కష్టాలను వివరిస్తూనే, తన బ్రేకప్‌కు గల కారణాలను కూడా బయటపెట్టారు. అంతేకాదు, బిగ్ బాస్ షో తర్వాత తన పారితోషికం తగ్గిపోయిందని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకీ ఇనయా సుల్తానా ఏయే విషయాలను పంచుకున్నారంటే.. సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు సంపాదించడం అంత సులభం కాదని ఇనయా సుల్తానా తెలిపారు. అవకాశాల కోసం పలువురిని స్వయంగా కలవాల్సి వచ్చిందని, కొన్నిసార్లు చిన్న చిన్న పాత్రలు చేయడానికి కూడా సిద్ధపడ్డానని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో మనుషులను హ్యాండిల్ చేయగల సామర్థ్యం తనకు ఉందని, మీడియా కూడా తనకు ఎంతో కొంత అండగా నిలిచిందని చెప్పారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ గత ప్రేమ వ్యవహారంపై ఇనయా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు వస్తున్న పేరు, ఫేమ్, సినిమా అవకాశాలను మాజీ ప్రియుడు తట్టుకోలేకపోయేవాడని తెలిపారు. అతడి అసూయే తమ బ్రేకప్‌కు ప్రధాన కారణమని వెల్లడించారు.తన సోషల్ మీడియా ప్రొఫైల్‌లో గతంలో మాదిరిగా ఫోటోషూట్ చిత్రాలు కనిపించవని పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న సినిమా ప్రాజెక్టుల గురించి కూడా బయటకు చెప్పడం లేదని ఇనయా వెల్లడించారు. ప్రాజెక్టుల వివరాలు ముందుగానే పంచుకుంటే దిష్టి తగులుతుందనే భయం ఉందని, అందుకే సినిమాల విషయాలను గోప్యంగా ఉంచుతున్నట్లు తెలిపారు.తదుపరి ప్రాజెక్టుల వివరాలను వెల్లడిస్తాననే సంకేతాలిచ్చారు.

ఆ హీరో మార్కెటింగ్ ప్లాన్ అదిరిపోతుంది



ప్రస్తుత చిత్ర పరిశ్రమలోని ఆర్థిక, క్రియేటివ్ సవాళ్లపై ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన విశ్లేషణను ఓ ఇంటర్వ్యూలో వివరించారు. పెద్ద హీరోలు అధిక పారితోషికం తీసుకుంటూ, భారీ బడ్జెట్ చిత్రాలలోనే నటించాలనే ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని ఆర్జీవీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులు వారి నుంచి అధిక అంచనాలను పెట్టుకోవడం దీనికి కారణం అన్నారు. ఉదాహరణకు, మన ఇండస్ట్రీ పెద్ద హీరోలు 127 అవర్స్ వంటి ప్రయోగాత్మక చిత్రం చేస్తే ప్రేక్షకులు రిసీవ్ చేసుకుంటారా.? అన్నది ప్రశ్నార్థకం. స్టార్‌డమ్ అంటే కేవలం నటుడి స్క్రీన్ ప్రజెన్స్ అని, కథ కంటే కాస్టింగ్ ఫ్యాక్టర్ ముఖ్యమని ఆర్జీవీ పేర్కొన్నారు.బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ అనుసరించిన వినూత్న మార్కెటింగ్ వ్యూహాన్ని వర్మ ప్రస్తావించారు. ఆమీర్ గజిని వంటి పెద్ద హిట్ తర్వాత, తారే జమీన్ పర్ వంటి చిన్న, ఆర్ట్-హౌస్ సినిమాను తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, దానిని గజిని అమ్మిన ధరలో 10వ వంతుకే అమ్మేశారు. ఈ లాజిక్ ప్రకారం, తక్కువ ధరలో అమ్మి, తక్కువ వసూళ్లు వచ్చినా సినిమా విజయం సాధించినట్లు అవుతుంది, దానివల్ల పెట్టుబడిపై రాబడి పెరుగుతుంది. ఇది భారతీయ సినీ పరిశ్రమలో చాలా మంది అనుసరించని లాజిక్ అని ఆర్జీవీ అన్నారు. భారీ బడ్జెట్ కారణంగా రాధే శ్యామ్ వంటి చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదని, బాహుబలి మాత్రం నటులు హిందీ ప్రేక్షకులకు తెలియకపోయినా, భారీ విజువల్స్ కారణంగా విజయం సాధించిందని ఆయన తెలిపారు. ఆర్జీవీ తన సొంత చిత్రాలైన శివ, సత్యలను ఉదాహరణగా చూపుతూ, తనకు ఆనందం కలిగించిన కథలనే తక్కువ బడ్జెట్‌తో, వాస్తవిక లొకేషన్లలో, పక్కా ప్లాన్ తో తీశానని వివరించారు.సినిమాకు ఏం అవసరమో దానికే ఖర్చు చేశానని, డబ్బు ఆదా చేయాలనే ఉద్దేశ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. చిత్ర పరిశ్రమలో చాలా మందికి ఆడియన్స్ టేస్ట్ గురించి తక్కువ అవగాహన ఉంటుందని, ఒక సినిమా ఎందుకు హిట్ అవుతుందో లేదా ఫ్లాప్ అవుతుందో అర్థం చేసుకోలేరని ఆర్జీవీ అన్నారు. అలాగే చిల్డ్రన్ ఆఫ్ హెవెన్ అనే ఇరానియన్ చిత్రాన్ని ఇండియాలో తార రం పం పేరుతో రీమేక్ చేసిన విధానాన్ని వివరిస్తూ, అసలు సినిమా వెనుక ఉన్న ఉద్దేశ్యం (“పిల్లల కోసం సినిమా తీయడం”) మారిపోయి, వ్యాపార లాభాల కోసం ప్రయత్నించినప్పుడు ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో ఆర్జీవీ ఉదహరించారు. హానెస్టీ అలాగే మెయిన్ పాయింట్ నుంచి డైవర్ట్ అవ్వడం వల్ల చిత్రనిర్మాతలకు నష్టం వాటిల్లుతుందని ఆయన చెప్పారు. విభిన్న చిత్రాలు విజయం సాధిస్తుండటాన్ని బట్టి, ప్రేక్షకులు ఏదైనా చూస్తారని స్పష్టమవుతోందని, కాబట్టి చిత్రనిర్మాతలు తమ సొంత నమ్మకాన్ని అనుసరించడమే సరైన మార్గమని ఆర్జీవీ అన్నారు.

పరస్పర అంగీకారంతో విడిపోతున్నాం..' పవన్ కల్యాణ్ -- అనా కొణిదెల విడాకుల ప్రకటన



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, ప్రముఖ సినీ నటుడు పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పవన్ కల్యాణ్, ఆయన భార్య అనా కొణిదెల (అనా లెజ్నెవా) తమ వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించారు. దాదాపు 13 ఏళ్ల పాటు కొనసాగిన తమ వివాహ బంధం నుంచి విడిపోవాలని పరస్పర అవగాహన, గౌరవంతో నిర్ణయం తీసుకున్నట్లు ఇద్దరూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సోమవారం (నవంబర్ 9) రాత్రి ఈ ప్రకటన వెలువడటంతో సినీ, రాజకీయ వర్గాల్లో ఈ వార్త చర్చనీయాంశంగా మారింది.పవన్ కల్యాణ్, అనాకొణిదెల తమ శ్రేయోభిలాషులు, సన్నిహితులను ఉద్దేశించి సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జీవితంలో ఎంతో ముఖ్యమైన కాలాన్ని కలిసి గడిపామని, ఇప్పుడు పరస్పర అవగాహన, గౌరవంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని అందులో పేర్కొన్నారు. వైవాహిక బంధం ముగిసినప్పటికీ మంచి స్నేహితులుగా కొనసాగుతామని స్పష్టం చేశారు. తమ పిల్లలకు అంకితమైన తల్లిదండ్రులుగా బాధ్యతలను నిర్వర్తిస్తామని తెలిపారు. పిల్లల సంతోషం, సంక్షేమమే తమ ఇద్దరి ఉమ్మడి ప్రాధాన్యతగా ఉంటుందని వెల్లడించారు. ఈ వ్యక్తిగత పరిణామం సమయంలో తమ గోప్యతను గౌరవించాలని అభిమానులు, శ్రేయోభిలాషులను కోరారు. తమ ప్రయాణంలో ఇన్నాళ్లూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.విడిపోవడానికి కారణమేంటి?పవన్ కల్యాణ్, అనా కొణిదెల విడిపోవడానికి గల కారణాలను సంయుక్త ప్రకటనలో వెల్లడించలేతమ ప్రయాణంలో ఇన్నాళ్లూ అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వకదు. వ్యక్తిగత విషయాలపై ఎలాంటి వివరాలు కూడా అందులో ప్రస్తావించలేదు. అలాగే విడాకుల చట్టపరమైన ప్రక్రియ, పిల్లల సంరక్షణకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రకటనలో స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈ నిర్ణయం పరస్పర అంగీకారంతో తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు కూడా సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మా నాన్న ఇద్దరు భార్యలను బాగా చూసుకున్నారు.




సినీ రంగంలో నటిగా కెరీర్ ప్రారంభించిన వనిత, ఆ తర్వాత తెర వెనుక వైపు అడుగులు వేశారు. ప్రముఖ దర్శకుడు పి. వాసు గారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరి దాదాపు పది సినిమాలకు పనిచేశారు. ఆ అనుభవమే తనకు ఒక పెద్ద ఫిల్మ్ స్కూల్ లాగా ఉపయోగపడిందని, అక్కడ దర్శకత్వం, నటన, వివిధ సాంకేతిక విషయాలపై పూర్తి అవగాహన పెంచుకున్నానని తెలిపారు. తర్వాత ఆమె కార్పొరేట్ రంగానికి మారి మీడియా మార్కెటింగ్, బ్రాండింగ్, పీఆర్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి విభాగాల్లో సత్తా చాటారు. ఇండియాలోనే నంబర్ వన్ సీజీ అండ్ డీఐ కంపెనీ అయిన 'ప్రైమ్ ఫోకస్'లో సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు డీఐ (డిజిటల్ ఇంటర్మీడియట్) టెక్నాలజీని పరిచయం చేయడంలో ఆమె అత్యంత కీలక పాత్ర పోషించారు.తన బాల్యం గురించి మాట్లాడుతూ... తండ్రి విజయకుమార్ తన ఇద్దరు భార్యలను సమానంగా గౌరవించారని, ఎటువంటి కలహాలు లేకుండా ఒకే ఇంట్లో ఉత్తమ స్నేహితుల్లా, అక్కాచెల్లెళ్లలా జీవించారని చెప్పారు. "నేను అరుణ్ వాళ్ళ అమ్మను 'పెద్దమ్మ' అని, నా సొంత తల్లిని 'అమ్మ' అని పిలిచేదాన్ని. మా కుటుంబంలో ఎంతో సంతోషకరమైన వాతావరణం ఉండేది" అని గుర్తు చేసుకున్నారు. అప్పట్లో సోషల్ మీడియా లేకపోవడం, కుటుంబంలో స్పష్టమైన అనుబంధాలు ఉండటం వల్ల తమకు బయటి నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదన్నారు. చిన్నతనంలో ఎలాంటి సమస్యలు లేనప్పటికీ, పెద్దయ్యాక వివాహాలు, సంబంధాల విషయంలో ఊహించని మలుపులు ఎదురయ్యాయని వనిత వివరించారు.18-19 ఏళ్ల పిన్న వయసులోనే వివాహం జరగడం, వెంటనే తల్లి కావడం, ఆ సమయంలో కుటుంబ మద్దతు లేకపోవడంతో తీవ్ర కష్టాలను అనుభవించాల్సి వచ్చిందన్నారు. తమ కుటుంబం చాలా ఆర్థడాక్స్ కావడం, తల్లి కఠినంగా ఉండటంతో స్వేచ్ఛను కోరుకున్నానని తెలిపారు. 80ల కాలంలో తల్లిదండ్రులు పిల్లలతో అంత ఓపెన్‌గా మాట్లాడేవారు కాదని, అందుకే తాను ఇప్పుడు ఒక తల్లిగా తన పిల్లలతో స్నేహితురాలిగా ఉంటూ ప్రతీ విషయాన్ని పంచుకుంటున్నానని చెప్పారు. జీవితంలో సర్దుబాట్లు, రాజీలు అవసరమే, కానీ టాక్సిక్ సంబంధాలలో బంధీగా ఉండకూడదు" అనే విషయాన్ని స్పష్టం చేస్తూ, అప్పట్లో ఈ తరహా అవగాహన లేకపోవడం వల్లే చాలా మంది మహిళలలాగే తాను కూడా నష్టపోయానని తెలిపారు.

ఈ వారం థియేటర్లలో 10 కొత్త సినిమాలు



దీపావళి కానుకగా రిలీజైన రామాయణ, సీన్ సినిమాలు సూపర్ హిట్ టాక్ తో రన్ అవుతున్నాయి. అయితే ఈ వారం కూడా భారీగా సినిమాలు థియేటర్లలో సందడి చేయనున్నాయి. ఇట్లు అర్జున, గోట్(+.ూ.ూ.ం), భోగి, మాయ లేడీ, డార్క్ చాక్లెట్, దొంగ నా కొడుకు, చంద్రయాన్, జింగో పెన్, అ, టాల్కమ్ పౌడర్.. ఇలా దాదాపు 10 కు పైగా సినిమాలు వెండితెరపై సందడి చేయనున్నాయి. మరోవైపు ఓటీటీలోనూ పెద్ద ఎత్తున సినిమాలు స్ట్రీమింగ్ కు రాబోతున్నాయి. దసరాకు థియేటర్లలో రిలీజైన సినిమాలన్నీ ఈ వారంలోనే ఓటీటీలోకి వచ్చే అవకాశముంది. జైలర్ 2, రణబాలి స్ట్రీమింగ్ డేట్స్ సినిమాల స్ట్రీమింగ్ డేట్స్ ఖరారు కాగా క్రేజీ కల్యాణం కూడా ఈ వీకెండ్ లోనే స్ట్రీమింగ్ కు వచ్చే ఛాన్స్ ఉంది. వీటితో పాటు దాయిరా, వైబ్, పరివారిక్ మనురంజన్ లాంటి డబ్బింగ్ చిత్రాలు.. పుష్పక విమానం అనే తెలుగు సిరీస్ ఉన్నంతలో చూడాలనే ఆసక్తి కలిగిస్తున్నాయి. మరి ఈ వారంలో ఏయే సినిమా ఏయే ఓటీటీలో వస్తుందో తెలుసుకుందాం రండి.నెట్‌ఫ్లిక్స్‌ద గుడ్ లాయర్ (ఫ్రెంచ్ సినిమా) -- నవంబర్ 09ద బాడీ (ఇంగ్లిష్ వెబ్ సిరీస్) -- నవంబర్ 11నెవర్ సరండర్ (ఇండోనేసియన్ సినిమా) -- నవంబర్ 12మిరాకిల్స్ ఆఫ్ ఈఆర్ (కొరియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 12దాయిరా (హిందీ మూవీ) -- నవంబర్ 13రణబాలి (తెలుగు సినిమా) -- నవంబర్ 13హార్ట్ ల్యాండ్ (కెనడియన్ వెబ్ సిరీస్) -- నవంబర్ 13కంక్ ఆన్ సినిమా (ఇంగ్లిష్ మాక్యుమెంటరీ) -- నవంబర్ 15అమెజాన్ ప్రైమ్ వీడియోజైలర్ 2 (తెలుగు డబ్బింగ్ సినిమా) -- నవంబర్ 12వైబ్ (హిందీ చిత్రం) -- నవంబర్ 13జియో హాట్‌స్టార్పుష్పకవిమానం (తెలుగు వెబ్ సిరీస్) -- నవంబర్ 12స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్: ఆఫ్టర్ డార్క్ (హిందీ వెబ్ సిరీస్) -- నవంబర్ 13జేస్టాండ్ గేమ్ (హిందీ సినిమా) -- నవంబర్ 11
బాంద్రా (తెలుగు డబ్బింగ్ మూవీ) -- నవంబర్ 13అఫ్రాతఫ్రీ (మరాఠీ చిత్రం) -- నవంబర్ 13మిర్గయ 1.5 (బెంగాలీ) -- నవంబర్ 13

మమిత బైజు అసలు పేరు ఏంటో తెలుసా.?



సినిమా ఇండస్ట్రీలో ఒక్క సినిమాతోనే ఓవర్‌నైట్ స్టార్‌డమ్ సంపాదించుకునే హీరోయిన్లు చాలా తక్కువ మంది ఉంటారు. అలాంటి వారిలో మలయాళ ముద్దుగుమ్మ మమిత బైజు ఒకరు. 'ప్రేమలు' సినిమాతో కుర్రకారుకు ఫేవరెట్‌గా మారిన ఈ బ్యూటీ.. ప్రస్తుతం దక్షిణాది చిత్ర పరిశ్రమలో వరుస అవకాశాలతో దూసుకుపోతోంది.తన అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన మమిత.. తాజాగా తన పేరు వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను బయటపెట్టింది. అసలు తన పేరు మమిత కాదని, చిన్నప్పుడే జరిగిన ఓ పొరపాటు కారణంగా పేరు మారిపోయిందని వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయింది. ఈ విషయాన్ని మమిత ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది.సాధారణంగా పిల్లలకు పేరు పెట్టే విషయంలో తల్లిదండ్రులు ఎంతో ఆలోచిస్తారు. తమకు నచ్చిన పేరును ఎంతో ఇష్టంగా ఎంపిక చేసుకుంటారు. కానీ కొన్నిసార్లు చిన్న చిన్న పొరపాట్లు కూడా జీవితాంతం గుర్తుండిపోయేలా చేస్తాయి. మమిత బైజు విషయంలోనూ సరిగ్గా ఇదే జరిగింది. ఆమెకు తల్లిదండ్రులు మొదట పెట్టాలనుకున్న పేరు నమిత. అయితే జనన ధ్రువీకరణ పత్రంలో జరిగిన ఓ చిన్న తప్పిదం కారణంగా ఆ పేరు కాస్తా మమితగా మారిపోయిందీను పాత్రలో తన సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా తెలుగు వెర్షన్ విడుదలైన తర్వాత ఇక్కడి ప్రేక్షకులకు కూడా బాగా దగ్గరైంది.

ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




పెద్దపల్లి/గోదావరిఖని, నవంబర్ - 10, ప్రజాబలం ప్రతినిధి: రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకట్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్,స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను పరిశుభ్రంగా ఉంచాలని,అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి వ్యక్తిగత, శాఖాపరమైన అంశాలతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌టీపీసీ పెద్ద ప్లాంట్ ఉన్నందున ఇది అత్యంత సున్నితమైన, ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని కమిషనర్ పేర్కొన్నారు.ఇక్కడ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు, ఉద్యోగులు, ఇతరులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలని సూచించారు.భద్రత విషయంలో ఎలాంటి చిన్న విషయాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమైన అంశాలను ఎప్పటికప్పుడు ఉన్న తాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ కేటాయించిన విధుల్లో మెరుగైన పనితీరు, క్రమశిక్షణ కనబరచాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ఉన్నతాధికారులను సంప్రదించవచ్చనే నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదవుతున్న ప్రధాన నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, నేర నియంత్రణ చర్యలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై స్టేషన్ ఎస్ఐను అడిగి కమిషనర్ వివరాలు తెలుసుకున్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

పారిశుధ్య నిధులపై అంతులేని అనుమానాలు!

➜ పనులు పరిశీలించకుండానే బిల్లులకు ఆమోదముద్ర వేశారా? డ్రైనేజీల్లో పూడిక అలాగే.. రికార్డుల్లో మాత్రం లక్షల రూపాయల పనులు!

➜ పాత కుప్పెనకుంట్ల, కుప్పెనకుంట్ల పంచాయతీల్లో నిధుల వినియోగంపై ఆరోపణలు.. కలెక్టర్‌కు ఫిర్యాదు.. విచారణ చేపట్టిన డీఎల్పీవో





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10: గ్రామాల పారిశుధ్య నిర్వహణ కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల వినియోగంపై పెనుబల్లి మండలంలో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పారిశుధ్య పనుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు రికార్డులు, బిల్లులు ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం ఆశించిన స్థాయిలో పనులు కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని పాత కుప్పెనకుంట్ల, కుప్పెనకుంట్ల గ్రామపంచాయతీల్లో శానిటేషన్ నిధుల ఖర్చుపై గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

■ పనులు ఎక్కడ.. బిల్లులు ఎలా ఆమోదమయ్యాయి?

గ్రామాల్లో డ్రైనేజీల పూడికతీత పనులు పూర్తిస్థాయిలో చేపట్టకుండానే లక్షల రూపాయల పనులు చేసినట్లు రికార్డుల్లో నమోదు చేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ ఏఈ రమేష్ కుమార్ క్షేత్రస్థాయిలో పనులు వాస్తవంగా జరిగాయా? లేదా? అన్న అంశాన్ని పరిశీలించకుండానే మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ)లో కొలతలు నమోదు చేసి బిల్లుల ఆమోదానికి అనుమతించారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పనుల నాణ్యత, పరిమాణం, జరిగిన ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించిన తర్వాతే కొలతలు నమోదు చేయాల్సి ఉండగా.. ఆ ప్రక్రియ ఏ మేరకు అమలైంది? క్షేత్రస్థాయిలో పనులు జరగకపోతే ఎంబీలో నమోదు ఎలా జరిగింది? బిల్లుల చెల్లింపులకు ఎవరు బాధ్యత వహించారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే ఏఈ ఉద్దేశపూర్వకంగా నిబంధనలు ఉల్లంఘించారనే నిర్ధారణ ప్రస్తుతం లేదు. విచారణలో ఈ అంశాలన్నీ తేలాల్సి ఉంది.

■ కలెక్టర్‌కు ఫిర్యాదు.. రంగంలోకి విచారణ అధికారులు

పారిశుధ్య నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తం చేసిన గ్రామస్థులు జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదును పరిశీలించిన అధికారులు కళ్లూరు డీఎల్పీవో ద్వారా సంబంధిత గ్రామపంచాయతీల్లో విచారణ చేపట్టినట్లు సమాచారం. అయితే విచారణలో ఇప్పటి వరకు ఏయే రికార్డులు పరిశీలించారు? క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేశారా? ఎంబీ నమోదు వివరాలు, బిల్లులు, చెల్లింపులను సరిపోల్చారా? అన్న విషయాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

■ డ్రైనేజీల్లో పూడిక.. రికార్డుల్లో పనుల పూర్తి!

గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడకపోవడం, డ్రైనేజీల్లో పూడిక కనిపిస్తుండటంతో నిధుల వినియోగంపై గ్రామస్థులు ప్రశ్నలు సంధిస్తున్నారు. కాగితాలపై పనులు పూర్తయినట్లు చూపించారా? క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండానే



బిల్లులు ఆమోదించారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాధనంతో చేపట్టే ప్రతి పనికి సంబంధించి పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

■ రెండు పంచాయతీలకే పరిమితమా?

ఈ వ్యవహారం కేవలం పాత కుప్పెనకుంట్ల, కుప్పెనకుంట్ల గ్రామపంచాయతీలకే పరిమితమైందా? లేక పెనుబల్లి మండలంలోని ఇతర పంచాయతీల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయా? అన్న కోణంలో విచారణ జరపాలని గ్రామస్థులు కోరుతున్నారు. నిధుల మంజూరు నుంచి పనుల నిర్వహణ, ఎంబీ నమోదు, బిల్లుల ఆమోదం, చెల్లింపుల వరకు ప్రతి దశను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని విచారణలో తేలితే బాధ్యుల నుంచి నిధులను రికవరీ చేయడంతో పాటు సంబంధిత సర్పంచ్‌లు, అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

■ ఏఈ వివరణ ఏది?

ఈ ఆరోపణలపై వివరణ కోరేందుకు మీడియా పంచాయతీరాజ్ ఏఈ రమేష్ కుమార్‌ను సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు. సంబంధిత అధికారుల నుంచి కూడా పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించకుండానే కొలతలు నమోదు చేసి బిల్లులు ఆమోదించారనే అనుమానాలకు విచారణ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రజాధనం ఖర్చుపై నెలకొన్న సందేహాలకు అధికారిక విచారణ నివేదికే స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ఓవైపు చెత్తాచెదారం.. మరోవైపు తాగునీటి ప్రవాహం

➜ నేతన్న సాక్షిగా బట్టబయలైన సిరిసిల్ల మున్సిపాలిటీ నిర్లక్ష్యం

➜ రోడ్డెక్కిన వ్యర్థాలు.. ఏరులై పారుతున్న భగీరథ నీరు.. పట్టించుకోని అధికార యంత్రాంగం





రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 10 ,(ప్రజాబలం ప్రతినిధి) : చేనేత కార్మికుల ప్రతిభతో ప్రపంచ పటంలో నిలిచిన రాజన్న సిరిసిల్ల పట్టణంలో స్థానిక పాలన గాడితప్పింది. మున్సిపల్ అధికారులు ప్రచారానికే పరిమితమవుతున్నారని, క్షేత్రస్థాయిలో సమస్యలను గాలికొదిలేశారని చెప్పడానికి పట్టణంలో నెలకొన్న పరిస్థితులే ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నాయి. పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రధాన కూడలి నుంచి ముఖ్య రహదారుల వరకు మున్సిపాలిటీ నిర్లక్ష్యం అడుగడుగునా కళ్లకు కడుతోంది.నేతన్న విగ్రహం వద్ద వెక్కిరిస్తున్న వ్యర్థాలు పట్టణానికే తలమానికమైన నేతన్న విగ్రహం సర్కిల్ వద్ద పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా పడకేసింది. వేలాది మంది ప్రయాణికులు, వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన కూడలి రోడ్డుపైనే చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా చెల్లాచెదురై దర్శనమిస్తున్నాయి. ఆర్టీసీ బస్సులు, ఆటోలు తిరిగే సమయంలో ఈ వ్యర్థాలు గాల్లోకి లేచి పాదచారులు, వాహనదారుల ముఖాలపై పడుతుండటంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కూడళ్ల వద్దే ఇంత దారుణమైన పరిస్థితి ఉంటే, కాలనీల్లో పారిశుద్ధ్య పరిస్థితి మరెంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చని స్థానికులు మండిపడుతున్నారు. నెలల తరబడి మురుగుపాలవుతున్న మిషన్ భగీరథ' నీరు మరోవైపు, నెహ్రూ పార్క్ ఎదురుగా ఎస్పీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో, మున్సిపల్ కార్పొరేషన్ సిరిసిల్ల దగ్గర్లో అన్నపూర్ణ కాంప్లెక్స్ ఎదురుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నెలల తరబడి తాగునీరు రోడ్లపై ఏరులై పారుతోంది. ప్రజలను నీటిని వృథా చేయవద్దంటూ హెచ్చరించే అధికారులే, కళ్లెదుటే వేల లీటర్ల అమూల్యమైన తాగునీరు కాలువల పాలవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నిరంతరం నీరు ప్రవహిస్తుండటంతో రహదారి పాడైపోయి, ద్విచక్ర వాహనాలు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నామని.ఈ విషయమై స్థానిక యువకుడు అన్నారం సాయికుమార్ సమస్య తీవ్రతను వివరిస్తూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. అధికారులు మాటలు చెప్పడమే కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలి. కొన్ని నెలలుగా రోడ్డుపై నీరు వృథాగా పోతున్నా నివారణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పట్టణ సుందరీకరణ, స్వచ్ఛ సర్వేక్షణ్ అంటూ ఆర్భాటాలు చేయడం మాని, కనీస సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి ప్రధాన రహదారులపై వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్యాన్ని పునరుద్ధరించాలని, అలాగే లీకవుతున్న పైప్‌లైన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సిరిసిల్ల ప్రజలు కోరుతున్నారు.

కోడి పందాల స్థావరం పై పోలీస్ ల మెరుపు దాడి

పోలీసుల అదుపులో 11 మంది పందెం రాయుళ్లు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10కన్నాయిగూడెం : కన్నాయిగూడెం మండలం లోని తుపాకుల గూడెం అటవీ ప్రాంతంలో కోడి పందాలు ఆడుతున్నారని పోలీసులకు సమాచారం తెలుసుకున్న పోలీస్ లు కోడి పందాల స్థావరం పై దాడి చేసి కోడి పందాలు ఆడుతున్న 11 మంది పందెం రాయుళ్లను 4 పందెం కోడి పుంజులను,9400 రూపాయలను స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా కన్నాయిగూడెం ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండలం లో చట్ట వ్యతిరేక ఆటలకు పాల్పడితే వారి పై చట్ట పరంగా కటిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.సివిల్ పోలీసులతోపాటు సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు

ఏటూర్ నాగారం

అభయారణ్యంలో ఎర్ర మట్టి దందా



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 10ఏటూరు నాగారం :ఏటూరు నాగారం మండల కేంద్రంలోని రిజర్వ్ ఫారెస్ట్ నుంచి ఎర్రమట్టి దందా కొనసాగుతుంది అయినా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు తావిస్తున్నాయి ఫారెస్ట్ అధికారుల అండదండతోనే ఎర్ర మట్టి దందా సాగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఎదుట పెద్ద ఎత్తున తవ్వకాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పరిస్థితి ఏటూరు నాగారం లో కనబడుతుంది ఇప్పటికైనా జిల్లా ఫారెస్ట్ అధికారులు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోకపోతే మరింత ప్రభుత్వ ఆదాయానికి గండి పడవ లసిన పరిస్థితి కనబడుతుంది తెలుస్తుంది

చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి



➜ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

➜ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ -10, (ప్రజాబలం ప్రతినిధి) :చేయూత సామాజిక భద్రత కింద జిల్లాలో కొత్తగా పెన్షన్ల అర్హత మంజూరు పత్రాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్లకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం డీఆర్డీఓ, చేనేత జౌళి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు (తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, దయాలసిస్ బాధితులు నుంచి ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. అర్హుల ఎంపిక కోసం మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల ఆధ్వర్యంలో విచారణ చేయించామని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఈ నెల 12వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అర్హులైన వారికి నూతన పెన్షన్ మంజూరు అర్హత పత్రాలను అందజేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, ఏడీ హ్యాండ్లూమ్స్ ఁ టెక్స్ టైల్స్ సంతోష్, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు ఎక్సర్‌సైజ్ చేయకపోతే ఎన్ని సమస్యలొస్తాయో చెబుతున్న మరేం చేయాలంటే



ఎక్సర్‌సైజ్ ఆరోగ్యానికి చాలా మంచిది. రోజుకి ఎంతో కొంత చేయాలని ఎక్స్‌పర్ట్స్ చెబుతూనే ఉంటారు. దీంతో చాలామంది వర్కౌట్స్ చేస్తున్నప్పటికీ మరికొంతమంది దాని జోలికే వెళ్ళట్లేదు. తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన కొన్ని అంచనాలు అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నాయి. కౌమారదశలో ఉన్న ప్రతీ నలుగురిలో ఒకరు ఎలాంటి ఎక్సర్‌సైజ్ చేయట్లేదని చెబుతోంది. ఇది ఇలానే కొనసాగితే ఆరోగ్యం చేజేతులారా పాడుచేసుకున్నట్లేనని హెచ్చరిస్తుంది. సమస్యని ఎలా పరిష్కరించాలో కూడా కొన్ని టిప్స్ తెలియజేస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే ఎంత వర్కౌట్ చేస్తే అంత మంచిది. దానికోసమే రోజులో కనీసం గంటైనా మన కోసం మనం కేటాయించాలని ఎక్స్‌పర్ట్స్ చెబుతుంటారు. అయినప్పటికీ, ఆ మాటల్ని ఖాతరు చేయట్లేదు ప్రజెంట్ జనరేషన్. తాజాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఓ పరిశోధనకి సంబంధించిన ముఖ్య విషయాల గురించి చెబుతోంది. అందులో ప్రపంచవ్యాప్తంగా ప్రతినలుగురు కౌమారదశలో ఉన్నవారిలో ఒకరు కనీస వర్కౌట్ చేయట్లేదని చెబుతోంది. రోజుకి కనీసం 60 నిమిషాల పాటు వర్కౌట్ చేయట్లేదని, ఇందులోనూ అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల పరిస్థితి మరింత దారుణంగా ఉందని చెబుతోంది. దీని వల్లే భవిష్యత్‌లో చాలా పెద్ద సమస్యలు వస్తాయని హెచ్చరిస్తోంది.11 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల దాదాపు 240 మిలియన్ల మంది యువత వర్కౌట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఇందులో ఆడపిల్లల్లో 28 శాతం మంది, అబ్బాయిల్లో 22 శాతం మంది గత కొన్నిరోజులుగా ఎలాంటి ఫిజికల్ వర్కౌట్ చేయలేదని తేలింది. మొత్తంగా ఏం తేలిందంటే కౌమారదశలో ఉన్నవారు వారానికి సగటున కేవలం 2.7 రోజులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారని తేలింది.జలుబు ఉన్నప్పుడు ఎక్సర్‌సైజ్ చేస్తే సమస్యలు తప్పవట, వర్కౌట్స్ చేసినప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తే అస్సలు నెగ్లెక్ట్ చేయొద్దు, అవేంటంటేఇది చదివారా:జలుబు ఉన్నప్పుడు ఎక్సర్‌సైజ్ చేస్తే సమస్యలు తప్పవట, వర్కౌట్స్ చేసినప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తే అస్సలు నెగ్లెక్ట్ చేయొద్దు, అవేంటంటేఎక్సర్‌సైజ్ చేయకపోవడం వల్ల చాలా పెద్ద సమస్యలొస్తాయి. ముఖ్యంగా, గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్స్ అనేవి కేవలం మనం ఫిజికల్ వర్కౌట్ చేయకపోవడం వల్లే వస్తాయి.

చిల్లర డబ్బుల కోసం రైతుల జీవితాలతో 'దొంగాట' – ట్రాన్స్‌ఫార్మర్లను దోపిడీ చేస్తున్న ముఠా

హైదరాబాద్ :వ్యవసాయానికి భూమి, విత్తనాలు ఎంత ముఖ్యమో, నీరు కూడా అంతే అవసరం. వర్షాలు సమృద్ధిగా కురిస్తే పంటలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అలాగే చెరువులు, కాలువల ద్వారా నీరు అందితే రైతన్నకు ఎలాంటి దిగులు ఉండదు. కానీ పాతాళంలో ఉండే నీటిని బయటకు తీసుకు రావాలంటే మాత్రం ఖచ్చితంగా బోరు మోటారు, దానికి కరెంట్ కావాల్సిందే.ఎల్‌నినో ప్రభావంతో ప్రాజెక్టుల్లోకి నీరు చేరకపోవడంతో కాలువలు, చెరువులన్నీ వెలవెలబోతున్నాయి. దీంతో రైతులంతా బోర్లు, బావుల మోటార్లపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. వీటికి నిరంతరం విద్యుత్ సరఫరా అందించడంలో ఎంతో కీలకమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లతోనే ఇప్పుడు అసలు చిక్కు వచ్చిపడింది. ముట్టుకుంటేనే కాలిపోయేంత విద్యుత్ ప్రసారం జరిగే ఈ నియంత్రికలపైనే కొందరి కన్నుపడింది. మరి వారు వాటిని ఏం చేస్తున్నారు ఎంతో ప్రమాదంతో కూడుకుని ఉండే ఈ ట్రాన్స్‌ఫార్మర్లను వారు ఎలా దోపిడీ చేస్తున్నారనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.అనుమానంతో పోలీసులకు ఫిర్యాదుపొలంలో ఉండే బోరు ఉన్నట్టుండి ఆగిపోవడంతో రైతన్నలు కరెంట్ పోయి ఉంటుందని, కాసేపు ఆగితే మళ్లీ వస్తుందిలే అని ఎదురుచూశారు. సాయంత్రమైనా కరెంట్ ఊసు లేకపోవడంతో ఏదైనా మరమ్మతులు చేస్తున్నారేమోనని లైన్‌మెన్‌కు ఫోన్ చేయగా



అలాంటిదేమీ లేదని సమాధానం వచ్చింది. మరి ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఫీజ్ ఏమైనా పోయి ఉంటుందని అక్కడికి వెళ్లి చూసిన రైతన్నలు షాక్ తిన్నారు. ఎందుకంటే అసలు అక్కడ ట్రాన్స్‌ఫార్మరే లేదు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా స్తంభం వద్ద ఎత్తులో ఉండాల్సిన ట్రాన్స్‌ఫార్మర్ కాస్త పక్కన పొలాల్లో కిందపడి ఉండటం చూసి వారు అయోమయానికి గురయ్యారు. ఇదంతా దోపిడీ దొంగల పనేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు.కూలీ డబ్బులు సరిపోక దొంగతనాలునల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన షేక్ చాంద్‌పాషా, సాబూనగర్?కు చెందిన సాయికిరణ్, పీఏపల్లికి చెందిన రమావత్ సూర్య హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్, ఇంజాపూర్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. చెడు వ్యవసనాలకు అలవాటుపడిన వీరంతా స్నేహితులుగా మారారు. కూలీ పనుల డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పొలాల్లో ఉండే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అయితే ఎవరూ కాపలా ఉండరని, వాటిని దోచుకుంటే అడిగే వాళ్లే లేరని పక్కా ప్రణాళికతో దోపిడీలు చేయడం ప్రారంభించారు.నల్గొండ జిల్లా వేములపల్లి మండలంలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకానికి సంబంధించిన 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈ ముఠా ధ్వంసం చేసి అందులోని 300 కిలోల రాగి, 250 లీటర్ల అయిల్ ఎత్తుకెళ్లిపోయారు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి.వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 29 కేసులుండగా తెలంగాణలోనే 25 ట్రాన్స్‌ఫార్మర్లు కొల్లగొట్టారు. ఒక్క నల్గొండ జిల్లాలోనే 18 ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి మాయం చేశారు. వేములపల్లి, వాడపల్లి, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ, తిరుమలగిరిసాగర్, హాలియా, త్రిపురారం, కనగల్, చింతపల్లి, నేరెడుగొమ్ము, దేవరకొండ ప్రాంతాల్లో ఈ ముఠా దొంగతనాలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దేశం గర్వించేలా ఖేలో ఇండియా.. అధికారులకు మంత్రి శ్రీహరి కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్ 10:
ఖేలో ఇండియా నిర్వహణపై మంత్రి వాకిటి శ్రీహరి (మంగళవారం) సమీక్ష నిర్వహించారు. డిప్యూటీ కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దేశం గర్వించేలా ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలతోనే తెలంగాణలో ఖేలో ఇండియా నిర్వహించేందుకు అవకాశం వచ్చిందన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు అందించాలని తెలిపారు. ఈ విషయంలో డిప్యూటీ కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు.అనవసర ఖర్చులు వద్దని.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించాలని మంత్రి చెప్పుకొచ్చారు. యువతను రీల్స్, బెట్టింగ్ మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలని డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి వాకిటి శ్రీహరి సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ స్పెషల్ సీఎస్ వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎజడఎండి సోనిబాలాదేవి, వివిధ జిల్లాల డిప్యూటీ కలెక్టర్లు, స్పోర్ట్స్ విభాగాల అధికారులు పాల్గొన్నారు

బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్, నవంబర్10: రాష్ట్రంలో బాయిలర్ల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బాయిలర్ల సర్టిఫికెట్ల గడువు మరో మూడు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 465 జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపిందని వివరించింది. దీంతో ఇంధన వినియోగాన్ని సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపింది.100 టన్నులు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బాయిలర్లకు ఈ వెసులుబాటు వర్తిస్తుందని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో విద్యుత్ కేంద్రాలు, చమురు, గ్యాస్ పరిశ్రమలకు ఊరట కలిగిస్తుంది. అలాగే పెట్రోలియం రిఫైనరీలు, పెట్రోకెమికల్‌తోపాటు ఎరువుల పరిశ్రమలకు వెసులుబాటు కల్పిస్తుంది. 2026, నవంబర్ 30వ తేదీ వరకు మాత్రమే గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ అమలు కానుంది. ఆరు నెలల్లో సర్టిఫికెట్ గడువు ముగిసే బాయిలర్లకు మూడు నెలల పొడిగింపు ఇచ్చింది. భద్రతా ప్రమాణాలు, సాంకేతిక తనిఖీలు మాత్రం తప్పనిసరి అని జారీ చేసిన జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.

అక్రమ అండాల దందాపై మహిళా కమిషన్ సీరియస్ – ఐదు ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు జారీ

హైదరాబాద్: హైదరాబాద్‌లో అక్రమ అండాల దందా తీవ్ర కలకలం రేపుతోంది. అమాయకత్వం, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేటుగాళ్లు మహిళల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనలను గాలికొదిలేసి కాసుల కక్కుర్తితో సాగుతున్న ఈ చీకటి వ్యాపారంపై తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ కొరడా ఝుళిపించింది. ఫెర్టిలిటీ సెంటర్ల నిర్వాకం, ఏజెంట్ల నెట్‌వర్క్‌పై పూర్తిస్థాయి విచారణ చేపట్టింది. ఈ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి.పెళ్లికాని యువతులే లక్ష్యంగా దందాఅక్రమ అండాల సేకరణపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద నేతృత్వంలో జరిగిన కమిషన్ విచారణలో ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఉద్యోగాల పేరుతో యువతులకు ఎరవేస్తున్నట్లు గుర్తించింది. డబ్బు ఆశ చూపి వారిని అండాల విక్రయ కూపంలోకి దించుతున్నట్లు తేల్చింది. పేదరికంతో బాధపడుతున్న యువతులే లక్ష్యంగా సాగుతున్న ఈ దందాలో ఒక్కొక్కరికి రూ.30 వేల ఆశచూపి



వారి నుంచి అండాలు సేకరిస్తున్నారు.ఈ ముఠా చేతిలో ఆరు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది బాధితులు చిక్కుకోగా ఇందులో 90 శాతం మంది పెళ్లికాని యువతులే కావడం గమనార్హం. వయసు, గుర్తింపును మార్చేందుకు ఏకంగా బాధితుల ఆధార్ కార్డులను సైతం ఫోర్జరీ చేసినట్టు బయటపడింది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రధాన సూత్రధారిగా ఉన్న హుస్సేన్ అనే వ్యక్తిని పట్టుకోవాలని పోలీసులను మహిళా కమిషన్ ఆదేశించింది.5 ఫెర్టిలిటీ సెంటర్లకు నోటీసులు జారీఅండాల సేకరణలో నిబంధనలు తుంగలో తొక్కిన ఐదు ఫెర్టిలిటీ సెంటర్ల బాగోతం తాజా విచారణలో బట్టబయలైంది. శారద, నర్మద, ఓయాసిస్, ఏఆర్‌టీ, ఇందిర ఫెర్టిలిటీ కేంద్రాలకు నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్ ఆయా ఆసుపత్రుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. ఆసుపత్రుల్లో కనీస రిజిస్ట్రేషన్ పత్రాలు, మహిళల సమ్మతి పత్రాలు లేకపోవడాన్ని తీవ్రంగా పరిగణించింది. కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఆసుపత్రి వర్గాలు నీళ్లు నమలడం, విచారణకు బాధ్యులైన యాజమాన్యం రాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపడంపై నేరెళ్ల శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి రికార్డులతో ఫెర్టిలిటీ సెంటర్ల నిర్వాహకులు 13న మళ్లీ విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు.'యువతను రూ.30 వేల కోసం మభ్యపరిచి తమ గర్భాణ్ణి, అండాలను అమ్ముకోమని వారిని ప్రేరేపించారు. వారిని గమనిస్తే వారందరూ ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. దాదాపు ఐదు నుంచి ఆరు రాష్ట్రాల నుంచి అమ్మాయిలు ఇక్కడికి వచ్చారు. అందులో పెళ్లికాని అమ్మాయిలే 99 శాతం ఉన్నారు. పెళ్లైన వారు ఒక్కరు లేదా ఇద్దరు ఉన్నారు. ఇలాంటి వాటిని కూడా వాళ్లు లీగల్? గానే చేస్తున్నాము అని చెప్పి సమర్థించుకుంటారు. మరీ దీనికి ప్రభుత్వం ఏ శిక్ష వేస్తోందో? ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాం, అలాగే సోసైటీ కూడా ఈ విషయంపై గట్టిగా ఆలోచించాలి" – నేరెళ్ల శారద, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్బోకర్లు, ఏజెంట్ల పాత్రపైనా కమిషన్ దృష్టిఈ వ్యవహారంలో వైద్యపరమైన ఉల్లంఘనలపై డీఎమ్‌హెచ్‌వో శ్రీనివాస్ సైతం లోతైన విచారణ చేపట్టారు. ఫెర్టిలిటీ సెంటర్లలో అర్హత కలిగిన వైద్యుల పర్యవేక్షణ లేకుండా ఇష్టారాజ్యంగా హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వడం, కనీస వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం లాంటి ఉల్లంఘనలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది.పోలీసుల నుంచి నివేదిక కోరతామని నేరెళ్ల శారద స్పష్టం చేశారు.

జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి అభినందనీయం

➔వికారాబాద్ సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్: రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం దశాబ్దాల తరబడి టీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.మంగళవారం నాడు వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘ ం(టీయూడబ్ల్యూజే) వికారాబాద్ జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అథితిగా హాజరై ప్రసంగించారు.సమాజంలో ఎంతో గౌరవప్రదమైన జర్నలిజం వృత్తి పక్కదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై ఉంటుందని స్పీకర్ సూచించారు. ముఖ్యంగా ప్రజలకు పక్షపాతిగా వ్యవహరిస్తూ, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు జర్నలిస్టులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన తెలిపారు. సంచలనాలు, కల్పితాలు, అవాస్తవాలకు దూరంగా వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, నిజాయితీగా సమాచారాన్ని అందించే మీడియా సంస్థలను, జర్నలిస్టులను ప్రజలు అక్కున చేర్చుకుంటారని ప్రసాద్ కుమార్ స్పష్టం చేసారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుందని, దశల వారీగా వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన అన్నారు. వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందించామని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సభకు గౌరవ అథితిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతూనే మరోవైపు జర్నలిస్టుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు తమ సంఘం 75యేండ్లుగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు అందుతున్న సౌకర్యాలన్నీ తమ సంఘం పోరాట ఫలిత మేనన్నారు. రాష్ట్రంలో అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులను అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విరాహత్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ నుండి ప్రస్తుతం అందిస్తున్న తక్షణ సహాయాన్ని లక్షా రూపాయల నుండి 2లక్షలకు పెంచాలని, ఐదేళ్ల పాటు ప్రతి నెల మృతుని భార్యకు చెల్లించే 3వేల రూపాయల పెన్షన్ ను 10వేల రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. ఇంకా ఈ సభలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు వై. నరేందర్ రెడ్డి, రాష్ట్ర





కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహాచారీ, శ్రీధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీంలతో పాటు దాదాపు 300మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌కు ఈడీ షాక్.. రూ.18.33 కోట్ల ఆస్తులు అటాచ్

హైదరాబాద్, నవంబరు 10:



కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ కేసులో ఈడీ అధికారులు చర్యలు చేపట్టారు. కల్లం పేరిరెడ్డి, కుటుంబ సభ్యులు, అనుచరుల ఆస్తులపై కొరడా ఝుళిపించారు. రూ.18.33 కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ అధికారులు అటాచ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆస్తులను జప్తు చేశారు. బ్యాంకు రుణాల మోసం కేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద చర్యలు తీసుకున్నారు. 2010 – 2013 మధ్య ఎస్‌బీహెచ్ నుంచి రూ.24.57 కోట్ల రుణాలను ఈ గ్రూపు సంస్థలు పొందిన విషయం తెలిసిందే. నకిలీ, ఫోర్జరీ ఆస్తిపత్రాలను తనఖాగా కల్లం మోడ్రన్ రైస్ మిల్స్ పెట్టి రుణాలు పొందినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.బ్యాంకుకు రూ.18.33 కోట్ల నష్టం కలిగించినట్లు కల్లం మోడ్రన్ రైస్ మిల్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. కల్లం మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ రామబ్రహ్మ మోడ్రన్ రైస్ మిల్స్, శ్రీ వినాయక ట్రేడర్స్ పేరుతో రుణాలు తీసుకున్నట్లు ఈడీ అధికారుల దర్యాప్తులో తేలింది. బంధువులు, ఉద్యోగులు, అనుచరుల పేర్లతో సుమారు 26 సంస్థలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. మూడు సంస్థల క్యాష్ క్రెడిట్ ఖాతాల నుంచి రూ.23.81 కోట్ల నగదును ఉపసంహరించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. కార్మికులు, అకౌంటెంట్లు, కల్లం పేరిరెడ్డి పేర్లతో నగదు విత్‌డ్రా చేసినట్లు గుర్తించారు. రుణాల సొమ్ముతోనే పలు స్థిరాస్తులను కొనుగోళ్లు చేసినట్లు దర్యాప్తులో ఈడీ అధికారులు వెల్లడించారు. బంధువులు, అనుచరుల పేర్లకు ఎలాంటి నగదు చెల్లించకుండానే ఆస్తులను బదిలీ చేసినట్లు తెలిపారు.

పట్టభద్రులకు ఊరట: తెలంగాణలో ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు పొడిగింపు



హైదరాబాద్ :తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువును ఎన్నికల సంఘం పొడిగించింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల అర్హులైన పట్టభద్రులు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు తమ ఓటును నమోదు చేసుకునే అవకాశం లభించింది.ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాలకు ఈ గడువు పొడిగింపు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ పోర్టల్ మొరాయించడంతో, పలు రాజకీయ పార్టీలు, పట్టభద్రుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వాస్తవానికి దరఖాస్తులకు నవంబర్ 6 ఆఖరి తేదీ అయినప్పటికీ, తాజా పరిస్థితుల దృష్ట్యా ఆ గడువును పొడిగించారు.

పీవీ సింధుకు అరుదైన గౌరవం.. అభినందనలు తెలిపిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



అమరావతి, నవంబర్10:
భారత ఒలింపిక్ సంఘం (అథ్లెట్స్ కమిషన్ చైర్‌పర్సన్‌గా బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఎంపిక కావడం పట్ల రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. ఈ సందర్భంగా పీవీ సింధుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. అథ్లెట్స్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా భారత హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఎన్నిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐఓఏ జనరల్ బాడీలో అథ్లెట్ ప్రతినిధులుగా మీరాబాయి చాను, సాజన్ ప్రకాష్ ఎంపిక కావడం భారత క్రీడారంగానికి గర్వకారణమని చెప్పారు.
అంతర్జాతీయ స్థాయిలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన క్రీడాకారులకు కీలక బాధ్యతలు దక్కడం సంతోషంగా ఉందని అన్నారు. క్రీడాకారుల నాయకత్వంలో భారత క్రీడారంగం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ఏపీలో క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

ఏపీ కేబినెట్ సమావేశం - 30కి పైగా అంశాలపై చర్చ

అమరావతి,సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. ఈ భేటీలో 30కి పైగా అంశాలపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమలు, రెవెన్యూ, హోంశాఖ ప్రతిపాదనలపై చర్చలు జరుపుతున్నారు. 2026--2031 కాలానికి ఏపీ ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ, 2036 వరకు రోబోటిక్స్, ఫిజికల్ ఏఐ పాలసీ, సెమీ కండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ-4.0లో సవరణలకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు.రాంబిల్లిలో ఈప్యాక్ డేటా సెంటర్ యూనిట్ ఏర్పాటు ప్రతిపాదనపై చర్చిస్తున్నారు. ఇక్కడ ఈప్యాక్ సంస్థ రూ.570.20 కోట్ల పెట్టుబడితో 2565 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. నాయుడుపేటలో లిథియం బ్యాటరీ మెటీరియల్ తయారీ పరిశ్రమ, కార్బన్ కాస్మో సంస్థ రూ.4000ల కోట్లతో పరిశ్రమ ఏర్పాటుపై మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోనున్నారు. తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు. డిక్సన్ సంస్థ రూ.700 కోట్ల పెట్టుబడి, 2300 మందికి ఉద్యోగాలు కల్పించనుంది.
విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం అమనాంలో 512 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్



ఏర్పాటు చేయనుంది. ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ద్వారా రూ.31,387 కోట్ల పెట్టుబడి, వెయ్యిమందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. అదానీ గ్రూపు క్లౌడ్ హబ్ ప్రతిపాదనపై ఐటీ శాఖ సమగ్ర పరిశీలన నివేదికపై కేబినెట్ భేటీలో చర్చిస్తున్నారు. అదేవిధంగా వివిధ సంస్థలకు భూ కేటాయింపుల ప్రతిపాదనలకు గ్రీన్?సిగ్నల్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఇందులో హెటెరో గ్రూపునకు బల్క్ డ్రగ్ పార్కులో భూ కేటాయింపు, అన్నమయ్య జిల్లాలో 56.82 ఎకరాల్లో ఫుట్‌వేర్ కాంపోనెంట్ పార్కు, ఎన్టీఆర్ జిల్లా జయంతిపురంలో 30 ఎకరాల్లో ఎఫ్ఎల్‌వో మహిళా పారిశ్రామిక పార్కు, మహిళా పారిశ్రామిక వేత్తలకు ఎకరా రూ.35.31 లక్షల ధరతో ప్లాట్ల కేటాయింపులు ఉన్నాయి.పలు ఇంధన ప్రాజెక్టులకు మంత్రివర్గం సమీక్షించి ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. ఏపీ పోలీసు శాఖలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ సేఫ్టీ డైరెక్టరేట్ ఏర్పాటు, మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో కొత్త విభాగం, టీటీడీ ప్రధాన సన్నిధి యాదవ, అదనపు సన్నిధి యాదవ పోస్టుల ఏర్పాటు, రాష్ట్రంలో చిన్న మాడ్యులర్ రియాక్టర్ల సాంకేతికతతో అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అణు విద్యుత్ ప్రాజెక్టుల్లో ప్రైవేట్ రంగానికి భాగస్వామ్యం కల్పించే అంశంపై పరిశీలించనున్నారు. వివిధ జిల్లాల్లో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్? సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.స్థానిక ఎన్నికల్లో కూటమి ఘన విజయంపై చప్పట్లతో అభినందించిన మంత్రులుఅంతకుముందు స్థానిక ఎన్నికల్లో కూటమి ఘన విజయంపై మంత్రివర్గ సమావేశం చప్పట్లతో మార్మోగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరస్పరం కరచాలనం చేసుకుంటూ కలిసి కేబినెట్ భేటీకి వెళ్లారు. ఎన్నికల్లో హిట్ కొట్టామంటూ ఇద్దరూ ఉత్సాహంగా మంత్రివర్గ సమావేశ మందిరంలోకి అడుగుపెట్టారు. వారిని చూడగానే మంత్రులంతా లేచి నిలబడి ఎన్నికల్లో విజయంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. మంత్రుల చప్పట్లతో సమావేశ ప్రాంగణం మార్మోగింది.


ఏపీకి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం - యాక్సెస్ ఈక్వాలిటీలో నెం.2

అమరావతి, :సంపదలోనే కాదు సామాన్యుడికి అందే అవకాశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ సత్తా చాటుతోంది. ప్రజలకు సేవలు, సౌకర్యాలు అందించడంలో టాప్‌గా నిలిచింది. దేశవ్యాప్తంగా యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్‌లో రెండో ర్యాంక్‌తో రాష్ట్రం సరికొత్త రికార్డు సృష్టించింది. సామాజిక, ఆర్థిక భద్రతలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది.ఆర్థిక పరిస్థితులను విశ్లేషించి : అభివృద్ధి అంటే కేవలం సంపద సృష్టి మాత్రమే కాదు ఆ సంపదను ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలుగా మలచాలి. ఈ అంశం ప్రాతిపదికగా ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్ స్టడీస్ రూపొందించిన యాక్సెస్ ఈక్వాలిటీ ఇండెక్స్ ఏఈఐ-2026లో ఏపీ మెరుగైన పనితీరు కనబర్చింది. దేశంలోని 28 రాష్ట్రాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను విశ్లేషించి నివేదికను రూపొందించారు. రిపోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు 0.66 స్కోరు లభించింది. 0.68 స్కోరుతో గోవా తొలి స్థానంలో నిలవగా సిక్కిం 0.63, కేరళ 0.60, తమిళనాడు, తెలంగాణ 0.57 స్కోర్లతో తర్వాతి స్థానాల్లో



ఉన్నాయి.ఐదు కీలక అంశాలు పరిగణనలోకి : ఈ సూచీ ఆధారంగా ఏపీని ఫ్రంట్ రన్నర్ రాష్ట్రంగా సీఎన్ఇఎస్ గుర్తించింది. రాష్ట్రాల అభివృద్ధిని అంచనా వేయడంలో ఈ సూచీ ఐదు కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక-ఆర్థిక భద్రత, న్యాయ సేవల ఆధారంగా రాష్ట్రాల పనితీరును విశ్లేషించింది. ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక-ఆర్థిక మొత్తం 23 విభాగాల్లోని 60 సూచికలను పరిశీలించి ప్రతి అంశానికి సమాన ప్రాధాన్యం ఇచ్చింది. ఈ ఐదు అంశాల్లో సామాజిక, ఆర్థిక భద్రత విభాగంలో ఆంధ్రప్రదేశ్ 0.69 స్కోరుతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. రెండో స్థానంలో ఉన్న గోవా 0.50 స్కోరుకే పరిమితమైంది. మిగిలిన నాలుగు విభాగాల్లోనూ ఏపీ అగ్రరాష్ట్రాల జాబితాలో చోటు దక్కించుకుంది.దేశంలో 13వ స్థానంలో ఆంధ్రప్రదేశ్ : తలసరి ఆదాయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో 13వ స్థానంలో ఉన్నప్పటికీ ఆర్థిక స్థాయిని బట్టి అంచనా వేసిన యాక్సెస్ స్కోరు 0.51 మాత్రమే. ఐతే అంచనాలకు మించి 0.15 పాయింట్లు అధికంగా రాష్ట్రం నమోదు చేసింది.ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆరోగ్య ఆదాయానికి, అవకాశాల కల్పనకు మధ్య ఉన్న ఈ సానుకూల వ్యత్యాసం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఏపీలోనే అత్యధికంగా నమోదైంది. కేరళ 0.07, హిమాచల్ ప్రదేశ్ 0.06 పాయింట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రజలకు అవసరమైన సేవలు, సౌకర్యాలు ఎంతమేర అందుబాటులో ఉన్నాయన్నదే ఈ సూచీ ప్రధాన ఉద్దేశం. తాగునీరు, పారిశుద్ధ్యం, గృహవసతి, స్వచ్ఛమైన ఇంధనం, వైద్య సదుపాయాలు, విద్య, ఉపాధి, బ్యాంకింగ్, బీమా, పింఛన్లు, న్యాయ సేవల లభ్యతను ఇందులో పరిశీలించారు.

విహారయాత్రకు వైసీపీ ఎంపీటీసీలు!



బుక్కరాయసముద్రం(అనంతపురం):
అనంతపురం జిల్లా శింగనమల మండలంలో ఎంపీపీ ఎన్నికపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టీడీపీ, వైసీపీకి సమానంగా ఎంపీటీసీ స్థానాలు దక్కడంతో ఎంపీపీ పీఠం ఎవరికి దక్కుతుందన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని మొత్తం 12 ఎంపీటీసీ స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో వైసీపీ 6, టీడీపీ 6 చోట్ల గెలుపొందాయి. దీంతో వైసీపీని జంపింగ్‌ల భయం వెంటాడుతోంది. ఆ పార్టీకి ఆరుగురు ఎంపీటీసీలను ఆదివారం ఉదయమే విహార యాత్రకు పంపారు.వారు పార్టీ మారకుండా జాగ్రత్త పడుతున్నారు. వారిలో ఏ ఒక్కరు టీడీపీకి మద్దతిచ్చినా ఎంపీపీ ఎన్నిక లాంఛనమే. ఎవ్వరూ మద్దతివ్వకపోతే మాత్రం అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించక తప్పదు. టాస్ వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఎంపీపీని బొమ్మ నిర్ణయిస్తుందో.. బొరుసు తేలుస్తుందోనన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి. టాస్ ద్వారాగానీ, చీటీద్వారాగానీ ఎంపీపీని ఎన్నుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

జగన్.. వైఎస్సార్ పేరు చెడగొడుతున్నారు.. జేసీ ప్రభాకర్ రెడ్డి ధ్వజం

అనంతపురం జిల్లా, నవంబరు 10 :



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్. మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేరు చెడగొడుతున్నారని ధ్వజమెత్తా రు. మళ్లీ అధికారంలోకి వైసీపీ వస్తే రప్పా రప్పా నరికేస్తామని తమను బెదిరిస్తారా.. అని దుయ్యబట్టారు. ఫ్యాక్షన్ రూపుమాపాలని తాను అనుకుంటున్నానని అన్నారు. కూటమి సర్కార్‌లో తాడిపత్రి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందే వైసీపీ, ఆ పార్టీ నాయకులని ఆగ్రహించారు. మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపై మండిపడ్డారు. ఆయన రాబోయే ఎన్నికల్లో నిలబడితే ప్రజలు కొడతారని హెచ్చరించారు. వైసీపీ హయాంలో దౌర్జన్యాలకు పోటీ చేయొద్దని చంద్రబాబు తనకు చెప్పినా... అప్పుడు తాను ఎదుర్కొని పోటీ చేశానని ప్రస్తావించారు.ఇవాళ వైసీపీ నాయకులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహించారు. ప్రజాస్వామ్యం లేకపోతే సింగనమలలో రెండు జడ్పీటీసీలు ఎలా వచ్చాయో..? శైలజానాథ్ చెప్పాలని ప్రశ్నించారు. తమిళనాడు నుంచి బస్సుల్లో దొంగ ఓటర్లను తీసుకువచ్చి కుప్పంలో ఓట్లు వేయించుకుని గెలిచారని... ఆరోజు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు.

స్థానిక ఎన్నికల విజయాలు.. మా ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనం

ఎన్టీఆర్ జిల్లా (మైలవరం), నవంబరు 10 :
మైలవరం నియోజకవర్గంలో కూటమి సాధించిన స్థానిక సంస్థల ఎన్నికల విజయాలు ప్రజల నమ్మకానికి నిదర్శనమని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. మైలవరంలో కూటమి విజయోత్సవ సంబరాలు, కార్యకర్తల కష్టానికి ప్రజల పట్టాభిషేకమని పేర్కొన్నారు. (మంగళవారం)మైలవరంలో మీడియాతో ఎమ్మెల్యే వసంత మాట్లాడారు. మూడు పార్టీల ఐక్యత, కార్యకర్తల సమష్టి కృషితోనే ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించామని ఉద్ఘాటించారు. కొండపల్లి పురపాలక సంఘంలో 40 స్థానాలకు గాను 33 స్థానాలను కూటమి కైవసం చేసుకుందని వెల్లడించారు. ఐదు మండలాల్లో 73 ఎంపీటీసీ స్థానాలకు గాను 62 స్థానాల్లో కూటమి విజయం సాధించిదని చెప్పుకొచ్చారు. ఐదింటికి ఐదు జడ్పీటీసీ స్థానాలనూ కూటమి కైవసం చేసుకుందని వివరించారు.
మైలవరం పరిధిలోని గ్రామాల్లో 14 ఎంపీటీసీ స్థానాలకు గాను 13 స్థానాల్లో కూటమి గెలిచిందని ఎమ్మెల్యే వసంత అన్నారు. ఇబ్రహింపట్నం మండలంలో 11కు 11 ఎంపీటీసీ స్థానాలు కూటమి ఖాతాలోకి వచ్చాయని తెలిపారు. ఈ విజయం ఏ ఒక్క



పార్టీకి పరిమితం కాదని.. మూడు పార్టీల కార్యకర్తల సమష్టి విజయం ఇదని అన్నారు. ఈ ఎన్నికల్లో సాధించిన గెలుపుతో బాధ్యత మరింత పెరిగిందని.. ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఓటు వేసిన వారితో పాటు ఓటు వేయని వారినీ సమానంగా గౌరవించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు పదవులను అధికారంగా కాకుండా ప్రజాసేవకు లభించిన బాధ్యతగా భావించాలని పేర్కొన్నారుకూటమి ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి..ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వసంత సూచించారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని నిర్దేశించారు. మూడు పార్టీల మధ్య చిన్నచిన్న అభిప్రాయ భేదాలను పక్కనపెట్టి కూటమి ఐక్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు.ప్రతి గ్రామంలో కూటమి జెండా ఎగరడమే లక్ష్యం.రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే ఐక్యత, సమన్వయం కొనసాగించాలని ఎమ్మెల్యే వసంత అన్నారు. ప్రతి గ్రామంలో కూటమి జెండా ఎగరడమే మన తదుపరి లక్ష్యమని వ్యాఖ్యానించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. ప్రతి కుటుంబంలో సంతోషం నింపడమే మన లక్ష్యమని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు.

‘తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం’ - వివరాలు వెంటనే నమోదు చేయాలి

అమరావతి:అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెండు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రంలో మొత్తం 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.అర్నబ్ తుపానుతో భారీ నష్టం : అర్నబ్ తుపానుతో 3,27,843 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 5,23,136 మంది రైతులపై ప్రభావం పడింది. ఈ తుపాను వల్ల వ్యవసాయ పంటలకు ఏకంగా రూ.2,392.84 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మురసు తుపానుతో 1,33,351 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 1,86,269



మంది రైతులపై ప్రభావం పడింది. 29,960 హెక్టార్లలో నష్టం : రెండు తుపాన్లతో కలిపి 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అర్నబ్ తుపాను ఉద్యాన పంటల నష్టాల ఎన్యుమరేషన్ 99.24 శాతం పూర్తయింది. కానీ, మురసు తుపాను నష్టాల నమోదు మాత్రం 32.77 శాతమే పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.మురసు నష్టాల నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేసి, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని సూచించారు. నష్టాల నమోదు పూర్తయిన వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

గూడూరులో దారుణం.. రూ.500 అప్పు తిరిగివ్వలేదని వ్యక్తిపై వేడి నూనె పోసిన మహిళ

నెల్లూరు, నవంబర్10: నగదు అప్పు తీసుకుని.. తిరిగి చెల్లించలేదని ఓ వ్యక్తిపై మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు అతడిపై సలసల కాగే నూనె పోసింది. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ దారుణ సంఘటన నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరులో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై శీనయ్య కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి.. ఆ మహిళను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. గతంలో ఓ మహిళ వద్ద శీనయ్య అనే వ్యక్తి రూ.500 అప్పు తీసుకున్నాడు. ఆ



నగదు తిరిగి చెల్లించాలని అతడిని ఈ రోజు సదరు మహిళ నిలదీసింది.తన వద్ద అంత నగదు లేదని ఒకింత ఆగ్రహంతో ఆమెకు బదులిచ్చాడు. దీంతో మండిపడిన ఆ మహిళ తన ఇంట్లో బాగా కాగిన నూనెను అతడిపై పోసింది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలై.. బాధతో బిగ్గరగా అరిచాడు. స్థానికులు వెంటనే స్పందించి సమీపంలోని ఆసుపత్రికి క్షతగాత్రుడిని తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అతడిని నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

మటన్, చికెన్ తిన్న తర్వాత వీటిని తీసుకుంటున్నారా? జాగ్రత్త!

చాలామంది ఎక్కువగా నాన్‌వెజ్ ను ఇష్టపడుతూ ఉంటారు. తరచూ మటన్, చికెన్ తింటూ ఉంటారు. చాలా మందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. రకరకాల వంటకాలను చేసి నాన్ వెజ్ ను ఇష్టంగా తినేవారు మాంసాహారం తిన్న తర్వాత కొన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.



మాంసాహారం తిన్నాక ఏ ఆహారాలను అసలు తీసుకోకూడదు? మటన్, చికెన్ తిన్న తర్వాత ఎటువంటి ఆహారాలను అసలు తీసుకోకూడదు ? తీసుకుంటే ఎటువంటి సమస్యలు వస్తాయి? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ లేదా మటన్ తిన్న తర్వాత పొరపాటున కూడా తేనెను తీసుకోకూడదు. మటన్, చికెన్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. ఇదే సమయంలో తేనె కూడా ఉష్ణోగ్రతను మరింత పెంచుతుంది. దీని కారణంగా చర్మ సమస్యలు, రక్తపోటు పెంగడం వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల తేనెను అవాయిడ్ చేయండి.

టీ తాగడం : చాలామంది నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ తాగుతారు. మటన్ తిన్న వెంటనే టీ తాగడం ఆరోగ్యానికి చాలా హాని చేస్తుంది. టీలో టానిన్స్ అనే పదార్థం మాంసాహారంలోని ప్రోటీన్ లతో కలిసి జీవక్రియను అడ్డుకుంటుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కనుక నాన్ వెజ్ ఆహారం తిన్న తర్వాత టీ కి దూరంగా ఉండాలి.

పాలు తాగడం : చాలామంది నాన్ వెజ్ తిన్న తర్వాత తెలియక పాలు తాగుతారు. అయితే నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం మంచిది కాదు. ఈ రెండు భిన్న లక్షణాలు జీర్ణక్రియలో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుంది. నాన్ వెజ్ తిన్న తర్వాత పాలు తాగడం వల్ల కొంతమంది గ్యాస్ట్రిక్ సమస్యలను ఎదుర్కొంటారు.

నాన్ వెజ్ తిన్నాక ఆహారాల విషయంలో జాగ్రత్త : అందుకే పొరపాటున కూడా నాన్వెజ్ తిన్న తర్వాత తీసుకునే ఆహార పదార్థాలు ఎంపిక విషయంలో నిర్లక్ష్యం వహించకూడదు ఒకవేళ నిర్లక్ష్యంగా ఏది పడితే అది తింటే ఏది పడితే అది తాగితే కచ్చితంగా అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఏ బ్లడ్ గ్రూప్ వారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువ?

బ్రెయిన్ స్ట్రోక్, దీనినే మెదడు పోటు అని కూడా అంటారు, ఇది మెదడుకు రక్తం సరఫరా చేసే నాళాలలో ఆటంకం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు , వైకల్యాలకు ఇది ఒక ప్రధాన కారణం. బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి అనేక కారణాలు ఉన్నాయి, అందులో అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ధూమపానం, ఊబకాయం వంటివి ముఖ్యమైనవి. అయితే, ఇటీవల జరిగిన పరిశోధనల్లో, ఒక వ్యక్తి యొక్క బ్లడ్ గ్రూప్ కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుందని కనుగొన్నారు.



పరిశోధనలు ఏం చెబుతున్నాయి?: అమెరికన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ జర్నల్ అయిన 'న్యూరాలజీ'లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి 60 సంవత్సరాల కంటే ముందే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తేలింది. ఈ అధ్యయనంలో, ప్రపంచవ్యాప్తంగా 17,000 మంది స్ట్రోక్ రోగులు , 6,00,000 మంది ఆరోగ్యకరమైన వ్యక్తుల డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో, A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఇతరులతో పోలిస్తే 16% ఎక్కువ ప్రమాదం ఉందని కనుగొన్నారు. అదే సమయంలో, O' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని గుర్తించారు.

ఎందుకు 'ఆ బ్లడ్ గ్రూప్‌కు ఎక్కువ ప్రమాదం?: »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారిలో రక్తం గడ్డకట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. రక్తం గడ్డకట్టడం అనేది స్ట్రోక్‌కు దారితీసే ప్రధాన కారణాలలో ఒకటి. అయితే, దీనికి ఖచ్చితమైన కారణాలు ఇంకా పూర్తిగా అర్థం కాలేదు. మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది. అయితే ఇతర అంశాలు కూడా పరిగణలోకి తీసుకుంటే 60 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల్లో ఈ ప్రభావం కొంచెం ఎక్కువగా ఉండవచ్చు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి ఇతర ప్రమాద కారకాలు ఉన్నవారిలో బ్లడ్ గ్రూప్ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. »A' బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఒక చిన్న ప్రమాద కారకం మాత్రమే అని గుర్తుంచుకోవాలి. బ్లడ్ గ్రూప్ ఏమైనప్పటికీ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం, రక్తపోటు , కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం, ధూమపానం మానేయడం , క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా స్ట్రోక్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..? అయితే ఈ పండ్లను మీ డైట్‌లో చేర్చుకోండి..!

అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. సరైన సమయానికి ఆహారం తినడం, వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం, సరైన డైట్‌ను పాటించడం వంటివి చేస్తుంటారు. అయితే బరువును తగ్గించడంలో మనం తినే ఆహారం ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలో భాగంగా పలు రకాల పండ్లను తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి పోషకాలను అందించడమే కాదు మన శరీరానికి శక్తి వచ్చేలా చేస్తాయి. అలాగే అధిక బరువును తగ్గిస్తాయి. మీరు గనక బరువు తగ్గించుకోవాలనుకునే ప్రణాళికలో ఉంటే కచ్చితంగా ఈ పండ్లను డైట్‌లో చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్ల వల్ల బరువును త్వరగా తగ్గించుకునేందుకు వీలుంటుందని అంటున్నారు.



యాపిల్, బెర్రీలు..

యాపిల్ పండ్లు ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి ఫేవరెట్ పండ్లుగా ఉన్నాయి. ఈ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా చాలా తక్కువే. అందువల్ల యాపిల్ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బ్లూ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఒబెసిటీ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ బీపీ, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తాయి.

నారింజ, పుచ్చకాయలు..

నారింజ పండ్లలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని రోజు వారి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇది మెటబాలిజం పెరిగేందుకు దోహదం చేస్తుంది. తరచూ నారింజ పండ్లను తింటుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు తగ్గుతారు. పుచ్చకాయలు, ఖర్బూజాల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. క్యాలరీలు కూడా వీటిల్లో తక్కువగానే ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ పండ్లను తినడం వల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో బరువు తగ్గడం సులభతరం అవుతుంది.

దానిమ్మ, బొప్పాయి..

దానిమ్మ పండ్లలో పొటాషియం, మెగ్నిషియం, విటమిన్ సి, జింక్ అధికంగా ఉంటాయి. ఇవి అధిక బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తాయి. దానిమ్మ పండ్లలో ఆంథో సయనిన్స్, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గేందుకు ఉపయోగపడతాయి. దానిమ్మ పండ్లను రోజూ తింటుంటే బరువును తేలిగ్గా తగ్గించుకోవచ్చు. అధిక బరువు తగ్గేందుకు బొప్పాయి పండు కూడా మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి పండ్లలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఫలితంగా శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా పలు రకాల పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే దీంతో అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.

మీకు గుల్కండ్ గురించి తెలుసా..?దీన్ని రోజూ తింటే.. ఎన్నో లాభాలు..!

మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి.ఎ మనకు ఆరోగ్యాన్ని అందించే ఆహారాలు మన చుట్టూనే ఎన్నో ఉన్నాయి. కానీ అలాంటి ఆహారాల గురించి చాలా మందికి తెలియదు. వాటి గురించి మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి ఆహారాల్లో గుల్కండ్ కూడా ఒకటి. చాలా మందికి దీని గురించి తెలియదు. కానీ స్వీట్ పాన్ తినేవారికి మాత్రం తెలుస్తుంది. ఎందుకంటే స్వీట్ పాన్‌లో గుల్కండ్‌ను కూడా వేస్తారు. ఇది ఎంతో తియ్యగా, అద్భుతమైన రుచిని కలిగి ఉంటుంది. వాస్తవానికి మనకు గుల్కండ్ నేరుగా తినేందుకు కూడా లభిస్తుంది. కానీ దీని గురించి చాలా మందికి తెలియకపోవడం వల్ల దీన్ని ఎవరూ తినడం లేదు. ఇది చాలా అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

వేడి తగ్గుతుంది..

గులాబీ పువ్వుల రెక్కలతో గుల్కండ్‌ను తయారు చేస్తారు. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక దీన్ని వేసవిలో ఎక్కువగా తింటుంటారు. ఇక చాలా చోట్ల లస్సీ, ఫాలూదా వంటి పానీయాల తయారీలోనూ కొందరు గుల్కండ్‌ను వాడుతుంటారు. ఈ క్రమంలోనే గుల్కండ్‌ను తింటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. గుల్కండ్‌ను కేవలం ఒక టీస్పూన్ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. దీనికి శరీరాన్ని చల్లబరిచే గుణం ఉంటుంది. కనుక ఎండలో తిరిగి వచ్చిన వారు వేడి చేయకూడదు అనుకుంటే ఒక టీస్పూన్ గుల్కండ్‌ను తినాలి. వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు,వేడిని తగ్గించుకునేందుకు కూడా దీన్ని తినవచ్చు. ఇది ఎంతో రుచిగా ఉంటుంది.

జీర్ణ వ్యవస్థకు..

గుల్కండ్ లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. గుల్కండ్‌ను తింటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు గుల్కండ్ ఎంతో మేలు చేస్తుంది. ఇది ప్రోబయోటిక్ ఆహారాల జాబితా కిందకు వస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణక్రియ మెరుగు పడడంతోపాటు జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మల బద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జీర్ణ శయం, పేగులు ఆరోగ్యంగా ఉంటాయి.

దంతాలు పసుపు రంగులోకి మారాయా? ఇలా చేస్తే ముత్యాల్లా మెరిసిపోవడం పక్కా!



మన దంతాలు ప్రకృతి సమయంలో తెల్లగా ఉండేలా రూపొందబడ్డాయి. అయితే, క్రమంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలి, మరియు కొన్ని ఆరోగ్య సమస్యల వల్ల పసుపు లేదా బూడిద రంగు మరకలు ఏర్పడతాయి. ముఖ్యంగా, కాఫీ, టీ, పొగ త్రాగడం, మరియు ఖనిజలవణాల అధిక ప్రమాణం గల నీటిని సేవించడం వల్ల ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ముత్యాల్లా మెరిసే తెల్లటి దంతాలు.. క్రమేనా పసుపు రంగులోకి మారడం ఆందోళన కలిగిస్తుంది. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుంది. అయితే, ఇంట్లోనే కొంత శ్రద్ధ వహించడం ద్వారా మన దంతాలను తిరిగి తెల్లబడేలా చేసుకోవచ్చు.

1. బేకింగ్ సోడా - నిమ్మరసం బేకింగ్ సోడా (Baking Soda) ఒక సహజమైన శుభ్రపరిచే పదార్థం. ఇది దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి పేస్ట్ తయారు చేసుకోండి. దాన్ని బ్రష్ సహాయంతో దంతాలకు అప్లై చేసి 1-2 నిమిషాల పాటు మర్దన చేయండి. ఆపై గోరువెచ్చని నీటితో కళ్లుక్కోండి. వారానికి 2 సార్లు మాత్రమే ఈ పద్ధతిని పాటించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల ఎమల్షన్ నష్టం చెందే ప్రమాదం ఉంది.

2. కొబ్బరి నూనెతో కూలింగ్ (Oil Pulling) : కొబ్బరి నూనె దంతాలను శుభ్రపరచడంతో పాటు బ్యాక్టీరియాను తొలగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను నోటిలో తీసుకుని 10-15 నిమిషాల పాటు తిప్పాలి. ఆ తర్వాత ఉమ్మి వేసి, గోరువెచ్చని నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇది ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

3. ఆపిల్ సిడర్ వెనిగర్ : ఆపిల్ సిడర్ వెనిగర్ (Apple Cider Vinegar) లో సహజమైన యాసిడ్‌లు ఉండటంతో, ఇది దంతాలపై ఉన్న మరకలను క్రమంగా తొలగించడంలో సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ కలిపి, దాంతో గార్గిల్ చేయాలి. వారానికి 2-3 సార్లు మాత్రమే ఉపయోగించాలి, ఎందుకంటే ఎక్కువగా చేస్తే దంతాల పల్లలను ప్రభావితం చేయవచ్చు. ఆహారం తిన్న వెంటనే, ముఖ్యంగా టీ లేదా కాఫీ తీసుకున్న తర్వాత గోరువెచ్చని నీటితో పుక్కిలించడం వల్ల మరకలు ఏర్పడే అవకాశం తగ్గుతుంది

4. స్ట్రాబెర్రీ - బేకింగ్ సోడా మిశ్రమం : స్ట్రాబెర్రీలోని మాలిక్ యాసిడ్ (Malic Acid) దంతాలపై ఏర్పడిన మరకలను తొలగించడంలో సహాయపడుతుంది. రెండు స్ట్రాబెర్రీలను మెత్తగా మెదపి, అందులో అర టీస్పూన్ బేకింగ్ సోడా కలిపి పేస్ట్ తయారు చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్రష్‌తో దంతాలకు అప్లై చేసి, 2-3 నిమిషాలు మర్దన చేయాలి. వారానికి ఒకసారి మాత్రమే ఈ విధానాన్ని ఉపయోగించాలి.

5. తేనె - కర్పూరం : తేనెకు సహజమైన యాంటీబాక్టీరియల్ గుణాలు ఉన్నాయి, ఇది దంతాలను ఆరోగ్యంగా ఉండేలా చేయడంలో సహాయపడుతుంది. తేనెలో చిటికెడు కర్పూరం కలిపి దంతాలకు అప్లై చేసి 2 నిమిషాల తర్వాత కడుక్కోవాలి. ఇది దంతాలపై ఏర్పడే బ్యాక్టీరియాను తగ్గించడంలో సహాయపడుతుంది.అంతే కాకుండా ఉదయం లేవగానే మరియు రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేయాలి. ఫ్లోరైడ్ ఉన్న మంచి టూత్‌పేస్ట్ ఉపయోగించాలి. బ్రష్ చేయడం తర్వాత మౌత్ వాష్ ఉపయోగించడం మరింత మంచిది. దంతాలపై పసుపు మరకలు తొలగించడానికి ఇంట్లోనే కొన్ని సులభమైన, సహజమైన మార్గాలు అనుసరించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. అయితే, దీర్ఘకాలిక మరకలు, లేదా తీవ్రమైన సమస్యలు ఉంటే, నిపుణులైన డెంటిస్ట్‌ను సంప్రదించడం మంచిది.

వెల్లుల్లి పొట్టును పడేయకండి.. దాంతో కలిగే లాభాలు తెలిస్తే ఇకపై పడేయరు..!



వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు.వెల్లుల్లిని మనం తరచూ అనేక వంటకాల్లో ఉపయోగిస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని తింటే నోరంతా దుర్వాసన వస్తుందనే కారణంతో కొందరు దీన్ని దూరం పెడతారు. కానీ వెల్లుల్లి మనకు అందించే ఆరోగ్య ప్రయోజనాలు బోలెడు. వెల్లుల్లిని రోజూ పచ్చిగా తింటే మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది. వెల్లుల్లిని తినడం వల్ల షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా ఎన్నో లాభాలు ఉంటాయి. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతో మేలు చేస్తుంది. దీంతో పలు అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. వెల్లుల్లి పొట్టు మనకు ఏవిధంగా ఉపయోగపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

చర్మ సంరక్షణకు..

చర్మ సమస్యలతో బాధపడుతున్న వారికి వెల్లుల్లి పొట్టు చక్కని ఔషధంలా పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టును నీళ్లతో కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని రాస్తుంటే చర్మంపై ఉండే వాపులు, దురదలు తగ్గుతాయి. అలాగే గాయాలు, పుండ్లు కూడా త్వరగా మానుతాయి. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఇన్ఫ్లామేటరీ, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. చర్మ సమస్యలు తగ్గేలా చేస్తాయి. వెల్లుల్లి పొట్టును నేరుగా తినాల్సిన పనిలేదు .ఈ పొట్టును మీరు వండే సూప్‌లు లేదా కూరల్లో వేస్తే చాలు, వాటి ల్లో ఉండే సారం కూరల్లోకి దిగుతుంది. సూప్‌ల తయారీలో కూడా వెల్లుల్లి పొట్టును వేయవచ్చు. దీని వల్ల ఆ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సూప్‌లో కలుస్తాయి. దీంతో వెల్లుల్లి పొటులో ఉండే పోషకాలు మన శరీరానికి అందుతాయి.

హార్ట్ ఎటాక్ రాదు..

వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి దాంతో డికాషన్ తయారు చేయవచ్చు. ఈ డికాషన్‌ను రాత్రి నిద్రకు ముందు తాగాలి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. వెల్లుల్లి పొట్టులో విటమిన్లు ఎ, సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే ఈ పొట్టులో ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే సమ్మేళనాలు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలలో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్‌ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. రాత్రి పూట చాలా మందికి నిద్రలో ఉండగా కాలి పిక్కలు, కండరాలు పట్టుకుపోతుంటాయి. ఈ సమస్య నుంచి బయట పడేందుకు వెల్లుల్లి పొట్టు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి పొట్టు వేసి మరిగించిన నీళ్లను రాత్రి నిద్రకు ముందు తాగుతుండాలి. దీంతో ఈ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు.

ఇమ్యూనిటీ పవర్‌కు..

గుండె ఆరోగ్యానికి కూడా వెల్లుల్లి పొట్టు ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని క్రమబద్ధీకరిస్తాయి. దీంతో రక్త సరఫరా నియంత్రణలో ఉంటుంది. గుండె జబ్బులు రాకుండా రక్షించుకోవచ్చు. వెల్లుల్లి పొట్టులో సల్ఫర్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీని వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. శరీరం రోగాలు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి పొట్టును నేరుగా తినలేని వారు దాన్ని పొడిగా చేసి అన్నంలో మొదటి ముద్దలోనూ కలిపి తినవచ్చు. ఇలా వెల్లుల్లి పొట్టును తీసుకుంటుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

ధనియాల నీటితో బరువుకు చెక్... ఆరోగ్య అద్భుతాలు ఎన్నో!

మన ఆరోగ్యానికి దోహదం చేసే ఎన్నో దినుసులు మన ఇంట్లోనే ఉంటాయి. అయితే వాటిని ఎలా ఉపయోగించాలి? అనేది ప్రతి ఒక్కరు తెలుసుకొని ఉంటే మన ఇంట్లో ఉండే దినుసులతోనే మన ఆరోగ్యాన్ని మనం పొందవచ్చు. వంటింట్లో ఉండే అనేక దినుసులు జీలకర్ర, ధనియాలు, మెంతులు ఇలా ప్రతి ఒక్కటి మనకు విశేషమైన ఆరోగ్యాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.



ధనియాల నీటితో ఆరోగ్యం : ప్రస్తుతం మనం ఈరోజు ధనియాలు మనకు ఆరోగ్యానికి ఏ విధంగా దోహదం చేస్తాయి? ధనియాల నీళ్లతో మనం ఏ విధంగా ఆరోగ్యంగా ఉండవచ్చు ? అనేది తెలుసుకుందాం. రాత్రంతా ధనియాలను గింజలను నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగితే బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ధనియాల నీటిలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి విటమిన్ కే పుష్కలంగా ఉంటాయి.

ఆరోగ్య సమస్యలతో పాటు చర్మ సమస్యలకు పరిష్కారం : ధనియాల నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలతో పాటు చర్మసమస్యలు కూడా తగ్గుతాయి. చర్మం ఆరోగ్యంగా కాంతివంతంగా మారుతుంది మన రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. వైరల్ ఇన్ఫెక్షన్ల బారి నుండి ధనియాల నీరు మనలను కాపాడుతుంది. ధనియాల నీరు ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో ధనియాల నీటిని తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తప్పక వస్తాయి.

ధనియాల నీటితో డయాబెటిస్ కి చెక్ : శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను ధనియాల నీరు తగ్గిస్తుంది. ముఖ్యంగా ధనియాల నీరు మన మెటబాలిజంను మెరుగుపరుస్తుంది. ఊబకాయంతో బాధ పడే వారిలో బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. డయాబెటిస్ తో బాధపడేవారు ప్రతి రోజూ ధనియాల నీరు తాగితే డయాబెటిస్ నుంచి రక్షణ కలుగుతుంది. ధనియాల నీటితో జుట్టు బలోపేతం అవుతుంది. చర్మ ఆరోగ్యాన్ని ధనియాల నీరు మెరుగు పరుస్తుంది.

హైబీపీకి, థైరాయిడ్ కి బెస్ట్ : నరాలలో పేరుకుపోయిన కొవ్వు అడ్డంకులను తొలగించడంతో పాటు, అధిక రక్తపోటు సమస్యను తగ్గించడానికి ధనియాల నీరు ఉపయోగపడుతుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ధనియాల నీటిని ప్రతిరోజు ఉదయం క్రమం తప్పకుండా తీసుకుంటే థైరాయిడ్ సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుంది. ఎవరైతే క్రమం తప్పకుండా దీనిని చేస్తారో తప్పక ఫలితం ఉంటుంది.

చిటికెన వేలిపై గోవర్ధన గిరిని మోసిన కృష్ణుడు- 'గోవిందా' నామం వెనక ఉన్న అసలు కథ ఇదే!



భగవంతుడైన శ్రీకృష్ణుడు గోకులంలో ఎన్నో లీలావిలాసాలు చేసాడు. అందులో ఒకటి గోవర్ధనోద్ధారణ! గర్వంతో శ్రీకృష్ణుడు భగవంతుడనే విషయాన్ని మర్చిపోయిన ఇంద్రునికి గుణపాఠం నేర్పడానికి శ్రీకృష్ణుడు చేసిన గోవర్ధనోద్ధార లీలా విశేషాలను గోవర్ధన పూజ అని, అన్నకూట్ అని జరుపుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ సందర్భంగా గోవర్ధన పూజ ఎప్పుడు? ఆ రోజు ఎవరిని పూజించాలి? ఈ పూజ వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? విషయాలు తెలుసుకుందాం.

గోపాలకృష్ణుని లీలలు

శ్రీకృష్ణుడు గోకులంలో ఉండేటప్పుడు ఎన్నో బాల్యక్రీడలు చేసాడు. సాక్షాత్తు భగవంతుడైన శ్రీ కృష్ణుడు సాధారణ గోపుల కాపరిలాగా గోపాలకులతో కలిసి గోవులను మేపుతూ, వారితో కలిసి చల్దులు ఆరగిస్తూ గడిపేవాడు. ఈ క్రమంలో బాల కృష్ణుడు అనేక లీలలు ప్రదర్శించాడు. గోపాలకుల నిర్మల భక్తికి ప్రసన్నుడైన కృష్ణుడు నిరంతరం వారితో కలిసి మెలిసి తిరుగుతుండేవాడు.ఇంద్రయాగంమన పురాణాల ప్రకారం ఇంద్రుడు వర్షాలు కురిపించే దేవుడు. ద్వాపర యుగానికి పూర్వం వరకు ప్రజలంతా వర్షాల కోసం ఇంద్రయాగం చేసేవారు. ఆ ఇంద్రయాగంతో సంతృప్తి చెందిన ఇంద్రుడు సమృద్ధిగా వర్షాలు కురిపించేవాడు, దాంతో పంటలన్నీ చక్కగా పండుతూ ఎలాంటి కరువు కాటకాలు లేకుండా అందరూ ఆనందంగా జీవించేవారు.

ఇంద్రుని గర్వం

ఈ విషయంలో ఇంద్రునికి కొంత గర్వం ఉండేది. ఎంతలా అంటే అందరూ పూజించే శ్రీకృష్ణుడు భగవంతుడే అన్న విషయం విస్మరించి, కృష్ణుడు కూడా తనను పూజించాలని అని అనుకునే వరకు ఆ గర్వం పెరిగింది. ఈ విషయాన్ని గమనించిన కృష్ణుడు ఇంద్రుని గర్వం అణిచి అతనికి బుద్ధి చెప్పాలనుకున్నాడు.

గోవర్ధన పర్వతాన్ని పూజించమన్న కృష్ణుడు

ప్రతి ఏడాదిలాగే ఇంద్రయాగం చేయడానికి గోకులంలో ప్రజలంతా సిద్ధమవుతున్నారు. ఇంద్రుని గర్వం అణచడానికి ఇదే సరైన సమయం అని తలచి కృష్ణుడు, గోకుల ప్రజలతో 'ఇకనుంచి మనం ఇంద్రుని పూజించవద్దు. మనకు ఆహారాన్ని, మన పశువులకు గ్రాసాన్ని ఇస్తూ వర్షాలు కురవడానికి సహకరించే ఈ గోవర్ధన పర్వతాన్నే దైవంగా భావిద్దాం. వర్షాల కోసం ఈ గోవర్ధన పర్వతాన్నే మనమందరం పూజిద్దాం' అని అంటాడు. గోకుల వాసులకు కృష్ణుని మాట వేదవాక్కు లాంటిది. అందుకని వారందరూ గోవర్ధన పర్వతాన్నే పూజించసాగారు.

ఇంద్రునికి మాట చేరవేసిన నారదుడు

గోకుల వాసులంతా ఇంద్రయాగం మానేసి గోవర్ధన పూజ చేస్తున్నారనే విషయాన్ని నారద మహర్షి ఇంద్రునికి చెప్పాడు. వెంటనే ఆగ్రహించిన ఇంద్రుడు గోకుల వాసులకు తగిన బుద్ధి చెప్పాలని నిశ్చయించుకున్నాడు.

గోకులంపై రాళ్ల వర్షం

గోకుల వాసులపై ఆగ్రహించిన ఇంద్రుడు గోకులంపై ఏడు పగళ్లు, ఏడు రాత్రులు రాళ్ల వర్షాన్ని కురిపించింది. దాంతో గోకుల వాసులంతా అల్లకల్లోమైపోయారు. ఆ ధాటికి భయపడ్డ గోకుల ప్రజలు శ్రీకృష్ణుని శరణు వేడారు.గోవర్ధన గిరి మోసిన గోపాలుడు

గోపాలకులపై అపారమైన కరుణతో శ్రీకృష్ణుడు తన చిటికెన వేలితో గోవర్ధన పర్వతాన్ని పైకెత్తి గోపాలకులతో 'ఓ గోపాలకులారా! మీ గోవులను, లేగలను తీసుకుని ఈ గోవర్ధన పర్వతం కిందకు రండి! మనమందరం ఇక్కడే క్షేమంగా ఉందాం. ఈ పర్వతంపై మనకు కావాల్సిన పళ్లు, పశువులకు కావాల్సిన గ్రాసం అన్ని ఉన్నాయి. ఈ రాళ్ల వర్షం ఆగేవరకు మీరందరూ ఇక్కడే రక్షణ పొందండి' అని పిలుపునిచ్చాడు.గోవర్ధన పర్వతం కింద సురక్షితంగా గోపాలకులు!కృష్ణుడు ఇచ్చిన అభయంతో గోపాల బాలకులు శ్రీకృష్ణుని అపారమైన కరుణకు ఆనందించి గోవర్ధన పర్వతం కింద ఏడు రాత్రులు, ఏడు పగళ్లు ఆనందంగా గడిపారు.

ఇంద్రుని గర్వభంగం

శ్రీకృషుడు చేసిన గోవర్ధన లీలను చూసిన ఇంద్రునికి గర్వభంగం అయింది. సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే శ్రీకృష్ణుడుగా అవతరించి ఉన్నాడన్న సంగతి విస్మరించి ఆయనచే పూజలందుకోవాలనుకున్న తన అజ్ఞానానికి చింతించాడు.అయిన శ్రీకృష్ణుడు ఇంద్రుని క్షమించాడు. ఆనాటి నుంచి గోకుల ప్రజలందరూ గోవర్ధన పూజ చేయడం ఆనవాయితీగా మారింది.

బలి చక్రవర్తి పాతాళానికి ఎందుకు వెళ్లాడు? భూమిపైకి తిరిగి వచ్చే వరం కథ ఇదే



దీపావళి అమావాస్య మరుసటి రోజు, కార్తిక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకోవడం సంప్రదాయం. ఈ సంప్రదాయం వెనుక శ్రీ మహావిష్ణువు దశావతారాలకు సంబంధించిన పురాణ గాథ ఒకటి ఉంది. ఈ సందర్భంగా అసలు బలి చక్రవర్తి ఎవరు? ఆయన పాతాళానికి ఎందుకు వెళ్లాడు? భూమిపైకి తిరిగి వచ్చే వరం ఆయనకు ఎవరిచ్చారు? అనే విషయాలు తెలుసుకుందాౖలుగు పంచాంగం ప్రకారం కార్తిక శుద్ధ పాడ్యమిని బలి పాడ్యమిగా జరుపుకుంటాం. ఈ ఏడాది నవంబర్ 10, మంగళవారం కార్తిక శుద్ధ పాడ్యమి సందర్భంగా ఈ రోజునే బలి పాడ్యమిగా జరుపుకోవాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా బలి పాడ్యమి విశిష్టత గురించి తెలుసుకుందాం.

ఎవరీ బలి చక్రవర్తి?

శ్రీమద్భాగవతం, విష్ణు పురాణం ప్రకారం మహాభక్తుడైన ప్రహ్లాదుని మనుమడే బలి చక్రవర్తి. తన తాత మాదిరిగానే ఈయన కూడా విష్ణు భక్తుడు. ప్రజారంజకంగా పరిపాలించే గొప్ప పాలకుడు.

స్వర్గాధిపత్యం కోల్పోయిన ఇంద్రుడు

ఒకానొకసారి బలి చక్రవర్తి విశ్వజిత్ యాగం చేసి, విప్రులకు, మహర్షులకు దానధర్మాలు చేసి అత్యంత శక్తిమంతుడై ఇంద్రుడిపై దండెత్తి ఇంద్రలోకాన్ని ఆక్రమిస్తాడు. ఇంద్రుడు స్వర్గాధిపత్యాన్ని కోల్పోవడమే కాకుండా దేవతలు శక్తిహీనులవుతారు. ఆ సందర్భంలో దేవతలంతా కలిసి శ్రీ మహావిష్ణువును ప్రార్థిస్తారు. అప్పుడు శ్రీహరి తాను అవతార స్వీకారం చేసి బలి అహంకారాన్ని అణిచి, దేవతలకు పూర్వ వైభవాన్ని తీసుకు వస్తానని మాట ఇస్తాడు.

శ్రీ మహావిష్ణువు అవతార స్వీకారం

దేవతలకు అభయమిచ్చి నట్లుగానే శ్రీమన్నారాయణుడు కశ్యప ప్రజాపతి భార్య అయిన అదితి గర్భాన జన్మిస్తాడు. పుట్టీపుట్టగానే 5 సంవత్సరాల బాలుడిగా మారిపోతాడు. వామనుడిగా ఉన్న ఈ పిల్లవాడికి తల్లిదండ్రులు ఉపనయన సంస్కారాలు జరిపిస్తారు.

బలి చక్రవరి అశ్వమేధ యాగం

అదే సమయంలో బలి చక్రవర్తి అశ్వమేధ యాగం చేస్తున్నాడని, బ్రాహ్మణులకు భూరి విరాళాలు, దానధర్మాలు చేస్తున్నాడని వామనుడికి తెలుస్తుంది. వెంటనే ఈ వామనుడు బలి యాగం నిర్వహిస్తున్న యాగశాల ప్రాంతానికి చేరుకుంటాడు. వామనుని చూడగానే అతని తేజస్సు చూసి బలి ఆశ్చర్యపోతాడు. ఏం కావాలో కోరుకోమంటాడు.

బలి పరవశం

అసలే విష్ణు భక్తుడైన బలి చక్రవర్తి వామన రూపంలో వచ్చింది శ్రీహరి అని గ్రహించి భక్తి పారవశ్యంతో హరి పాదాలు కడిగి ఆయన అడిగిన మూడు అడుగులు నేలను దానంగా ఇవ్వడానికి సిద్ధపడుతారు.ఇంతింతై వటుడింతై చూస్తుండగానే వామన రూపంలో ఉన్న శ్రీహరి మొదటి అడుగుతో భూమిని, రెండో అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించి, మూడో అడుగు ఎక్కడ వేయాలని అడుగుతాడు. అప్పుడు బలి చక్రవర్తి సంకోచించకుండా తన శిరసుపై హరి పాదాన్ని మోపమని కోరుతాడు.

కర్వా చౌత్ రోజు జల్లెడలో భర్త ముఖం ఎందుకు చూస్తారు?

తమ భర్త క్షేమం కోసం, శ్రేయస్సు కోసం మహిళలు నిష్టగా ఆచరించే వ్రతం కర్వా చౌత్! ఇందులో భాగంగా మహిళలు రోజంతా ఉపవాస దీక్ష చేపట్టి, నూతన వధువుల్లాగా ముస్తాబై, చంద్రోదయం తర్వాత పూజచేసి దీక్ష విరమిస్తారు. ఉత్తరభారతంలో విశిష్టంగా జరుపుకునే ఈ పండుగ ఎలా జరుపుకోవాలి? కర్వా చౌత్ విశిష్టత ఏమిటి? అనే అంశాల గురించి పూర్తిగా తెలుసుకుందాం.



విభిన్న సంస్కృతుల మేళవింపు మన భారతం

మన దేశంలో ఏ పండగైనా ఆయా సంప్రదాయాల ప్రకారం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరుపుకోవడం తెలిసిందే! కర్వా చౌత్ పండుగ కూడా అలాంటిదే! విభిన్న సంస్కృతుల మేళవింపు అయిన మన భారత దేశంలో వృత్తి రీత్యా ఒక ప్రాంతం వారు ఇంకో ప్రాంతంలో స్థిరపడడం చూస్తున్నాం. ఈ క్రమంలో ఇప్పుడు దక్షిణాదిన కూడా ఉత్తరాది సంప్రదాయం అధికంగా కనిపిస్తోంది. ముఖ్యంగా హోలీ, ధన్ తేరస్ వంటి పండుగలు అన్ని ప్రాంతాల్లో జరుపుకోవడం చూస్తూనే ఉన్నాం. ఈ సందర్భంగా ఉత్తర భారత దేశంలో విశిష్టంగా జరుపుకునే కర్వా చౌత్ పండుగ ఎప్పుడు? ఆ రోజు ఎలాంటి నియమాలు పాటించాలో చూద్దాం.

కర్వా చౌత్ పండుగ ఎప్పుడు?

ఆశ్వయుజ బహుళ తదియ రోజున కర్వా చౌత్ పండుగ జరుపుకుంటారు. ఇదేరోజు దక్షిణాదిన ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అట్లతద్ది పండుగ జరుపుకోవడం కాకతాళీయం. పండగ ఏదైనా, అవి ఆయా ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాల్ని ప్రతిబింబిస్తాయి. ఈ ఏడాది అక్టోబర్ 28, బుధవారం ఆశ్వయుజ బహుళ తదియ. అందుకే ఈ రోజునే కర్వా చౌత్ పండుగ జరుపుకోవాలి. సాధారణంగా కొన్ని పండుగలు ఇంటిల్లిపాదీ, బంధువులతో కలిసి జరుపుకుంటారు. మరికొన్ని పండుగలు మహిళలు మాత్రమే జరుపుకుంటారు. ప్రత్యేకించి కర్వా చౌత్ వ్రతంలో భాగంగా మహిళలు పార్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించి, నిష్టతో ఉపవాసం చేస్తారు. ఉత్తరాది మహిళలు ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు.

చౌత్ మాత పూజ

కర్వా చౌత్ పండుగ సందర్భంగా మహిళలు తమ పసుపు కుంకుమలు చల్లగా చూడమని ప్రార్థిస్తూ పార్వతీదేవిని పూజిస్తారు. ఈ రోజు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు నీరు కూడా తాగకుండా కఠిన ఉపవాస దీక్షను చేపడతారు. ఈ రోజు 'చౌత్ మాత'ను పూజించడం సంప్రదాయం. పార్వతిదేవికి ప్రతిరూపంగా భావించే చౌత్ మాతాకు ఈ రోజు విశేష పూజలు చేస్తారు.

కర్వా చౌత్ వ్రతవిధానం

కర్వా చౌత్ వ్రతాన్ని ఆచరించే మహిళలు ఉదయాన్నే తలారా స్నానం చేసి ఒక కర్వాలో అంటే మట్టి పాత్రలో నీటిని తీసుకుని ఆ నీటితో పార్వతీదేవిని అభిషేకించి, పూజించి ఉపవాస దీక్షకు పూనుకుంటారు. ఇక సాయంత్రం సూర్యాస్తమయం తరువాత తిరిగి స్నానం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, కర్వా చౌత్ వ్రతకథను పఠిస్తారు. అటు తర్వాత జల్లెడలో చంద్రుని చూసి, ఆపై భర్త ముఖాన్ని తిలకిస్తారు. అనంతరం చంద్రునికి అర్ఘ్యం సమర్పించి, తమ భర్త చేతులతో నీళ్లు తాగి ఉపవాస దీక్ష విరమిస్తారు. ఇలా నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకోవడం వలన తమ సౌభాగ్యం శాస్వతంగా నిలుస్తుందని మహిళల విశ్వాసం.

కోడలికి అత్తగారి సారె!

సాధారణంగా కొత్తగా పెళ్లైన అమ్మాయికి, గర్భవతిగా ఉన్న అమ్మాయికి పుట్టింటి వారు సారె అందించడం సంప్రదాయం. అయితే ఇందుకు భిన్నంగా కర్వా చౌత్ పండుగ సందర్భంగా అత్తగారు తన కోడలికి సారె అందించడం పంజాబ్, హరియాణా వంటి రాష్ట్రాల్లో కనిపిస్తుంది. ఈ సారెను అక్కడ 'సర్గి' అంటారు. కర్వా చౌత్ పండుగ రోజు వ్రతం ఆచరించే ముందు కోడలికి అత్తగారు ఈ సారెను అందిస్తారు. ఈ సారెలో అత్తగారు తన స్వహస్తాలతో తయారు చేసిన పిండి వంటలు, పళ్లు, డ్రై ఫ్రూట్స్, చీర, గాజులు, పసుపు, కుంకుమ వంటి సుమంగళి ద్రవ్యాలు ఉంటాయి. వీటన్నింటిని ఒక పెద్ద పళ్లెంలో ఉంచి అత్తగారు తన కోడలికి అందిస్తుంది. కోడలు అత్తగారికి నమస్కరించి ఈ సారెను స్వీకరిస్తుంది.

అసలైన వేడుక సాయంత్రమే!

కర్వా చౌత్ వ్రతం రోజు సాయంత్రమయ్యేసరికి మహిళలంతా ఎరుపు రంగు వస్త్రాలు ధరించి ఒక్కచోటుకి చేరుతారు. కర్వా చౌత్ వ్రతం, పూజ పూర్తయ్యాక వ్రతకథను కూడా చదువుకుని ఒకరికొకరు పసుపు, కుంకుమ, బియ్యంతో, గాజులు, అద్దం వంటి వాటితో కూడిన పూజ థాలిని ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ సందర్భంగా వారు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారు. ఇక రాత్రికి చంద్ర దర్శనం అయిన తర్వాత భర్త ముఖాన్ని జల్లెడలో చూసి, ఆయన చేతుల మీదుగా నీరు తాగి, అత్తగారు అందించిన సారెలోని పిండివంటలు ఆరగించి ఉపవాస దీక్షను విరమిస్తారు.

రాజస్థాన్‌లో 'బయా' సంప్రదాయం

కర్వా చౌత్ పండుగ సందర్భంగా రాజస్థాన్?లో ఓ ప్రత్యేక సంప్రదాయాన్ని పాటిస్తారు. అదేంటంటే ఈ రోజున తల్లులు వివాహమైన తమ కూతురికి పుట్టింటి నుంచి ప్రత్యేక బహుమతులు పంపిస్తారు. ఈ సంప్రదాయాన్ని 'బయా' అంటారు. ఈ సంప్రదాయంలో భాగంగా పెళ్లైన తమ ఆడపిల్లలకు కొత్త బట్టలు, పిండి వంటలు, పసుపు కుంకుమలు, గాజులు, మెట్టెలు, పువ్వులు వంటి వస్తువులు అందిస్తారు. వారి వారి తాహతకు తగినట్లు వెండి బంగారు ఆభరణాలు కూడా ఇచ్చే వారుంటారు. ఈ విధంగా 'బయా' పేరుతో ఈ ప్రత్యేక బహుమతులను తమ కుమార్తెలకు అందిస్తూ వారి సౌభాగ్యం కలకాలం నిలవాలని కోరుకుంటారు.

కలిసికట్టుగా ఉపవాసం

గుజరాత్ రాష్ట్రంలో కర్వా చౌత్ పండుగ సందర్భంగా మహిళలంతా ఒక్కచోట చేరి సామూహిక ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ సందర్భంగా మహిళలందరూ సమీపంలోని ఆలయానికి చేరుకుంటారు. అక్కడే ప్రత్యేక పూజలు చేసి, ఉపవాస దీక్ష చేస్తారు. భగవంతుని సమక్షంలో అందరూ కలిసి భజనలు, కీర్తనలు పాడుతూ అమ్మవారిని ప్రసన్నం చేసుకుంటారు. సాయంత్రం చంద్ర దర్శనం అయ్యాక జల్లెడలో భర్త ముఖాన్ని చూసి నీరు తాగి ఉపవాస దీక్షను విరమిస్తారు. ఇలా కలిసికట్టుగా పండుగ చేసుకోవడం వలన సామాజిక దృఢపడతాయని విశ్వాసం.

వినూత్న సంప్రదాయం

ఇక హిమాచల్ ప్రదేశ్?లో ఓ వినూత్న సంప్రదాయం ఉంది. కర్వా చౌత్ పండుగ సందర్భంగా అక్కడి మహిళలు అందరూ ఒక్కచోట చేరి వారు స్వయంగా రాసి, బాణీ కట్టిన పాటలు పాడుకుంటూ, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతారు. సాయంత్రం చంద్ర దర్శనం అయ్యాక జల్లెడలో భర్త ముఖాన్ని చూసి నీరు తాగి ఉపవాస దీక్షను విరమిస్తారు.

రెట్టింపు సంతోషం

పండుగ అంటే కేవలం ఉపవాస దీక్షలు, దేవుని ఆరాధన మాత్రమే కాదు. వాటితో పాటుగా అందరూ కలిసి ఒక్కచోట చేరి ఉత్సాహంగా, ఆనందం గడపడం వలన పండుగ సంతోషం రెట్టింపవుతుంది.

పంచుకుంటే పెరిగే ఆనందం

నిజానికి కర్వా చౌత్ పండుగ ఉత్తర భారతంలో పుట్టినా, క్రమంగా ఈ పండుగ దక్షిణాదికి కూడా విస్తరించింది. భార్యాభర్తల అనుబంధానికి, అత్తాకోడళ్ల సఖ్యతకు, ఇరుగుపొరుగు వారితో మెరుగైన సామాజిక బంధాలకు ప్రతీకగా నిలిచే ఇలాంటి పండుగలను ప్రాంతాలకు అతీతంగా అందరూ జరుపుకోవాలి. పండుగ ఆనందాన్ని అందరికీ పంచాలి. ఈ కర్వాచౌత్ వ్రతాన్ని మనం కూడా ఆచరిద్దాం.


చలికాలం చర్మం పొడిబారుతుందా? - ఈ కొరియన్ 'స్లగ్గింగ్ ట్రెండ్' ట్రై చేయాల్సిందే!

అందాన్ని కాపాడుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. నిత్యం యవ్వనంగా, కాంతివంతంగా మెరిసిపోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇందుకోసం రకరకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతుంటారు. ఈ క్రమంలోనే సోషల్ మీడియా పుణ్యమా అని రోజుకో కొత్త బ్యూటీ ట్రెండ్ పుట్టుకొస్తుంది. అలా ఈ మధ్యకాలంలో ఒక కొరియన్ బ్యూటీ ట్రెండ్ తెగ వైరల్ అవుతోంది. అదే, 'స్లగ్గింగ్ ట్రెండ్'. ఇంతకీ అసలు స్కిన్?కేర్ ప్రియులను ఆకర్షిస్తున్న ఈ ట్రెండ్ ఏంటి? ఎలా వాడాలి? దీన్ని ఎవరెవరు ట్రై చేయొచ్చు? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

రాత్రి పడుకునే ముందు ముఖాన్ని శుభ్రం చేసి, మాయిశ్చరైజర్ తర్వాత పెట్రోలియం జెల్లీని మందంగా ముఖానికి అప్లై చేయడమే ఈ కొరియన్ స్లగ్గింగ్ బ్యూటీ ట్రెండ్ ప్రత్యేకత. ఇలా చేస్తే ఉదయానికల్లా ముఖం మెరిసిపోతుందంటున్నారు నిపుణులు. కొంతమంది దీన్ని పాటిస్తూ ఆ తరహా వీడియోలను సోషల్? మీడియాలో షేర్ చేస్తున్నారు కూడా. అయితే భారతీయ వాతావరణానికీ, మన చర్మతత్వానికీ ఇది ఎంతవరకు పనిచేస్తుందనే దానిపై నిపుణులు మాత్రం స్లగ్గింగ్ అనేది నైట్ స్కిన్ కేర్ రొటీన్‌లో చివరి స్టెప్ అంటున్నారు.

ఇది చర్మంలోని తేమ బయటకు పోకుండా లాక్ చేసి చర్మానికి రక్షణ కల్పిస్తుంది. పాశ్చాత్య దేశాలకు ఇది మంచిదే అయినా, మన వాతావరణం ఎక్కువ తేమతో కూడి ఉంటుంది. ఇక్కడ ఎక్కువమందికి జిడ్డు చర్మతత్వం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇలాంటి వాళ్లు చర్మంపైన మాయిశ్చరైజర్, పెట్రోలియం జెల్లీ రాసుకుంటే చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ వచ్చే ప్రమాదం లేకపోలేదంటున్నారు. కానీ డ్రై స్కిన్ ఉన్నవాళ్లు మాత్రం చలికాలంలో ఈ స్కిన్ రొటీన్ ప్రయత్నించొచ్చని చెబుతున్నారు. అది కూడా నిపుణుల సలహా మేరకు మాత్రమే పాటించాలంటున్నారు. అప్పుడు కూడా కొన్ని నియమాలు ఫాలో అవ్వాలని చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

రాత్రివేళ రెినాల్, ఏహెచ్ఏ, బీహెచ్ఏ లేదా గ్లైకాలిక్ యాసిడ్‌లు ఉన్న ఎక్స్‌ఫోలియేటర్స్



ఉపయోగిస్తుంటే వాటిపై ఈ పెట్రోలియం జెల్లీని అప్లై చేయకూడదంటున్నారు.

ముఖం కడిగిన తర్వాత హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్ రాసి, ఆ తర్వాత పలుచగా పెట్రోలియం జెల్లీని రాయాలని చెబుతున్నారు. అంతేకాదు, డైలీ స్లగ్గింగ్ చేయడం కూడా మంచిది కాదని సూచిస్తున్నారు.

ఈ స్లగ్గింగ్ ట్రెండ్?ను వారానికి ఒకట్రెండుసార్లు మాత్రమే ట్రై చేయాలి. పెట్రోలియం జెల్లీకి ప్రత్యామ్నాయంగా ప్లాంట్‌బేస్డ్ ఆయిల్, సెరమైడ్స్ ఉండే మాయిశ్చరైజర్‌ను ఎంచుకుంటే మేలు అంటున్నారు నిపుణులు.

‘స్పృహ తప్పినంత పనైంది’- ‘మన్మోహన్’ ఎంపిక వెనుక అసలు కథ చెప్పేసిన సోనియా!



న్యూ ఢిల్లీ 2004 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో దేశ ప్రధానిగా సోనియా గాంధీ బాధ్యతలు చేపడతారని అప్పట్లో అంతా భావించారు. అయితే అనూహ్యంగా ఆమె ఆ పదవిని తిరస్కరించి, మన్మోహన్ సింగ్ పేరును ప్రతిపాదించారు. అప్పట్లో దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన ఈ నిర్ణయం వెనుక కారణాలను సోనియా గాంధీ ఇప్పుడు వెల్లడించారు. తన ఆత్మ కథ ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’లో 22 ఏళ్ల క్రితం జరిగిన పరిణామాలను వివరించారు. ప్రధాని పదవిపై తనకు ఆసక్తి లేకపోవడానికి గల కారణాలతో పాటు, మన్మోహన్ సింగ్‌ను ఆ బాధ్యతలకు ఎంపిక చేయడం వెనుక ఉన్న ఆలోచనలను పంచుకున్నారు. 2004 ఎన్నికలకు కొన్ని నెలల ముందే తాను ప్రధాని పదవి చేపట్టకూడదని నిర్ణయించుకున్నట్లు సోనియా తెలిపారు. ఈ విషయాన్ని రాహుల్, ప్రియాంకతో చర్చించిన ప్పుడు కూడా స్పష్టంగా చెప్పానన్నారు. పార్టీ ఎన్నికల్లో విజయం సాధిస్తే ప్రధాని అవుతారా? అని పిల్లలు అడిగినప్పుడు, ‘కచ్చితంగా కాదు’ అని సమాధానమిచ్చినట్లు గుర్తుచేసుకున్నారు. అప్పటికే తన కుటుంబం ఎన్నో విషాదాలను ఎదుర్కొందని సోనియా పేర్కొన్నారు. నానమ్మ ఇందిరాగాంధీ హత్య, తండ్రి రాజీవ్ గాంధీ హత్య ఘటనలను చిన్నతనంలోనే చూసిన రాహుల్, ప్రియాంక, ప్రధాని పదవి చేపడితే తనకు కూడా ప్రాణహాని ఉంటుందని ఆందోళన చెందేవారని వివరించారు. అయితే ఎన్నికల సమయంలోనే తన నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటిస్తే పార్టీలో నాయకత్వంపై చర్చలు, విభేదాలు మొదలవుతాయని భావించి మౌనంగా ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో యూపీఏ విజయం సాధించిన తర్వాత కూటమి నేతలు సోనియా నివాసానికి వచ్చి ఆమెనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలని కోరినట్లు ఆత్మకథలో వివరించారు. వారి ఒత్తిడి మధ్య ఒక దశలో అస్పష్టంగా అంగీకరించినట్లు తెలిపారు. కిటికీ నుంచి ఈ పరిణామాలను గమనించిన ప్రియాంక వెంటనే రాహుల్‌కు విషయం చెప్పారని గుర్తుచేసుకున్నారు. అమ్మను ప్రధాని పదవి చేపట్టాలని ఒత్తిడి చేస్తున్నారా? అలా అయితే తమ పరిస్థితి ఏమిటని రాహుల్ ప్రశ్నించినట్లు సోనియా వెల్లడించారు. మరోవైపు తన ఇటలీ మూలాలను బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజకీయంగా ఉపయోగించుకుంటాయని ఆమె భావించారు. తాను ప్రధాని అయితే విదేశీ మూలాల అంశాన్ని తెరపైకి తెచ్చి దేశంలో రాజకీయ ఉద్రిక్తతలు సృష్టించే అవకాశం ఉందని ఆందోళన చెందారు. తాను ప్రేమించే దేశానికి అలాంటి పరిస్థితి రావడం ఇష్టం లేదని పేర్కొన్నారు. ఆ రాత్రంతా తీవ్రంగా ఆలోచించినట్లు సోనియా తెలిపారు. భర్త రాజీవ్ పడుకునే వైపు మంచంపై పడుకుని తన నిర్ణయంపై మథనపడ్డానని చెప్పారు. చివరకు తన అంతరాత్మ చెప్పిన మాటను అనుసరించి ప్రధాని పదవిని చేపట్టకూడదని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. మరుసటి రోజు ఉదయం రాహుల్ గదికి వెళ్లి తన నిర్ణయాన్ని చెప్పగా, ఆయన తనను హత్తుకుని ఇది సరైన నిర్ణయమని అభినందించినట్లు వివరించారు.’ స్పృహ తప్పినంత పనైంది’తన నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రకటించినప్పుడు కూడా తీవ్ర పరిణామాలు ఎదురయ్యాయని సోనియా గుర్తుచేసుకున్నారు. ఆమె ప్రధాని కావాలని కోరుతూ ఎంపీలు పోడియం చుట్టూ చేరి నినాదాలు చేశారు. దీంతో ఒక దశలో ఊపిరాడక స్పృహ తప్పినంత పనైందని తెలిపారు. అధికారం తన లక్ష్యం కాదని, దేశ లౌకిక పునాదులను కాపాడటమే తన ప్రధాన ఉద్దేశమని పార్టీ నేతలకు స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. చివరకు తన నిర్ణయాన్ని అంగీకరించేలా వారిని ఒప్పించినట్లు వివరించారు.

ఐఏఎస్ అధికారికి టీవీకే ఎమ్మెల్యే అసభ్యకర సందేశాలు పంపారు.. కనిమొళి ఆరోపణ



కళ్లకురుచి జిల్లా: కలెక్టర్ జేఈ పద్మజకు టీవీకే ఎమ్మెల్యే అరుళ్ విగ్నేశ్ వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు పంపారని డీఎంకే ఎంపీ కనిమొళి ఆరోపించారు. అంతేకాకుండా తాగిన మైకంలో ఆ కలెక్టర్ ఇంటికి వెళ్లి ఆమెను ఎమ్మెల్యే వేధించారని కనిమొళి తన ఎక్స్‌లో అకౌంట్‌లో అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో కథనాలు సర్యులేట్ అవుతున్నాయని చెప్పారు. ఆ ఘటన తర్వాత కలెక్టర్ పద్మజకు ఒక భద్రతా అధికారిని కేటాయించారని తెలిపారు. ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్యేతనపై వచ్చిన ఆరోపణలను ఎమ్మెల్యే విగ్నేశ్ ఖండించారు. అవన్నీ వదంతులు మాత్రమే మీడియాతో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు. తాను ఏ తప్పూ చేయలేదన్నారు. ‘కలెక్టర్ నివాసంలో సీసీటీవీ కెమెరాలు అమర్చి ఉన్నాయి. అంతేకాకుండా ఆ నివాసంలో పటిష్ట భద్రత ఉంటుంది. అలాంటి చోట నేను వెళ్లి కలెక్టర్‌ను ఎలా వేధించగలను? నేను ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేస్తున్నా. ఇందు కోసం నేను ఏ పరీక్షకు అయినా సిద్ధంగా ఉన్నాను. వదంతులు వదంతులే. అవి నిజం కావు’ అని విగ్నేశ్ అన్నారు. అదంతా డీఎంకే ఐటీ విభాగం చేస్తున్న దుష్ప్రచారం అని ఆయన పేర్కొన్నారు. కాగా.. ఎమ్మెల్యేపై వచ్చిన ఆరోపణలపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయిస్తామని విద్యా శాఖ మంత్రి రాజ్ మోహన్ తెలిపారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. విజయ్ ప్రభుత్వంలో వేధింపులకు తావు లేదన్నారు. నిందితుడిగా ఎవరు ఉన్నా తప్పు చేసినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు నివేదిక ఇవ్వండి.. సోషల్ మీడియా కంపెనీలకు సుప్రీం ఆదేశం



ఢిల్లీ : డిజిటల్ అరెస్టులపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల విషయంలో సోషల్ మీడియా సంస్థలకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, సైబర్ నేరాల అడ్డుకట్టకు ప్రతిపాదిత చర్యలపై నివేదిక ఇవ్వాలని వాట్సాప్, ఇతర సోషల్ మీడియా సంస్థలను సుప్రీంకోర్టు ఆదేశించింది. తమ వద్ద ఉన్న సాంకేతిక నివారణ చర్యల వివరాలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్‌కి కూడా సమర్పించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల ఖాతాదారులు సైబర్ ఫ్రాడ్‌లో డబ్బు పోగొట్టుకుంటే, ఆ నష్టాన్ని సదరు బ్యాంకులే భరించేలా ఆర్‌బీఐ నిబంధనలు తేవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. డిజిటల్ అరెస్ట్ మోసాలపై సుమోటోగా కేసు విచారణ జరిపింది. డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల కట్టడికి వాట్సాప్‌తో పాటు బ్యాంకులు, పోలీసు విభాగానికి కఠిన సూచనలు చేసింది. ఖాతాదారుల సాధారణ పరిమితికి భిన్నంగా పెద్దమొత్తంలో డబ్బు బదిలీ అవుతుంటే బ్యాంకులు ఎందుకు ఆపడం లేదని ప్రశ్నించింది. సైబర్ మోసాలపై నమోదైన ఎఫ్ఐఆర్‌లు,

‘వందేమాతరం’ పూర్తికాకముందే కూర్చున్న మంత్రి, కలెక్టర్



న్యూ ఢిల్లీ :కేరళంలో జాతీయ గేయం ‘వందేమాతరం’ విషయంలో వివాదం చెలరేగింది. ఓ ప్రభుత్వ కార్యక్రమంలో గేయం పూర్తికాకముందే ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి కె. మురళీధరన్‌తో పాటు పలువురు ప్రముఖులు కూర్చుండిపోవడం రాజకీయ దుమారానికి దారితీసింది. జాతీయ గేయాన్ని అవమానించారని ఆరోపిస్తూ బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంత్రి, జిల్లా కలెక్టర్‌తో పాటు ఈ ఘటనలో భాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ ఘటన కాసరగోడ్ జిల్లాలోని కరాడ్కు పంచాయతీ పరిధిలో ఉన్న ముల్లెరియా ఫ్యామిలీ హెల్త్ సెంటర్‌లో జరిగింది.ముల్లెరియా ఫ్యామిలీ హెల్త్ సెంటర్‌లో కొత్తగా నిర్మించిన ప్రయోగశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ గేయం ‘వందేమాతరం’ను పూర్తిగా ఆలపించాలని పంచాయతీ నిర్వహణ కమిటీ నిర్ణయించింది. అయితే గేయంలోని మొదటి రెండు చరణాలు పూర్తికాగానే మంత్రి కె. మురళీధరన్ తన కుర్చీలో కూర్చుండిపోయారు. ఆయనను అనుసరిస్తూ వేదికపై ఉన్న ఎంపీ రాజమోహన్ ఉన్నిత్తన్, ఎమ్మెల్యే కల్లాత్ర మహిన్, జిల్లా కలెక్టర్ శ్రీధన్య సురేశ్ కూడా కూర్చున్నారు. అయితే ఎమ్మెల్యే కె. నీలకందన్ మాత్రం గేయం పూర్తయ్యే వరకు నిలబడే ఉన్నారు. ఈ పరిణామం అక్కడున్నవారి దృష్టిని ఆకర్షించింది. అనంతరం ఈ ఘటన రాజకీయ వివాదానికి దారితీసింది.ఈ ఘటనపై బీజేపీ నాయకత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ గేయం పూర్తికాకముందే ప్రజాప్రతినిధులు, అధికారులు కూర్చోవడం సముచితం కాదని విమర్శించింది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలా వ్యవహరించడం సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతుందని పేర్కొంది. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు ఎం.ఎల్. అశ్విని ఈ ఘటనను రాజ్యాంగ ఉల్లంఘనగా అభివర్ణించారు. మంత్రి, జిల్లా కలెక్టర్‌తో పాటు ఇందులో భాగస్వాములైన ఇతరులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. క్యాబినెట్ మంత్రి రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించడం తీవ్రమైన విషయమని పేర్కొన్నారు. జాతీయ గీతంతో సమాన ప్రాధాన్యం కలిగిన ‘వందేమాతరం’ను అవమానించినందుకు మంత్రి, ఇతర ప్రముఖులు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, మంత్రికి వ్యతిరేకంగా నిరసనలను మరింత ఉధృతం చేస్తామని జిల్లా కమిటీ హెచ్చరించింది.ఈ వివాదానికి ముందు మంత్రి కె. మురళీధరన్ సోమవారం ఉదయం నుంచి కాసరగోడ్ జిల్లాలో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే లక్ష్యంతో చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. కాన్హంగడ్‌లో వ్యాక్సిన్ స్టోర్‌ను, చెమ్నాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మెల్పరంబ వద్ద అరమంగనం జనకీయ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రం, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను కూడా ప్రారంభించారు. కరాడ్కులోని కార్యక్రమానికి వెళ్లే ముందు ఉక్కినాడ్కులో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు.

మోదీతో పెద్దగా పరిచయం లేదు- ఎదురుపడినా నా కళ్లలోకి చూడరు



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకు వ్యక్తిగతంగా పెద్దగా పరిచయం లేదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వెల్లడించారు. అధికారిక కార్యక్రమాల్లో ఎదురుపడినప్పుడు పలకరింపులు తప్ప ఇద్దరి మధ్య ఎలాంటి సంభాషణ ఉండదని పేర్కొన్నారు. ఎదురెదురుగా వచ్చినప్పుడు మోదీ నమస్కారం చేసినా, కళ్లలోకి చూడకుండా పక్కకు చూస్తారని తెలిపారు. ‘బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్’ పేరుతో హార్పర్‌కాలిన్స్ ఇండియా ప్రచురించిన ఈ పుస్తకం మంగళవారం మార్కెట్‌లోకి వచ్చింది. ఆత్మకథ పుస్తకంలో మోదీ గురించి ప్రస్తావించారు.”పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత స్పీకర్ ఛాంబర్‌లో వివిధ పార్టీల నేతలు కలుసుకోవడం ఆనవాయితీగా ఉంటుంది. అలాంటి సందర్భాల్లో మోదీతో ఎదురుపడిన ప్పుడు ఇద్దరూ మర్యాదపూర్వకంగా నమస్కారం చేసుకుంటాం. గతంలో భిన్న పార్టీలకు చెందిన నేతల మధ్య కూడా స్నేహపూర్వక సంబంధాలు ఉండేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితి కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. నేను ఆసుఎత్రిలో చికిత్స పొందిన తర్వాత తిరిగి వచ్చిన సందర్భాల్లో మోదీ ఆరోగ్యం గురించి అడిగేవారు. నేను బాగున్నానని సమాధానం ఇస్తాను. పుట్టినరోజు, నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ అంతకుమించి మా మధ్య సంభాషణ జరగలేదు.ప్రధాని మోదీ, ఇస్తాను. పుట్టినరోజు, నూతన సంవత్సర శునా రాజకీయ ప్రయాణాలు వేర్వేరు మార్గాల్లో సాగాయి. నాకు భారత్? అంటే అనేక జాతులు, భాషలు, సంస్కృతులు, మతాలు కలిసిమెలిసి జీవించే సమాజం వివరించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలు నా ఆలోచనలకు పునాదులు. మోదీకి దేశంపై కలిగిన దృక్పథం మాత్రం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు, ఆయన వ్యక్తిగత అనుభవాల ప్రభావంతో రూపుదిద్దుకున్నాయి. అందులో ఒక మతం, సంస్కృతికి అధిక ప్రాధాన్యం ఇచ్చే భావ జాలం కనిపిస్తుంది. నా దృష్టిలో భారతదేశం సమ్మిళితత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయానికి ప్రతీక”-- సోనియా గాంధీ, కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలుపార్లమెంట్‌లో మోదీ భాషపై విమర్శలుపార్లమెంట్‌లో ప్రసంగించే సమయంలోనూ మోదీ కొన్నిసార్లు బహిరంగ సభల్లో ఉపయోగించే కఠినమైన భాషనే వాడుతున్నారని సోనియా విమర్శించారు. ప్రతిపక్షాలను తీవ్రంగా విమర్శించడంతో పాటు, తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై బీజేపీ వైఖరిని కూడా ఆమె ప్రస్తావించారు. ‘కాంగ్రెస్ రహిత భారత్’ అనే బీజేపీ నినాదం వెనక ఆ పార్టీ విధానాలు, సిద్ధాంతాలపై వ్యతిరేకత ఉందని పేర్కొన్నారు. ఈ వైఖరికి ఆర్ఎస్ఎస్ భావజాలమే కారణమని తాను భావిస్తున్నట్లు రాశారు. హిందూ సంప్రదాయంలో భిన్నమైన విశ్వాసాలు, ఆచారాలు, ఆలోచనలకు స్థానం ఉందని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నుంచి అలాంటి విశాల దృక్పథాన్ని నేర్చుకున్నానని వివరించారు.

వలస కార్మికులందరూ తిరిగి రండి.. బెంగాల్ సీఎం పిలుపు



బెంగాల్ : పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ‘ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి. సొంత రాష్ట్రంలో పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఉండండి’ అంటూ సువేందు అధికారి పేర్కొన్నారు. (బుధవారం) పంచాయతీ శాఖ సమావేశానికి హాజరైన ఆయన.. వలస కార్మికుల కోసం ఈ పిలుపునిచ్చారు.పంచాయతీ శాఖ సమావేశంలో బెంగాల్ సీఎం మాట్లాడుతూ.. వీబీ జీ రామ్ జీ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 22 కోట్ల పనిదినాలను నమోదు చేసే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. కేంద్రం ఇచ్చిన ఈ టార్గెట్‌ను తాము త్వరలోనే అందుకుంటామని ఆయన ధీమాగా చెప్పారు. అలాగే ఈ పథకం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రూ.12,000 కోట్ల నిధులు కేటాయించాయని వివరించారు. ఇప్పటి వరకు బెంగాల్‌లో 65.62 లక్షల పని దినాలు నమోదు చేశామని వెల్లడించారు.

సిద్దు స్టింగ్ వీడియో కేసులో కుమారస్వామి సహాయకుడి విచారణ



కర్ణాటక : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్యను లక్ష్యంగా చేసుకుంటూ స్టింగ్ వీడియోలను ప్రసారం చేసిన కేసులో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమార స్వామి కార్యాలయంతో సంబంధం ఉన్న మీడియా కన్సల్టెంట్ ప్రజ్వల్ ప్రసాద్‌ను బెంగళూరు సెంట్రల్ క్రైం బ్రాంచ్ (సీసీబీ) సైబర్ క్రైం పోలీసులు ప్రశ్నించారు. ప్రసాద్ మంగళవారం సీసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చి పోలీసుల ముందు హాజరయ్యాడు. విచారణకు హాజరు కావాలని పోలీసులు అంతకుముందు అతనికి నోటీసు పంపారు. ముందస్తు బెయిల్ పొందడానికి ముందు నిందితుడు తప్పించుకోవడంతో పోలీసులు ఆ నోటీసులు జారీ చేశారు. స్టింగ్ వీడియోల కేసులో ప్రసాద్ పాత్రతో పాటు అతని వెనుక ఎవరు ఉన్నారో గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను ఢిల్లీలో కొన్నారని, అక్కడే కుమారస్వామి అధికారిక నివాసంలో ప్రసాద్‌కు ఆ ఫోన్ ఇచ్చారని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు.

టెక్ రంగంలో భారత్ సరికొత్త రికార్డ్- 3 స్వదేశీ‘ ఏకా-1 మోడల్స్ ఆవిష్కరణ



ఢిల్లీ : కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో స్వదేశీ సామర్థ్యాలను పెంపొందించుకునే దిశగా భారత్ మరో కీలక అడుగు వేసింది. దేశీయ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన మూడు ఫౌండేషన్ ఏఐ మోడళ్లను కేంద్ర ప్రభుత్వం ఆవిష్కరించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియా-ఏఐ మిషన్ ఈ మోడళ్లను అభివృద్ధి చేయించింది. బెంగళూరుకు చెందిన సోకెట్ ఏఐ ల్యాబ్స్ రూపొందించిన ‘ఏకా-1’ జెన్‌టెక్యూ అభివృద్ధి చేసిన ‘ధీర్-2బీ’, ‘ధీర్-5బీ’ మోడళ్లను ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ విడుదల చేశారు. ఈ మోడళ్లు ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండానే మొబైల్ ఫోన్లలో పనిచేయగలగడం ప్రత్యేకత. డేటా భద్రతకు ప్రాధాన్యమిస్తూ, ప్రభుత్వ, రక్షణ, పారిశ్రామిక, విద్యా రంగాల్లో వీటిని ఉపయోగించవచ్చని అధికారులు తెలిపారు.సాధారణ ఏఐ సేవలతో పాటు ప్రత్యేక రంగాల్లోనూ ఉపయోగపడేలా వీటిని రూపొందించారు. గణితం, కోడింగ్, తార్కిక విశ్లేషణ, శాస్త్రీయ పరిశోధన, సైబర్ భద్రత వంటి విభాగాల్లో ఇవి సహాయపడతాయని ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ తెలిపారు. ముఖ్యంగా ఇంటర్నెట్ కనెక్షన్ లేని ప్రాంతాల్లో, అత్యంత సున్నితమైన సమాచారంతో పనిచేసే సంస్థల్లో వీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. సాధారణంగా ఏఐ సేవలను ఉపయోగించాలంటే ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం. అయితే ఈ కొత్త మోడళ్లను నేరుగా మొబైల్ ఫోన్లలోనే అమలు చేయవచ్చు. దీనివల్ల వినియోగదారులు తమ సమాచారాన్ని ఆన్‌లైన్ సర్వర్లకు పంపించాల్సిన అవసరం ఉండదు. డేటా భద్రతకు ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వ విభాగాలు, రక్షణ సంస్థలు, పరిశ్రమలకు ఇది ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ప్రత్యేక అనువర్తనాల కోసం వీటిని సురక్షితమైన, ఇంటర్నెట్ అందుబాటులో లేని వాతావరణాల్లోనూ అమలు చేయవచ్చని వెల్లడించారు22 భారతీయ భాషల్లో ఏకా-1సోకెట్ ఏఐ ల్యాబ్స్ అభివృద్ధి చేసిన ‘ఏకా-1’ మోడల్ గణితం, కోడింగ్, రీజనింగ్ వంటి పనుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. ఈ మోడల్ 26.3 బిలియన్ పారామీటర్లతో రూపొందింది. దీనికి 7.5 ట్రిలియన్ టోకెన్ల సమాచారంతో శిక్షణ ఇచ్చినట్లు సోకెట్ ఏఐ సీఈఓ అభిషేక్ ఉప్పర్వాల్ తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com